

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




సకాలంలో ముద్ర రుణాలు: మంత్రి సవిత

7



## నమస్తే సీఎం సర్!

చంద్రబాబు ఫ్యాన్ మెయిల్‌ను ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. నాయకుడు కనిపిస్తే చాలు.. తన్మయత్వంతో అప్రయత్నంగా చేతులు జోడించే అభిమానులు -ప్రపంచ దేశాల్లోనే విస్తరించారు. తన అభిమానుల పట్ల ప్రతి నమస్కారంతో అంతే గౌరవాన్ని చూపించే -ప్రజా నాయకుడి వినయాన్ని మాటల్లో చెప్పలేం. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్‌కు ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన సందర్భంలో -మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్ ప్రాంగణంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లు లాంఛనంగా హబ్‌ను ప్రారంభించారు. అక్కడే వివిధ ఆవిష్కరణలను తిలకిస్తున్న సందర్భంలో.. ఎదురుపడిన రోబో ఒకటి సీఎం చంద్రబాబుకు వినయంగా నమస్కరించింది. మనిషైనా.. మర మనిషైనా.. -నమస్కారానికి ప్రతి నమస్కారమే సంస్కారమని భావించే ప్రజా నేత చంద్రబాబు రోబోని విష్ చేస్తూ నమస్కరించారు. ఆ అపురూప దృశ్యం -చూపరులను మంత్రముగ్దులను చేసింది.

# ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్ర!

- స్టార్టప్‌లకు ఊపిరి పోసేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్
- అమరావతితోపాటు ఐదుచోట్ల ఆర్టీఐహెచ్ కేంద్రాలు
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఇన్నోవేషన్ బిజినెస్ స్టార్టప్‌లకు రికార్డుస్థాయి రిజిస్ట్రేషన్లు
- 24 గంటల్లో 1,67,321 రిజిస్ట్రేషన్లతో గిన్నిస్ వరల్డ్ రికార్డు

2



ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా మారుతుందని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లకు ఊతమిచ్చేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పని చేస్తుందని స్పష్టతనిచ్చారు. అమరావతితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఐదుచోట్ల ఇన్నోవేషన్ కేంద్రాలను హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో ఏర్పాటు చేసినట్టు వివరించారు. బుధవారం మంగళగిరిలోని మయూరి టెక్ పార్కులో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "రతన్ టాటా ఆలోచనలను సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నాం. రతన్ టాటా నిరాడంబరత, దేశానికి చేసిన సేవ అందరికీ ఆదర్శం. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించటం చారిత్రాత్మక సమయం. గివ్ బ్యాక్ టు ది సొసైటీ అనే విధానాన్ని రతన్ టాటా అవలంభించారు. రతన్ టాటా ఆలోచనల్ని భవిష్యత్ తరానికి అందించాలన్న లక్ష్యంతోనే ఇన్నోవేషన్ హబ్‌లను ప్రారంభించాం.

# ఇన్నోవేషన్ వ్యాలీగా ఏపీ

- దేశానికే కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం..
- విద్యార్థి దశనుంచే యువత ఆవిష్కరణలపై దృష్టిపెట్టాలి
- ప్రతిఇంటినుంచీ ఓ పారిశ్రామికవేత్త.. చంద్రబాబు ఆశయం
- సవాళ్లను అవకాశాలుగా మలచుకొని ముందుకు సాగుదాం
- ఆవిష్కర్తలకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తాం
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్

5



## ఎట్టకేలకు నరేగా బిల్లులు



- వైసీపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా నిలిపేసిన వైనం
- 2014-19 మధ్య పనుల బిల్లులు విడుదలకు రంగం సిద్ధం
- రూ.180 కోట్ల చెల్లింపులకు కసరత్తు పూర్తి
- సీఎం ఆదేశంతో కొలిక్కి వచ్చిన వ్యవహారం
- 23న అకౌంట్లలోకి జమకానున్న రూ.145 కోట్లు

3

## ఆక్వాకు సర్కారు అండ



- సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుందాం
- సమస్య పరిష్కారానికి సమైక్య కృషి
- రష్యా, ఈయూ మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి
- పవర్ టారిఫ్ తగ్గింపుపై ప్రభుత్వంతో చర్చిస్తా
- ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ భేటీలో మంత్రి లోకేష్

6

## 2029నాటికి పేదలందరికీ ఇళ్లు

- రెండేళ్లలో 9 లక్షల ఇళ్లను పూర్తి చేస్తాం
- గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
- డిశంబరుకు మరో లక్ష టిడ్కో ఇళ్లను పూర్తి చేస్తాం
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి

6




## జర్నలిస్టులకు అవకాశం

జర్నలిజంలో అనుభవం ఉండి.. సమకాలీన రాజకీయ అంశాలపై సమర్థ విశ్లేషణలు అందించగల అనుభవజ్ఞులకు ఆహ్వానం. తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో అనలిస్టులుగా పని చేయడానికి ఆసక్తికలిగిన అభ్యర్థులు.. తమ దరఖాస్తులను కింద పేర్కొన్న వాట్సాప్ నెంబర్‌కు పంపించవచ్చు. రాజకీయ, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహనతోపాటు.. సరళమైన తెలుగుపై పట్టు ఉండాలి. సంక్షిప్తరూపంలో భావ వ్యక్తీకరణ చేయగల సమర్థత ఉండాలి.

*తెలుగుదేశం పార్టీపట్ల నిబద్ధత, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న జర్నలిస్టులు, అనుభవజ్ఞులు దరఖాస్తు చేయవచ్చు.*


దరఖాస్తులను 9440477221 మొబైల్ నెంబరుకు పీడీఎఫ్ ఫార్మాట్‌లో వాట్సాప్ చేయవచ్చు.

టీడీపీ నాలెడ్జ్ సెంటర్,
తెలుగుదేశం కేంద్ర కార్యాలయం, మంగళగిరి.

# ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్ర!

- స్టార్టప్‌లకు ఊపిరి పోసేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్
- అమరావతితోపాటు ఐదుచోట్ల ఆర్టీఐహెచ్ కేంద్రాలు
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఇన్నోవేషన్ బిజినెస్ స్టార్టప్‌లకు రికార్డుస్థాయి రిజిస్ట్రేషన్లు
- 24 గంటల్లో 1,67,321 రిజిస్ట్రేషన్లతో గిన్నిస్ వరల్డ్ రికార్డు





అమరావతి (చైతన్య రథం): ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా మారుతుందని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లకు ఊతమిచ్చేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పని చేస్తుందని స్పష్టతనిచ్చారు. అమరావతితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఐదుచోట్ల ఇన్నోవేషన్ కేంద్రాలను హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో ఏర్పాటు చేసినట్టు వివరించారు. బుధవారం మంగళగిరిలోని మయూరి టెక్ పార్కులో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్‌తో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "రతన్ టాటా ఆలోచనలను సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నాం. రతన్ టాటా నిరాడంబరత, దేశానికి చేసిన సేవ అందరికీ ఆదర్శం. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించటం చారిత్రాత్మక సమయం. గివ్ బ్యాక్ టు ది సొసైటీ అనే విధానాన్ని రతన్ టాటా అవలంభించారు. రతన్ టాటా ఆలోచనల్ని భవిష్యత్ తరానికి అందించాలన్న లక్ష్యంతోనే ఇన్నోవేషన్ హబ్‌లను ప్రారంభించాం. విజయవాడ, విశాఖ, తిరుపతి, అనంతపురంలోనూ దీనికి అనుబంధంగా కేంద్రాలు పనిచేస్తాయి. ఏపీలోని 175 నియోజకవర్గాల్లో ఇన్నోవేషన్ కేంద్రాలు ఉండాలని నిర్ణయించాం. యువతకు ఉన్న వినూత్న ఆలోచనల్ని క్రోడీకరించి ప్రోత్సహించేలా ఈ ఇన్నోవేషన్ హబ్ పని చేస్తుంది. యువపారిశ్రామిక వేత్తలు అవకాశాలను వాడుకోండి. టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయన్న అంశాన్ని నేను విశ్వసించను. ఏపీ పారిశ్రామికవేత్తలు గ్లోబల్ కమ్యూనిటికీ సేవలందించేలా ఎదగాలని కోరుకుంటున్నా. అగ్రిటెక్‌లో ఇన్నోవేషన్‌కు విస్తృతమైన అవకాశాలున్నాయి. వ్యవసాయం, విద్య, వైద్యం, రక్షణ, ఇలా అనేక రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి" అని సీఎం వివరించారు.

## ఇంటికో పారిశ్రామికవేత్త

"ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త రావాలనేదే నా నినాదం. ఈ లక్ష్యంతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు పనిచేస్తాయి. సరైన ప్రభుత్వ విధానాలు అవలంభిస్తే ఆదాయం, సంపద వస్తుంది. భవిష్యత్ అంతా ఐటీ రంగానిదేనని నాడు గుర్తించాను. దేశంలో ఎవరూ చేయనంతగా ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేశాం. సంపద సృష్టి జరగాలంటే ఆర్థిక వృద్ధి అవసరం. గత 10 ఏళ్లలో 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నాం. అప్పుడు సంపద మరింతగా పెరుగుతుంది. ఈ అవకాశాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలి. దీనికోసం రాష్ట్రాన్ని, అమరావతి సహా వివిధ ప్రాంతాలను సిద్ధం చేస్తున్నాం. ప్రాంతాలవారీగా అభివృద్ధి ప్రణాళికలు రచించాం. అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశాన్ని దేవుడు నాకిచ్చాడు. క్వాంటం వ్యాలీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇక విప్లవాత్మక అంశాలుగా మారబోతున్నాయి. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి అంతర్జాతీయ ప్రమాణాలు సాధింటంలో మన పరిశ్రమలు మెరుగైన ఫలితాలు సాధించాలి. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనలు, ఎకో సిస్టం ఉంటేనే అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో ఉత్పత్తులు అందించగలం. దీంట్లో భాగంగానే అమరావతి నగరం క్వాంటం కంప్యూటింగ్ హబ్‌గా అభివృద్ధి చెందుతుంది. క్వాంటం కంప్యూటింగ్ ద్వారా రియల్ టైమ్ డేటాను విశ్లేషించి క్షేత్రస్థాయిలో అమలు చేస్తాం." అని చంద్రబాబు చెప్పారు.

## సంపద ఫుల్... సంక్షేమం డబుల్


"మరింత సంపద సృష్టించాలి. అప్పుడు ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది... సంక్షేమం చేపట్టవచ్చు. కమ్యూనిజం, కేపటలిజం ఏమీ ఉండదు. టూరిజమే ఉంటుంది. టూరిజం కూడా అత్యధిక ఉపాధి కల్పించే రంగం. ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయడమే లక్ష్యం. ఒకవైపు సందప సృష్టిస్తూనే.. పేదల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. పీ4 కింద పేదరికాన్ని రూపుమాపేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఓవైపు సంపద సృష్టి.. మరోవైపు పేదల జీవన ప్రమాణాల్ని మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని మారుస్తాం. ప్రజల జీవన ప్రమాణాలను పెంచటమే లక్ష్యం. 704 పౌర సర్వీసులు వాట్సాప్ గవర్నెన్సు ద్వారా ప్రజలకు అందుతున్నాయి. డేటా లేక్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమాచారం, పౌరసేవలు ఇలా అన్నిటినీ అనుసంధానం చేశాం. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం డిజినెర్వ్ సెంటర్ ప్రాజెక్టులోనూ టాటాతో కలిసి పనిచేస్తున్నాం. ప్రస్తుతం కుప్పంలో అమలు అవుతోంది. దీనికి సంజీవని అని పేరు పెట్టాం. సంజీవని ద్వారా ప్రపంచంలో ఉన్న వైద్య చికిత్సల టెక్నాలజీని ఒక చోటకుతెచ్చి రాష్ట్రంలోని అందరి ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నది మా లక్ష్యం." అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ... "స్టార్టప్‌లకు ఎన్నో అవకాశాలున్నాయి. ఇన్నోవేషన్ కేంద్రాల ద్వారా ఆరోగ్యం, డిఫెన్సు, వ్యవసాయం ఇలా వేర్వేరు రంగాల్లో పరిష్కారాలకు అవకాశాలున్నాయి. ఇన్నోవేషన్ హబ్‌ల ద్వారా స్థానిక, ప్రాంతీయ, దేశీయ, అంతర్జాతీయస్థాయిలో అంశాలకు పరిష్కారం దొరుకుతుంది. ఎన్నో ఆలోచనల సమాహారంగా ఈ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మారుతుందని ఆశిస్తున్నా. సీఎం చంద్రబాబు తన దార్శనికతతో కొద్ది సమయంలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూపం ఇచ్చారు" అని అన్నారు.

## రికార్డు స్థాయిలో రిజిస్ట్రేషన్లు

ఏపీలో ఇన్నోవేషన్, బిజినెస్ స్టార్టప్‌ల కోసం రికార్డు స్థాయిలో 1,67,321 రిజిస్ట్రేషన్లు జరిగాయి. 24 గంటల్లో ఈ స్థాయి రిజిస్ట్రేషన్లు జరగటంపై ఏపీ ఇన్నోవేషన్ సొసైటీకి గిన్నిస్ వరల్డ్ రికార్డు నమోదైంది. గిన్నిస్ వరల్డ్ రికార్డును ఆ సంస్థ ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు అందచేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా మయూరి టెక్ పార్క్ ప్రాంగణంలో వివిధ స్టార్టప్ కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శించిన స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. రతన్ టాటా ఇన్నోవేన్ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు నారా లోకేష్ , నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, భారత్ ఫోర్జ్ చైర్మన్ బాబా కల్యాణి, అమర్ రాజా బ్యాటరీస్ చైర్మన్ గల్లా జయదేవ్ తదితరులు హాజరయ్యారు.







చైతన్యరథం

# వచ్చే మార్చికి 10 లక్షల ఇళ్లు

- నెల రోజుల్లో 3 లక్షల కుటుంబాలకు గృహ ప్రవేశాలు
- ఇళ్లులేని పేదలను గుర్తించేందుకు 15 రోజుల్లో సర్వే
- గృహ నిర్మాణ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు స్పష్టం
- ఏడాది కాలంలో రూ.2,013 కోట్లు వెచ్చించిన ప్రభుత్వం



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికి సొంతిల్లుండాలని, ఇందుకోసం తలపెట్టిన గృహనిర్మాణ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వచ్చే మార్చినాటికి 10 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలనే లక్ష్యాన్నినిర్దేశించిన ముఖ్యమంత్రి... వీటిలో 3లక్షల ఇళ్లకు వచ్చేనెలలో గృహప్రవేశాలు జరగాలని స్పష్టంచేశారు. సంక్రాంతికల్లా మరో 2లక్షల ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన ప్రాజెక్టులను ఏ,బీ,సీ కేటగిరీలుగా విభజించి నిర్మాణం చేపట్టాలని సూచించారు. బుధ వారం సచివాలయంలో గృహ నిర్మాణశాఖపై అధికారులతో సమీక్షించిన సీఎం... రాష్ట్రంలో ఇంకా ఇల్లులేని పేద కుటుంబాలను గుర్తించి జాబితా రూపొందించాలని ఆదేశించారు. దీనిపై 15 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు పేద కుటుంబాలకు ఇస్తామన్న హామీ మేరకు అవసరమైన స్థలాలను గుర్తించాలన్నారు. పెద్ద కుటుంబాలకు ఉమ్మడి ఇళ్లు నిర్మించే యోచన చేయాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పూర్తి చేసేందుకు విడతలవారీగా నిధులు ఇవ్వాలని చెప్పారు.

### త్వరలో 2,73,709మంది లబ్దిదారులకు రూ.919 కోట్ల చెల్లింపు

రాష్ట్రానికి పీఎంఏవై (అర్బన్) బీఎల్సీ, పీఎంఏవై (గ్రామీణ్), పీఎం జన్మాన్ కింద మొత్తం 18,59,504 ఇళ్లు మంజూరు కాగా, వీటిలో ఇప్పటికి 9,51,351 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఈ ఏడాది కాలంలోనే 2.81 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వచ్చే నెలలో ఇంకో 19 వేల ఇళ్లు అందుబాటులోకి వస్తాయి. ఈ ఏడాది కాలంలో గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2,013.50 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయినా.. మొత్తం 4,305 లే అవుట్లలో... రహదారులు, డ్రైనేజీలు తదితర మౌలికవసతుల కోసం రూ.3,296.58 కోట్ల వ్యయంకానుంది. కుప్పం నియోజకవర్గంలో 4,647 మంది గృహ నిర్మాణ లబ్దిదారులకు రూ.16.37 కోట్లు చెల్లించగా, రాష్ట్రంలోని 2,73,709 మంది లబ్దిదారులకు రూ.919.29 కోట్లు త్వరలో చెల్లించనుంది. పీఎం జన్మాన్ కింద నిర్మించిన 15,753 ఇళ్లకు రూ.100 కోట్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద నిర్మించిన 15,582 ఇళ్లకు రూ.75 కోట్ల నిధులు మంజూరు చేయనుంది. మరోవైపు పీఎంఏవై అర్బన్ కింద ఇళ్లు మంజూరైనప్పటికీ.. 1,84,510 మంది లబ్దిదారులు ఇంకా గృహ నిర్మాణం చేపట్టలేదని అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు.

### తుది దశకు 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం

2018లో 104 పట్టణ, స్థానిక సంస్థల్లో 4,54,706 టిడ్కో ఇళ్లకు టెండర్లు పిలవగా, వీటిలో ప్రస్తుతం 1,77,546 ఇళ్లు పూర్తయ్యాయి. వీటిలో 300 చ.అ. విస్తీర్ణం కలిగిన 45,848 ఇళ్లు, 365 చ.అ. విస్తీర్ణం ఉన్న 12,550 ఇళ్లు, 430 చ.అ. విస్తీర్ణం ఉన్న 25,172 ఇళ్లు... మొత్తం 83,570 ఇళ్లను లబ్దిదారులకు ప్రభుత్వం అందించింది. మరో 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరింది.

# ఎట్టకేలకు నరేగా బిల్లులు



- వైసీపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా నిలిపేసిన వైనం
- 2014-19 మధ్య పనుల బిల్లులు విడుదలకు రంగం సిద్ధం
- రూ.180 కోట్ల చెల్లింపులకు కసరత్తు పూర్తి
- సీఎం ఆదేశంతో కొలిక్కి వచ్చిన వ్యవహారం
- 23న అకౌంట్లలోకి జమకానున్న రూ.145 కోట్లు

అమరావతి (చైతన్య రథం): 2014-19 మధ్యకాలంలో జరిగిన నరేగా పనులకు బిల్లుల చెల్లింపు విషయంలో కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన నరేగా పనులకు బిల్లులు నిలిపివేసింది. బిల్లులు ఇవ్వకుండా వర్కులను క్లోజ్ చేసింది. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో సీఎం చంద్రబాబు ఈ విషయంపై పలుమార్లు చర్చించి నిధుల చెల్లింపులకు ఉన్న అడ్డంకులను తొలగించారు. ఇందులో భాగంగా వైసీపీ ప్రభుత్వం క్లోజ్ చేసిన 3,54,177 పనులు ప్రస్తుతం ఆన్ గోయింగ్ వర్కులుగా మార్పుచేశారు. కేంద్రం ఇచ్చిన ఈ వెసులుబాటుతో పనులు చేసిన వారికి బిల్లులు చెల్లింపు చేయడం ద్వారా న్యాయంచేసే అవకాశం ఏర్పడింది. ఈ ప్రక్రియపై సీఎం చంద్రబాబు సచివాలయంలో బుధవారం మరోసారి సమీక్ష చేశారు. మొత్తం రూ.179.38 కోట్ల బిల్లుల చెల్లింపునకు సంబంధించి 5.54 లక్షల పనులను ఆన్ గోయింగ్ వర్కులుగా నమోదు చేశారు. దీనికి సంబంధించి కసరత్తు పూర్తి చేసిన పంచాయతీ రాజ్ శాఖ.. రూ.179 కోట్లకుగాను రూ.145 కోట్లను ప్రస్తుతం అప్‌లోడ్ చేసింది. ఈ మొత్తానికి సంబంధించి ఆర్థిక శాఖ ఎన్ఐసికి నిధులు విడుదల చేసింది. పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లు, గ్రామస్తుల అకౌంట్లలో 23న నిధులు జమకానున్నాయి. మిగిలిన మొత్తానికి సంబంధించి పలు సాకేంతిక కారణాలతో చెల్లింపు ప్రక్రియ ఆగింది. అవసరమైన ఎస్టిమేషన్ లేకపోవడం, ఖర్చు చూపకపోవడం, ఆ పనిచేసిన ప్రాంతాలు పట్టణ ప్రాంతంలో విలీనం కావడంవంటి కారణాలతో ఆయా పనుల బిల్లుల చెల్లింపు ప్రక్రియ పెండింగ్‌లో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గత ప్రభుత్వం కొన్ని బిల్లులకు నిధులు ఇవ్వకుండానే చెల్లించనట్టు రిపోర్టుల్లో చూపింది. ఈ కారణంగా వాటికి అవసరమైన చెల్లింపులు జరపడానికి సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వీటిపైనా కసరత్తు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వైసీపీ చెల్లించకుండా నిలిపివేసిన మొత్తం రూ.329 కోట్ల నరేగా బిల్లుల చెల్లింపును ప్రభుత్వం దశలవారీగా చెల్లింపులు చేపట్టింది. ఇందులో భాగంగా 23న జరిపే రూ.145 కోట్ల చెల్లింపులతో కలిపి ఇప్పటి వరకు మొత్తం రూ.250 కోట్లను చెల్లించినట్లు అవుతుంది. గ్రామాల్లో చిన్న చిన్న పనులు చేసి బిల్లుల కోసం ఎదురుచూస్తున్న వారి కష్టాలకు ముగింపు పలికినట్టు అయ్యింది. వేలమంది ఈ చెల్లింపుల ద్వారా ఆర్థిక వెసులబాటు పొందనున్నారు. బిల్లుల చెల్లింపుపై ఏడాది కాలంగా ప్రత్యేక శ్రద్ధతో ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించి సమస్యను పరిష్కరించారు.

## ఆరుగురు చిన్నారుల మృతిపై
# చంద్రబాబు, లోకేష్ దిగ్భ్రాంతి

- పసికూనలు నీటికుంటలో మునిగిన వైనం..
- బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి



అమరావతి (చైతన్య రథం): కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిగిలిలో ఆరుగురు చిన్నారుల మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఐదవ తరగతి చదువుతున్న శశికుమార్, కిన్నెరసాయి, సాయికిరణ్, భీమా, వీరేంద్ర, మహబూబ్ అనే ఆరుగురు విద్యార్థులు ఆడుకుంటూ నీటికుంటలో పడి మరణించడంపై విచారం వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్ ఉన్న చిన్నారుల మృతి వారి కుటుంబాలకు తీరని కడుపుకోతను మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని పేర్కొంటూ.. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు భరోసానిచ్చారు. ఉజ్వల భవిష్యత్తువున్న బాలలు అర్ధాంతరంగా చనిపోవడం బాధాకర మంటూ.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాల అండగా నిలుస్తుందని మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# చిన్నారుల మృతి బాధాకరం

### మంత్రి జనార్ధన్‌రెడ్డి సంతాపం

అమరావతి(చైతన్యరథం): కర్నూలు జిల్లాలో ఆరుగురు చిన్నారులు మృతి చెందడంపై రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఒక ప్రకట నలో విచారం వ్యక్తం చేశారు. ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో నీటి కుంటలో మునిగి 5వ తరగతి చదువుతున్న ఆరుగురు చిన్నారులు మృత్యువాత పడటం తీవ్రంగా కలచి వేసింది. చిన్నారుల తల్లిదండ్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తల్లిదండ్రులు, తమ బిడ్డల కదలికలను ఒక కంట కనిపెడుతూ జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

# పులివెందులలో అరాచకానికి తావులేదు

- కడప నేతలతో సమావేశంలో చంద్రబాబు
- జెడ్పీటీసీ విజేతలకు అభినందనలు
- గెలుపు బాధ్యతను పెంచాలి
- ఏ సమస్య వచ్చినా స్పందించాలి
- భవిష్యత్తులోనూ విజయాలు సాధించాలి
- కార్యకర్తల భద్రత విషయంలో రాజీలేదు







అమరావతి(చైతన్యరథం): ఉమ్మడి కడప జిల్లా నేతలతో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు బుధవారం సమావేశమయ్యారు. పులి వెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో విజయం సాధించిన లతారెడ్డి, కృష్ణారెడ్డిని అభినందించారు. ఈ ఉపఎన్నికల విజయం రాబోయే ఎన్నో గెలుపులకు తొలిఅడుగు..మొదటి గెలుపు. నేతలు, కార్యకర్త లు కలిసి పనిచేసి ఉపఎన్నికల్లో పార్టీని విజయతీరానికి చేర్చారు..ఇందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. పులివెందులలో అద్భుతంగా పనిచేసి విజయం సాధించారు.. ఇది ప్రజాస్వామ్య విజయం. ప్రజలకు ఒక నమ్మకాన్ని, సమర్థ వంతమైన నాయకత్వాన్ని ఇస్తే ఇటువంటి ఫలితాలే వస్తాయి. కష్టపడాలి, సమష్టిగా పనిచేయాలి, మార్పు చూపించాలి. పులి వెందుల కార్యకర్తలకు నేను ఎప్పుడూ అండగా ఉంటా.. కాపాడు కుంటా. పులివెందులలో వైసీపీపై స్థానిక ప్రజలు విసిగిపోయారు. మీరు కష్టపడి పనిచేయాలి, రానున్న రోజుల్లో వచ్చే ప్రతి ఎన్నిక లోనూ మనం గెలవాలి. మనం ఢీ అంటే ఢీ అందాం.. ప్రజా స్వామ్యయుతంగా ఉందాం...ఎక్కడా అహంకారం వద్దు. నేతలం తా ఐక్యంగా ఉండాలి. గతంలో కడప ఎమ్మెల్సీ గెలిచాం, గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ గెలిచాం, ఇప్పుడు జడ్పీటీసీ ఉపఎన్నికల్లో గెలిచాం. మొన్నటి ఉపఎన్నికల్లో మీ కష్టం, సమర్థవంతమైన నాయకత్వం, చక్కటి రాజకీయ వ్యూహం ముందు వైసీపీ అరాచకం, రౌడీయిజం ఓడిపోయింది. జగన్ పాపాలే ఆ పార్టీకి శాపాలుగా మారి 11 సీట్లకు పరిమితమయ్యారు. ఇక ఏ వర్గం ప్రజలు, ప్రాంత ప్రజలు ఆ పార్టీని, నాయకత్వాన్ని విశ్వసించరు. మనకు 164 సీట్లు వచ్చా యి..ఇక తిరుగులేదని అహంకారం మనలో వస్తే మాత్రం ప్రజలు సహించరు. ఈ విషయాన్ని నాయకులు, కార్యకర్తలు గుర్తుపెట్టుకో వాలి. ప్రజలిచ్చిన గెలుపు బాధ్యతను పెంచాలి.. నాయకత్వం అనేది నమ్మకాన్ని పెంచాలి. నాయకులు కూడా కార్యకర్తకు అర్ధరా త్రి సమస్య వచ్చినా స్పందించేలా పనిచేయాలి. పులివెందులలో ఇక అరాచకానికి తావులేదు. కార్యకర్తల భద్రత విషయంలో రాజీలేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రు లు మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, సవిత, బీసీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మె ల్యేలు ఆదినారాయణరెడ్డి, పుత్తా చైతన్యరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి, జమ్మలమడుగు ఎమ్మెల్యే భూపేష్‌రెడ్డి, బద్వేల్ నేత రితేష్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చామర్తి జగన్మోహన్ రాజు, కడప పార్లమెంట్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాశ్, నేత లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



---

- ఐదేళ్లూ ఎందుకు మాట్లాడలేదు?
- ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరించబోం
- పెన్షన్లపైనా తప్పుడు ప్రచారం చేస్తోంది
- అర్హులైన ఏ ఒక్కరి పెన్షన్‌ను తొలగించం
- కూటమి పాలనపై నమ్మకానికి
- పులివెందుల, ఒంటిమిట్ట విజయాలు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి


## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై
# వైసీపీ నేతల రాద్ధాంతం



అమరావతి(చైతన్యరథం): విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితు ల్లోనూ ప్రైవేటీకరించబోమని, స్టీల్ ప్లాంట్‌పై వైసీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విశాఖ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం అమరావ తిలో మీడియాతో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లూ స్టీల్ ప్లాంట్ గురించి వైసీపీ నేతలు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఇప్పుడు బొత్స సత్యనారాయణ స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించ బోమని స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో స్టీల్ ప్లాంట్ కోసం ఏం చేశారో బొత్స సత్యనారాయణ చెప్పాలని మంత్రి నిలదీశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో హౌస్ హోల్డ్ మ్యాపింగ్, నవశకం సర్వేల పేరుతో అర్హుల పెన్షన్లు తొలగించారని అన్నారు. ఆ విధం గా తాము చేయలేదన్నారు. పింఛన్ల వెరిఫికేషన్ మాత్రమే జరు గుతోంది..అర్హులైన ఏ ఒక్కరి పింఛన్‌ను తొలగించబోమని చెప్పా రు. కూటమి పాలనపై నమ్మకంతోనే పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించారని తెలిపారు. జగన్, వైసీపీ నేతల తప్పుడు ప్రచారాల్ని ప్రజలు ఛీత్కరించుకుం టున్నారని మండిపడ్డారు.

# ఇన్నోవేషన్ వ్యాలీగా ఏపీ

- దేశానికే కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం..
- విద్యార్థి దశనుంచే యువత ఆవిష్కరణలపై దృష్టిపెట్టాలి
- ప్రతిఇంటినుంచీ ఓ పారిశ్రామికవేత్త.. చంద్రబాబు ఆశయం
- సవాళ్లను అవకాశాలుగా మలచుకొని ముందుకు సాగుదాం
- ఆవిష్కర్తలకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తాం
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్




మంగళగిరి (చైతన్య రథం): ఆవిష్కరణలకు వనరులు అడ్డంకి కాదు. వినూత్నమైన ఆలోచనలే ముఖ్యం. ప్రతి యువకుడు విద్యార్థి దశనుంచే మెరుపులాంటి ఆలోచనలతో ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ కోరారు. మంగళగిరి సమీపంలో ఎన్‌హెచ్ -16 పక్కన కొత్తగా నిర్మించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... 'ఇన్నోవేషన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా ఏపీని తీర్చిదిద్దేందుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో కలసి పనిచేసేందుకు మేంసిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈరోజు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవంలో మీ ముందు నిలబడటం నాకు ఎంతో గర్వంగా ఉంది. ఇది కేవలం ఒక భవనం మాత్రమే కాదు. రాష్ట్రంలోని లక్షలాది యువతకు ఆశాకిరణం, విశ్వాస ప్రకటన, ఆంధ్రప్రదేశ్ ఏదైనా సాధించగలదనే వాగ్దానం. ఈ హబ్ భరతమాత ముద్దుబిడ్డ రతన్ టాటాజీ అత్యున్నత నైతిక విలువలు, మహోన్నత వ్యక్తిత్వ స్ఫూర్తితో నెలకొల్పబడింది. నేడు ఈ హబ్‌ను దివంగత రతన్ టాటాజీ ఆదర్శాలకు అంకితం చేస్తున్నాం. రాజకీయ నాయకుడిగానే మీ అందరికీ తెలిసిన చంద్రబాబు ఒక విజయవంతమైన పారిశ్రామికవేత్త. అయితే హెరిటేజ్ ప్రారంభానికి ముందు ఆయన మూడు కంపెనీలు పెట్టి విఫలమయ్యారు. ఆ తర్వాత చిత్తూరు జిల్లాలో రైతులకు సాయం చేయాలన్న సంకల్పంతో హెరిటేజ్ ప్రారంభించారు. ఆ సంస్థ ఈరోజు 12 రాష్ట్రాలకు విస్తరించి రూ.5వేల కోట్ల వ్యాపారం చేస్తోంది. వైఫల్యాలతో ఆయన తన ప్రయాణాన్ని ఆపలేదు. ఏదైనా సాధించాలంటే పట్టుదల, నిబద్ధత, ఓర్పు ఉండాలి. అప్పుడే మనం అద్భుతమైన ఫలితాలను సాధించగలం' అన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలిపిన చంద్రబాబునాయుడు, ఆంధ్రలోనూ ఆ చరిత్రను పునరావృతం చేయాలని కోరుకుంటున్నానని లోకేష్ అన్నారు. ప్రతి కుటుంబానికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్నది చంద్రబాబు లక్ష్యం. అమరావతిని హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేయాలన్న పట్టుదలతో చంద్రబాబు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. చంద్రబాబు సారథ్యంలో రెండోసారి మంత్రిగా పనిచేస్తున్నాను. ఆయనతో కలిసి పనిచేయడం అంత సులువు కాదు. ఉదయం 10గంటలకు టాస్క్ ఇచ్చి, కేవలం 15 నిమిషాల వ్యవధిలో ఆ పని ఎక్కడవరకు పూర్తయిందని అడుగుతారు. ఆంధ్రప్రదేశ్‌లో గత 14 నెలల కూటమి పాలనలో స్నేహపూర్వక పారిశ్రామిక విధానాలను అమలు చేస్తూ పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించగలిగాం. గత ఐదేళ్లపాలన తాలూకు అవలక్షణాలను తొలగించి అభివృద్ధి పథంలో ప్రత్యేక గుర్తింపు తేగలిగాం. ఏపీ పెట్టుబడుల టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్‌గా అంగీకరించి, మమ్మల్ని ముందుకు నడిపిస్తున్న టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

'రతన్ టాటా కన్నుమూసినపుడు మేం క్యాబినెట్ మీటింగ్‌లో ఉన్నాం. వెంటనే ముంబయి వెళ్లి ఆయనకు నివాళులర్పించి తిరిగి వచ్చేటప్పుడు దేశానికి ఎంతో సేవలందించిన ఆ మహనీయుని పేరిట ఏదోకటి చేయాలని భావించాం. ఆయన ఆశయాలు, ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేశాం. దీనిద్వారా పారిశ్రామికవేత్తలకు పూర్తిస్థాయి మద్దతు ఇచ్చేందుకు పారదర్శకమైన యంత్రాంగాన్ని సిద్ధం చేశాం. ఆవిష్కరణలు అంటే కేవలం ఐటీ ఆధారిత సాంకేతికలు మాత్రమే కాదు. గ్రామాలనుంచి గ్లోబల్ స్థాయివరకు అన్నిరంగాల్లో ఆవిష్కరణలు జరగాలి. యువత వినూత్న ఆలోచనలతో ఆవిష్కరణలు చేస్తే యావత్ ప్రపంచం మీరు తయారుచేసే ఉత్పత్తులను ఆదరిస్తుంది. ఆరోగ్య సంరక్షణ, బయో డిగ్రేడబుల్‌వంటి రంగాల్లో ఔత్సాహికులకు అపారమైన అవకాశాలున్నాయి' అని లోకేష్ వివరించారు.

'యువత వినూత్నమైన ఆలోచనలకు పదునుపెడితే వారికి అన్నివిధాలా సహకరించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. విద్యతోపాటు నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకే రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాటు చేశాం. అమర్ రాజా బ్యాటరీ, గ్రీన్ కో, జిందాల్, అదానీ, టాటా గ్రూప్‌వంటి పరిశ్రమ దిగ్గజాలు మా వద్ద ఉన్నారు. మీ ఆలోచనలను తదుపరి దశకు తీసుకెళ్లడానికి మార్గదర్శకత్వం వహించేందుకు వారు సిద్ధంగా ఉన్నారు. ఔత్సాహికులకు వనరులతోపాటు అన్నివిధాలా అండగా నిలిచేందుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలతో ఒక వినూత్నమైన నమూనాను రూపొందించాం. యువత చేపట్టే నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో చంద్రబాబునాయుడు ఎల్లప్పుడూ ముందుంటారు. గతంలో ప్రతి ఇంటికీ ఒక ఐటీ ప్రొఫెషనల్ ఉండాలని ఆయన అన్నారు. ఈరోజు రాష్ట్రంలో ప్రతికుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలని కోరుకుంటున్నారు. రాష్ట్రంలో 1.3 కోట్ల కుటుంబాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో మీకు అన్నివిధాలా సహాయ, సహకారాలు అందించేందుకు నాలాంటి యువమంత్రులు సిద్ధంగా ఉన్నారని లోకేష్ స్పష్టం చేశారు.

'ప్రధానమంత్రి నరేంద్రమోడీ జాతీయస్థాయిలో స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి అద్భుతమైన కార్యక్రమాలను అమలుచేస్తున్నారు. మేకిన్ ఇండియావంటి పథకాల మద్దతు కూడా పొంది మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దేందుకు కలసికట్టుగా ముందడుగు వేద్దాం. సవాళ్లను అవకాశాలుగా మలచుకొని ముందుకు సాగుదాం. టాటాగ్రూప్, అమర్ రాజా, గ్రీన్‌కో వంటి సంస్థల తమ ఉత్పత్తులను ప్రపంచానికి ఎగుమతి చేయడంలో ముందున్నారు. దేశీయంగా అనుసరిస్తున్న సులభతర, వేగవంతమైన వ్యాపార విధానాలు ఔత్సాహికులకు సహాయకారిగా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కారు చురుగ్గా పనిచేస్తోంది. ప్రధాని మోదీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ భారతదేశ ఆవిష్కరణల కేంద్రంగా తయారవుతుందని నేను హామీ ఇస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, టాటా గ్రూప్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్, భారత్ ఫోర్జ్ చైర్మన్ బాబా కళ్యాణి, అమర్ రాజా గ్రూప్ చైర్మన్ గల్లా జయదేవ్, ఏపీ పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వికాసం దిశగా..

- ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా బలమైన అడుగులు
- సమగ్రశిక్షకు గతంకంటే అదనంగా కేంద్ర నిధులు
- మంత్రి లోకేష్ చొరవతో ఏపీకి అధిక ప్రాధాన్యం..



అమరావతి (చైతన్య రథం): విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో దేశంలోనే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి.రాష్ట్రంలోని ప్రభుత్వపాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్దాలన్న విద్య, ఐటీ మంత్రి లోకేష్ సంకల్పానికి కేంద్రం మద్దతుగా నిలుస్తోంది. సమగ్రశిక్షకు గతంలో కంటే అదనంగా రూ.432.19కోట్ల నిధులను కేంద్రం మంజూరు చేసింది. దేశానికే ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ దిక్సూచిగా మారాలనే లక్ష్యంతో పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష వంటి వినూత్నమైన కార్యక్రమాలతో.. విద్యలో నాణ్యతా ప్రమాణాలు పెంచేలా అడుగు లేస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఆంధ్రప్రదేశ్ సమగ్రశిక్షకు కేంద్రంనుంచి నిధులు మంజూరయ్యాయి. మంత్రి లోకేష్ చొరవతో నిధుల కేటాయింపు విషయంలో రాష్ట్రానికి కేంద్రం ప్రాధాన్యమిస్తోంది.

## ఐసీటీ ల్యాబ్‌లు, స్మార్ట్ క్లాసెస్‌కు రూ.167.46 కోట్ల అదనపు నిధులు మంజూరు

సెకండరీ, సీనియర్ సెకండరీ పాఠశాలల్లో విద్యార్థులను బలోపేతం చేయడానికి ఐసీటీ ల్యాబ్‌లు, స్మార్ట్ తరగతులు, సైన్స్ ల్యాబ్స్ ఏర్పాటుకు కేంద్రం రూ.167.46 కోట్ల అదనపు నిధులను మంజూరు చేసింది. దీంతోపాటు డైట్ కళాశాలలను సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చడానికి గతంలో 50 శాతం మాత్రమే నిధులు రాగా, ఈ ఏడాది రూ.45 కోట్లకు గానూ 96శాతం అంటే రూ. 43.23కోట్ల నిధులు మంజూరు చేసింది. దశలవారీగా ఇతర డైట్ కళాశాలలను సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చేందుకు తగిన నిధులు మంజూరు చేయనుంది.

## ఆదివాసీ విద్యార్థుల వసతి గృహాలకు రూ.11 కోట్లు

ధర్తి అబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (డిఏజెజియుఏ) పథకంలో భాగంగా రాష్ట్రంలో ఉన్న ఆదివాసీ విద్యార్థుల కోసం 4వసతి గృహాలను నిర్మించేందుకు కేంద్రం రూ.11 కోట్లు నిధులు మంజూరు చేసింది. గిరిజన తెగల సామాజిక,ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే లక్ష్యంతో కేంద్రం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టింది. 2024-25 నుంచి 2028-29 వరకు ఐదేళ్ల కాలానికి ఈ పథకం అమలు చేయనున్నారు. గిరిజన మెజారిటీ గ్రామాలన్నింటిలోనూ సంపూర్ణ అభివృద్ధిని సాధించడం, వారికి మెరుగైన మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలను కల్పించడం కార్యక్రమం ముఖ్య లక్ష్యం.

## జనజాతీయ ఆదివాసీ న్యాయ మహాభియాన్ పథకం కింద రూ.210.5 కోట్లు మంజూరు

ప్రధాన మంత్రి జనజాతీయ ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకంలో భాగంగా రెండు దశల్లో మొత్తం 79హాస్టళ్లు నిర్మించేందుకు కేంద్రం రూ.210.5 కోట్ల నిధులు మంజూరు చేసింది. గత ఏడాది నాలుగు హాస్టళ్లు మాత్రమే మంజూరు కాగా.. ఈ ఏడాది అత్యధికంగా 79 హాస్టళ్లు ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపి నిధులు కేటాయించింది.

## పీఎంశ్రీ కింద అదనంగా 80 పాఠశాలలు ఎంపిక

ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద రాష్ట్రంలో ఈ ఏడాదికి మొత్తం 80 పాఠశాలలను కేంద్రం ఎంపిక చేసింది. వీటికి ఇంకా నిధులు కేటాయించాల్సి ఉంది. రాష్ట్రంలో మొదటి దశలో 662 పీఎంశ్రీ పాఠశాలలు, రెండో దశలో 193 కలిపి మొత్తం 855 పాఠశాలలను పీఎంశ్రీ కింద ఎంపిక చేయగా.. మంత్రి నారా లోకేష్ చొరవతో ఈ విద్యా సంవత్సరం అదనంగా మరో 80 పీఎంశ్రీ పాఠశాలలను రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసింది. దేశవ్యాప్తంగా 14,500 పీఎంశ్రీ పాఠశాలలుండగా.. అత్యధికంగా ఏపీకే 935 పీఎంశ్రీ పాఠశాలలను కేటాయించడం జరిగింది. మొత్తం మీద మంత్రి నారా లోకేష్ కృషి కారణంగా సమగ్రశిక్ష కింద రాష్ట్రానికి అదనంగా రూ.432.19 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

## ఆవిష్కరణ ఆంధ్ర గిన్నిస్ రికార్డు!



అమరావతి (చైతన్య రథం): ఏపీలో నిర్వహించిన 'ఆవిష్కరణ ఆంధ్ర' కార్యక్రమం గిన్నిస్ రికార్డు సృష్టించింది. ఆన్‌లైన్‌లో 24 గంటల్లో అత్యధిక పారిశ్రామికవేత్తలు పేర్లు నమోదు చేసుకున్నారు. 1.67 లక్షలమంది దరఖాస్తు చేసుకోవడంతో ప్రపంచ రికార్డు లభించింది. రికార్డు సర్టిఫికేట్‌ను గిన్నిస్ బుక్ ప్రతినిధులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు అందించారు. ఆవిష్కరణ ఆంధ్రపై నేతలు, పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు. ప్రతీ కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేసే దిశగా కృషి చేస్తామని చంద్రబాబు, లోకేశ్, పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు.

## ఎమ్మెల్యే తీరుపై సీఎం ఆగ్రహం

**- అటవీ ఉద్యోగులతో ఘర్షణ వ్యవహారం**



శ్రీశైలం (చైతన్య రథం): శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఆయన అనుచరులు దాడి చేశారంటూ అటవీ శాఖ ఉద్యోగులుఆరోపించారు. శ్రీశైలం ప్రాజెక్టు టైగర్, మార్కాపురం డివిజన్లోని నెక్కంటి రేంజ్ అటవీ ఉద్యోగులపై మంగళవారం రాత్రి 10 గంటలకు శ్రీశైలం సమీపంలోని శిఖరేశ్వరం వద్ద ఎమ్మెల్యే, అనుచరులు దాడి చేశారని శ్రీశైలం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నెక్కంటి రేంజ్ ఉప అటవీ అధికారి రామ్‌నాయక్, బీట్ అధికారులు గురవయ్య, మోహన్ కుమార్, డ్రైవర్ కరీముల్లాపై దాడిచేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. అటవీ సిబ్బందితో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వివాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. అధికారులతో మాట్లాడి ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ఉద్యోగులతో ఘర్షణ వ్యవహారంలో ఎమ్మెల్యే తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. వివాదాలకు ఆస్కారం ఇవ్వడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. తప్పు ఎవరిదైనా కేసు నమోదుచేసి దర్యాప్తుచేయాలని ఆదేశించారు. దీంతో పోలీసులు ఘటనపై కేసునమోదు చేశారు. మొత్తం వ్యవహారంపై నివేదిక ఇవ్వాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# ఆక్వాకు సర్కారు అండ

- సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుందాం
- సమస్య పరిష్కారానికి సమైక్య కృషి
- రష్యా, ఈయూ మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి
- పవర్ టారిఫ్ తగ్గింపుపై ప్రభుత్వంతో చర్చిస్తా
- ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ భేటీలో మంత్రి లోకేష్



ఉండవల్లి (చైతన్య రథం): రాష్ట్రంలో ఆక్వా రంగానికి అన్ని విధాల అండగా నిలుస్తామని, సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుందామని మంత్రి నారా లోకేష్ ధైర్యం చెప్పారు. అమెరికా ప్రతీకార సుంకాల నేపథ్యంలో రాష్ట్రంలో ఆక్వా రంగం ఎదుర్కొంటోన్న సమస్యలపై చర్చించేందుకు ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్, వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది. భేటీలో ఆక్వా ఎగుమతి దారులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు, రైతులు, ఫీడ్ కంపెనీ, హేచరీస్ యజమానులు, అధికారులు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారం కోసం సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వేలాది మంది ఆక్వారంగంపై ఆధారపడి ఉన్నారు. ఈ రంగం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. ఇప్పటికే ఆక్వా ఎగుమతులపై అమెరికా 25శాతం సుంకాలను విధించింది. మరో 25 శాతం సుంకాలు పెంచే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆక్వా ఇండస్ట్రీ కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషిచేద్దాం. ఇటీవల ఢిల్లీ పర్యటనలోనూ ఆక్వా సమస్యలను కేంద్ర పెద్దలకు వివరించాను. రష్యా, యూరోపియన్ యూనియన్ మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరముంది. ఉత్పత్తి వ్యయం తగ్గించడంతోపాటు పవర్ టారిఫ్‌ల పైనా చర్చించాల్సిన అవసరంఉంది. సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుందాం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి లోకేష్ ధైర్యం చెప్పారు.

### దేశీయంగా రొయ్య వినియోగం పెంచేందుకు చర్యలు

వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. కేవలం విదేశీ ఎగుమతులపైనే ఆధారపడకుండా దేశీయంగా రొయ్య వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యామ్నాయంగా ఇతర దేశాల మార్కెట్‌పైనా దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. ఆర్మీ మెనూలోనూ రొయ్యని చేర్చే విషయంపై కేంద్రంతో చర్చిస్తామని స్పష్టం చేశారు.

### ఆక్వా రంగానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీడ్ కంపెనీలతో మాట్లాడి ధరలు తగ్గేలా కృషి చేసినందుకు ఆక్వా రైతులు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సంక్షోభం నుంచిగట్టేక్కేందుకు ఆక్వా రంగానికి ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సమావేశంలో పాల్గొన్న ఆక్వా ఎగుమతి దారులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు కోరారు. పవర్ సబ్సిడీ త్వరగా అమలు చేయాలని రైతులు అభిప్రాయపడ్డారు. ఫీడ్ ధర, ఇతర పన్నులపైనా సమావేశంలో చర్చించారు.

### త్వరలోనే కేంద్రానికి నివేదిక

ప్రస్తుతం ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని అధిగమించేందుకు సమావేశంలో చర్చించిన అంశాలతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలపై త్వరలోనే కేంద్రానికి నివేదిస్తామని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. సమావేశంలో ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి, ఏహెచ్, డీడీ అండ్ ఫిషరీస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి రాజశేఖర్, ఇతర ఉన్నతాధికారులతోపాటు ఆక్వా ఎగుమతి దారులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు, రైతులు, ఫీడ్ కంపెనీ, హేచరీస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# 2029నాటికి పేదలందరికీ ఇళ్లు

- రెండేళ్లలో 9 లక్షల ఇళ్లను పూర్తి చేస్తాం
- గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
- డిశంబరుకు మరో లక్ష టిడ్కో ఇళ్లను పూర్తి చేస్తాం
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలు అందరికీ 2029నాటికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్టు సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. బుధవారం సచివాలయం ప్రచార విభాగంలో మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణతో కలసి మీడియాతో మాట్లాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గృహ నిర్మాణాలు, వాటి పురోగతి, భవిష్యత్ ప్రణాళికలు తదితర అంశాలపై సీఎం సమగ్రంగా సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 2.81 లక్షల ఇళ్లను పూర్తి చేశామని, వచ్చే నెల 15నాటికి 3 లక్షల ఇళ్లను పూర్తిచేసి సీఎం చేతుల మీదుగా ప్రారంభించాలని సమావేశంలో నిర్ణయించామన్నారు. వీటితోపాటు పీఎంఏవై-2లో భాగంగా అర్బన్‌కు మంజూరైన 40 వేల ఇళ్లకు ఉత్తర్వులు ఇచ్చామన్నారు. మరో 2 లక్షల ఇళ్లు (గృహ నిర్మాణ శాఖకు చెందిన లక్ష ఇళ్లు, లక్ష టిడ్కో ఇళ్లు) సంక్రాతినాటికి అందజేయాలని నిర్ణయించామన్నారు. ఇవికాక పీఎంఏవై-1.0లోని మరో 5 లక్షల ఇళ్లను రెండో ఏడాది పూర్తయ్యేలోపు పూర్తి చేయాలని నిర్ణయించామన్నారు. ఈవిధంగా రెండేళ్ల కాలంలో దాదాపు 9 లక్షల గృహాలను పూర్తి చేసి లబ్దిదారులకు అందచేస్తామని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

పీఎంఏవై-2.0 నిబంధనలను కేంద్రం సవరించడంవల్ల ఇకపై కేవలం అర్బన్ (యు.ఎల్.బి.) ప్రాంతాల్లోనే ఈ పథకం క్రింద గృహాలను మంజూరు చేస్తారన్నారు. అర్బన్ డవలెప్మెంట్ అథారిటీ పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో రూరల్ పథకం కింద ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలకు ఇంకా ఎన్ని ఇళ్లను నిర్మించాలనే అంశంపై గృహ నిర్మాణ శాఖ సర్వే చేయగా.. దాదాపు 6.00 లక్షల ఇళ్లు అవసరమనే విషయాన్ని గుర్తించడం జరిగిందన్నారు. అయితే ఆర్టీజీఎస్ అంచనాలను కూడా పరిగణలోకి తీసుకుని ఖచ్చితంగా ఎన్ని గృహాలు నిర్మించాలనే విషయాన్ని అంచనావేసి రూరల్ హౌసింగ్ పథకం కింద ఇళ్లను నిర్మించాలని సీఎం ఆదేశించారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు నివాస స్థలమిచ్చే అంశంపై రెవిన్యూ శాఖ అధికారులతో కలసి సర్వే చేయనున్నామన్నారు.

ఎన్టీఆర్ హౌసింగ్ పథకం క్రింద గత ప్రభుత్వం ఎటువంటి బకాయిలు చెల్లించలేదని, వాటిని ఇప్పుడు చెల్లించాలని ఆర్థిక శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. గత ప్రభుత్వం అవకతవక ఆర్థిక విధానాలతో దాదాపు రూ.3,000 కోట్ల కేంద్ర నిధులను డైవర్టు చేశారని, అందులో దాదాపు రూ.900 కోట్లను ఇప్పటికే తమ ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖకు విడుదల చేసిందన్నారు.

హౌసింగ్ లే అవుట్లలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మౌలిక వసతుల కల్పనకున్న అవకాశాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారన్నారు. పి.ఎం.ఏ.వై. రూరల్‌లో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.87 కోట్లను ప్రభుత్వం విడుదల చేయనున్నదని, తద్వారా కేంద్రం నుండి రూ.350 కోట్లు వచ్చే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ప్రత్యేకించి నెల్లూరు జిల్లాలో రాక్రీట్ సంస్థపై విజిలెన్సు నివేదిక ప్రభుత్వానికి అందచేశారని, నివేదిక ఆధారంగా సంస్థపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఆ సంస్థలు మధ్యలో వదిలేసిపోయిన దాదాపు 80 వేల ఇళ్లను కేంద్ర, రాష్ట్ర నిధులు దాదాపు రూ.800 కోట్లతో పూర్తి చేస్తామన్నారు.

### డిశంబరుకు లక్ష టిడ్కో ఇళ్లు పూర్తి: నారాయణ

మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ డిశంబరుకు మరో లక్ష టిడ్కో ఇళ్లను పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. ఇప్పటికే టిడ్కో ప్రాజెక్టు కింద దాదాపు 83,072 ఇళ్లను పూర్తి చేశామని, అయితే వీటిలో 2014-19 మధ్యకాలంలోనే దాదాపు 75 వేల ఇళ్లను పూర్తి చేశామన్నారు. మిగిలినవి వచ్చే ఏడాది మార్చి 31కి పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను 2.61 లక్షలకు కుదించిందని, వాటిని ముందుగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు. టిడ్కో ప్రాజెక్టు పూర్తి చేయడానికి దాదాపు రూ.6,500 కోట్ల మేర నిధులు కావాల్సి ఉందన్నారు.

2014-19 మధ్యకాలంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా టిడ్కో ఇళ్ల నిర్మాణాలను చేపట్టామన్నారు. మూడు కేటగిరిల్లో దాదాపు 7 లక్షల ఇళ్లు నిర్మించేందుకు మంజూరు చేశామన్నారు. వాటిలో 5 లక్షల ఇళ్లకు అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ తీసుకోవడం జరిగిందని, వాటిలో 4.54 లక్షల ఇళ్లకు టెండర్లు పిలిచామన్నారు. 3.13 లక్షల ఇళ్లు గ్రౌండ్ చేశారని, అయితే గత ప్రభుత్వం ఆ ఇళ్లను పూర్తిగా నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లపై గృహ రుణాలు తీసుకుని ఇఎంఐలు కట్టకపోవడం వల్ల లబ్దిదారులకు నోటీసులు వస్తున్నాయన్నారు. ఇందుకై తమ ప్రభుత్వం రూ.140 కోట్లు ఈఎంఐ రూపేణా కట్టిందన్నారు. గత ప్రభుత్వం దాదాపు రూ.4,282 కోట్లు బకాయిలను కాంట్రాక్టర్లకు చెల్లించలేదని మంత్రి నారాయణ వివరించారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో అవకాశాలు

- గోదావరి జిల్లాలో పారిశ్రామిక ప్రగతి
- సీఎం చంద్రబాబు మానస పుత్రిక
- వినూత్న ఆలోచనలకు ప్రత్యేక శిక్షణ
- మంత్రి నిమ్మల రామానాయుడు
- రాజమండ్రిలో స్పోక్ కేంద్రం ప్రారంభం
- పాల్గొన్న మరో మంత్రి కందుల దుర్గేష్



రాజమండ్రి(చైతన్యరథం): రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్ కేంద్రాలు సీఎం చంద్రబాబు మానస పుత్రిక..ఈ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి, కొత్త ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని, గోదావరి జిల్లాలు వ్యవసా యంతో పాటు పారిశ్రామిక రంగంలో కూడా ముందంజలో నిలుస్తాయని జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్‌లు పేర్కొన్నారు. సాంకేతికత-యువత కలయికతో చిన్న ఆవిష్కరణలు కూడా పెద్ద పరిశ్రమ లుగా ఎదగగలవని, రాష్ట్రంలో ప్రతి యువకుడికి ఉద్యోగం లేదా వ్యాపారం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మంగళ వారం ఉదయం రాజమండ్రి రూరల్ బొమ్మూరులో అంబేద్కర్ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్ కేంద్రాన్ని వారు ప్రారంభించారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాసు, కలెక్టర్ పి.ప్రశాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్ కేంద్రాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు మానస పుత్రికగా ఈ హబ్‌ను అభివర్ణించారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపు రం, రాజమహేంద్రవరం ప్రాంతాల్లో ఐదు ప్రాంతీయ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ హబ్‌లతో యువతలోని నైపుణ్యా లను వెలికితీసి కొత్త ఆవిష్కరణల ద్వారా నిరుద్యోగ నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు. వ్యవసాయంలో ముందున్న గోదావరి జిల్లాలు, పారిశ్రామిక రంగంలో కూడా ముందువరుసలో నిలుస్తా యని విశ్వాసం వ్యక్తం చేశారు. యువతకు పెద్దఎత్తున అవకాశా లు కల్పిస్తూ, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పాలనలో పరిశ్రమ లు వెనక్కి తగ్గితే, చంద్రబాబు, లోకేష్ వాటిని తిరిగి రప్పిస్తున్నా రని పేర్కొన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చే యువత కు ప్రభుత్వం పరిశ్రమల సహకారంతో ప్రత్యేక శిక్షణ అందిస్తుం దని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ గోదావరి జిల్లాలకు పారిశ్రా మిక బాటలు వేసిందని అన్నారు.

### సాంకేతికత-యువత కలయికతో కొత్త యుగం

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతలోని ప్రతిభకు సాంకేతిక సహకారం లభి స్తుందని అన్నారు. చిన్న స్థాయి ఆవిష్కరణలు కూడా పెద్దస్థాయి పరిశ్రమలుగా ఎదగడానికి ఈ కేంద్రం పునాది వేస్తుందని పేర్కొ న్నారు. రాష్ట్రంలో ప్రతి యువకుడికి ఒక ఉద్యోగం లేదా ఒక వ్యాపారం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆవిష్కరణల ద్వారా కొత్త అవకాశాలు సృష్టించడం, పరిశ్రమలతో కలిసి శిక్షణ- ప్రోత్సాహం అందించడం ద్వారా గోదావరి జిల్లాలు భవిష్యత్తులో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

### రాబోయే తరానికి దిక్సూచి

రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ బొమ్మూరు పాలిటెక్నిక్ చరిత్రలో ఇది కొత్త మైలురాయిగా నిలు స్తుందని అన్నారు. నూతన ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలు, శిక్షణతో పాటు సలహాలు, సూచనలు ఇస్తూ ఇది యువతకు దిశా నిర్దేశం చేసే కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, గ్రీన్ కోర్ చైర్మన్ జి.రాంబాబు, నన్నయ యూనివర్సిటీ వీసీ వి.ప్రసన్న, గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఛాన్సలర్ కె.వి.వి.సత్యనారాయణరాజు (చైతన్యరాజు), ఆదిత్య యూనివర్సి టీ చైర్మన్ శేషారెడ్డి, గెయిల్ ప్రతినిధి కేవీఆర్ రావు, ఓఎన్‌జీసీ ప్రతినిధి కేవీకేరాజు, తాడేపల్లి గూడెం ఎన్ఐటీ ప్రతినిధి రవికిరణ్ శాస్త్రి, వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ ప్రతినిధి శ్రీరామ్, జిల్లా పరిశ్రమ అధికారి వనిధర్ రామన్, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో ముద్ర రుణాలు

- అర్హులైన నేతన్నలు అందరికీ అందాలి..
- డిసెంబర్‌కు 70 శాతం మేర మంజూరు చేయాలి
- నూతన చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేయండి
- మరింత ఆకర్షణీయంగా ఆప్కోలు
- చేనేత దుస్తుల అమ్మకాలపై అలసత్వం చూపొద్దు
- సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయండి
- నేతన్న సంక్షేమ పథకాలపై సక్సెస్ మీట్‌లు నిర్వహించండి
- చేనేత, జౌళి శాఖ సమీక్షలో మంత్రి సవిత ఆదేశం



మంగళగిరి/అమరావతి (చైతన్య రథం): అర్హులైన నేతన్నలందరికీ సకాలంలో ముద్ర రుణాలు అందజేయాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత ఆదేశించారు. చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఫలాలు అందజేసేలా గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచాలని, ముఖ్యంగా నూతన డిజైన్లతో తయారు చేసిన చేనేత దుస్తులపై సోషల్ మీడియా ద్వారా వినియోగదారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. మంగళగిరిలో చేనేత, జౌళి శాఖ కమిషనరేట్‌లో బుధవారం ఆ శాఖాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొన్నారు. కమిషనర్ రేఖారాణి చేనేత, జౌళి శాఖలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వన్ డిస్ట్రిక్ -వన్ ప్రొడెక్ట్ కింద రాష్ట్రవ్యాప్తంగా 36 ఉత్పత్తులు గుర్తించినట్టు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వన్ డిస్ట్రిక్ -వన్ ప్రొడక్ట్‌గా కింద జిల్లాలో మరిన్ని ఉత్పత్తులను ఎంపిక చేయాలని సూచించారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన ఓడీ ఓపీ అవార్డుల్లో 9 అవార్డుల ఏపీకి రావడం సంతోషకరమన్నారు. వచ్చే ఏడాది మరిన్ని అవార్డులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 93 వేల చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, మరమగ్గం కలిగిన 11,488 కుటుంబాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామంటూ.. దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని మంత్రి సూచించారు.

### నూతన సంఘాలు ఏర్పాటు చేయండి...

రాష్ట్రంలో చేనేత సహకార సంఘాల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమవుతోందని మంత్రి సవిత వెల్లడించారు. నూతన సహకార సంఘాల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సహకార సంఘాల ఏర్పాటులో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నూతన సహకార సంఘాల ఏర్పాటుపై తరుచూ సమీక్షలు చేయాలని కమిషనర్ రేఖారాణిని మంత్రి సవిత ఆదేశించారు.

### డిసెంబర్‌లోగా 70 శాతంమేర ముద్ర రుణాలివ్వాలి...

2025-26లో ముద్ర రుణాలు ఎంతమందికి ఇచ్చారో మంత్రి సవిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన నేతన్నలందరికీ ముద్ర రుణాల సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు తమ పరిధిలో ఉన్న బ్యాంకర్లతో చర్చించి, రుణాల మంజూరు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది డిసెంబర్‌నాటికి నిర్దేశించిన లక్ష్యంలో 70 శాతం మేర ముద్ర రుణాలు అందించాలని స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సవిత తెలిపారు.

### ఆప్కో అమ్మకాలు పెంచండి...

రాష్ట్రంలో ఉన్న 92 ఆప్కో షోరూమ్‌ల ద్వారా అమ్మకాలు మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు. ఆప్కో షోరూమ్‌ల ద్వారా గతేడాది 35.60 కోట్ల అమ్మకాలు జరిగాయన్నారు. కస్టమర్లకు వేగవంతమైన సేవలు అందించాలని, షోరూమ్‌లను ఆకర్షించేలా తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు. నూతన డిజైన్లతో రూపొందించిన దుస్తులను షోరూమ్‌ల్లో ప్రదర్శనగా పెట్టాలన్నారు. ముఖ్యంగా ఈ-కామర్స్ ద్వారా అమ్మకాలు పెంచాలన్నారు. సోషల్ మీడియా ద్వారా చేనేత దుస్తులపై విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఎయిర్ పోర్టుల్లో ఉన్న ఆప్కో షోరూమ్‌ల్లో చేనేత దుస్తులతోపాటు హస్త కళా రూపాలను కూడా అమ్మకానికి పెట్టాలని మంత్రి సవిత ఆదేశించారు.

### సక్సెస్ మీట్‌లు నిర్వహించండి...

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత చేనేతల సంక్షేమానికి, అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాల గురించి సక్సెస్ మీట్ లు నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశించారు. చేనేతలకు 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్లు ఇస్తున్నామన్నారు. ఇటీవల ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. త్రిఫ్ట్ ఫండ్ నిధులు కూడా మంజూరు చేశామన్నారు. 5 శాతం మేర జీఎస్టీ మినహాయింపుపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్లస్టర్లు, టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేతన్న భరోసా పథకం పేరుతో చేనేత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం అందజేయాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఈ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఇందుకోసం గ్రామ స్థాయిలో సక్సెస్ మీట్ లు నిర్వహించాలని చేనేత, జౌళి శాఖాధికారులకు మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, వివిధ జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## సీఎస్ అధ్యక్షతన జేసీస్సీ సమావేశం

### ప్రభుత్వ ఉద్యోగుల అంశాలపై చర్చ

అమరావతి(చైతన్యరథం):ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించేందుకు బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధ్యక్షతన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, వైద్య ఆరోగ్య ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, టిఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పీఆర్ అండ్ ఆర్‌డీ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు, కళాశాల విద్యా డైరెక్టర్ భరత్ గుప్తా, ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి గౌతమ్ అల్లాడ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# సదరం సర్టిఫికెట్ల పున:పరిశీలన

- అనర్హులను ఏరివేతకు చర్యలు
- ఇప్పటికీ లక్షమందిని గుర్తించాం
- 50 వేల మంది పున:పరిశీలనకు రాలేదు
- సమాచార మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి(చైతన్యరథం): బోగస్ సదరం సర్టిఫికెట్లతో దివ్యాం గుల పింఛన్లను పొందే అనర్హులను ఏరివేసేందుకే సదరం సర్టిఫికె ట్ల పున:పరిశీలన కార్యక్రమం జరుగుచున్నదని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. గతంలో ఉన్న అర్హతలను బట్టే సర్టిఫికెట్ల పున:పరిశీలన జరుగుతుందని, అర్హతలను మార్చి పింఛనుదారులకు అన్యాయం చేసే విధంగా కూటమి ప్రభుత్వం ఏ మాత్రం ప్రవర్తించడం లేదని ఆయన తెలిపారు. బుధవారం సచివాలయం ప్రచార విభాగంలో మీడియాతో మాట్లాడారు. దివ్యాంగులకు ఇచ్చే రూ.6 వేల పెన్షన్ ను గత ప్రభుత్వం హయాంలో అనర్హులకు కూడా మంజూరు చేసి దుర్వినియోగం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 7.86 లక్షల మంది దివ్యాంగ పింఛన్లను పొందడం జరుగు తుందని, వారిలో 5.10 లక్షల మందికి చెందిన సదరం సర్టిఫికె ట్లను పున:పరిశీలించేందుకు నోటీసులు జారీచేయడం జరిగింద న్నారు. అయితే ఇప్పటివరకూ 4.50 లక్షల మంది వారి సర్టిఫికెట్ల ను తనిఖీ చేయించుకోగా వారిలో దాదాపు ఒక లక్ష మంది అనర్హులు ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. అదే విధంగా మిగిలిన వారు తమ సర్టిఫికెట్లను రీవెరిపై చేయించుకొనేందుకు ముందుకు రాలేదన్నారు. వీరందరికీ మరోసారి నోటీసులు జారీ చేస్తామని, అప్పటికీ వారు ముందుకు రాకపోతే వారి పింఛన్లను నిలుపుదల చేస్తామని తెలిపారు. అయితే వైద్యులు ఎవరిని అయితే అనర్హులు గా ధృవీకరించారో వారు మరోసారి తమ అర్జీని మండల అభివృద్ధి అధికారి, మున్సిఫల్ కమిషనర్‌కు అందజేసినట్లయితే మరో సారి వారి అర్హతను పరిశీలించడం జరుగుతుంద న్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలో సదరం సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ జరిగిందని, అయితే అత్యధికంగా పులి వెందులలోనే 1,708 మంది బోగస్ పింఛనుదారులు ఉన్నట్లు గుర్తించడమైందన్నారు. అదేవిధంగా మచిలీప ట్నంలో 1,539 మంది, చంద్రగిరిలో 1,604మంది బోగస్ పింఛనుదారులను గుర్తించినట్లుచెప్పారు. అదే విధంగా అత్యల్పంగా కాకినాడలో 19మంది, విశాఖ దక్షిణ నియోజక వర్గంలో 39మంది, తాడికొండలో 55 మందిని గుర్తించినట్లు చెప్పారు. అర్హులకు




మాత్రమే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా వ్యవహరిస్తుంద న్నారు. ఇటువంటి ప్రయత్నాన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీ, ఇతర పార్టీలు ఏ విధంగా తప్పుపడతాయని ఆయన ప్రశ్నించారు. దేశంలోనే అత్యధిక పెన్షన్లు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వా నిదని రాష్ట్ర ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం రూ.3 వేల పింఛను ఇస్తానని మోసం చేయడం జరిగిందని మండిపడ్డారు.

## వైసీపీ దుష్ప్రచారం

రాష్ట్ర ఇమేజ్‌ను డ్యామేజ్ చేసే విధంగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ విషం చిమ్మడం ఎంతో దురదృష్టకరమ న్నారు. రాజధాని అమరా వతిపై గత ప్రభుత్వానికి ఉన్న ద్వేషంతో ఎటువంటి అభివృద్ధి పనులు నిర్వ హించకపోవడం వల్లే ప్రస్తుతం ఇబ్బందులు ఏర్పడ్డా యని తెలిపారు. రాజధాని ప్రాంతం ముంపుకు గురైందని దుష్ప్రచారం చేయడంఅంటే రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడమే అని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతం లో భవిష్యత్తులో జరిగే నిర్మాణాలు, కట్టడాలు ఏ మాత్రం వరద నీటికి గురవ్వకుండా ఉండేందుకు అవసరమైన వరద నీటి పారుదల వ్యవస్థలను ప్రభుత్వం ప్రణాళి కాబద్ధంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు.

## 4 రోజుల్లో 47 లక్షల మంది ప్రయాణం

గత నాలుగు రోజుల్లో దాదాపు 47 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకున్నారని తెలిపా రు. ఇటువంటి మంచి పథకంపై కూడా విషం చిమ్మే విధంగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ చేయడం సిగ్గుచేటన్నారు. కొండ ప్రాంతాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అనుమతించడం జరిగింద న్నారు.

# స్త్రీశక్తితో ఆర్థిక వెసులబాటు

- ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళల్లో ఆనందం
- బస్ స్టేషన్లలో ముఖ్యమంత్రికి జేజేలు పలుకుతున్న మహిళలు
- మహిళల అభిప్రాయాలు తెలుసుకున్న చేనేత మంత్రి ఎస్ సవిత



విజయవాడ (చైతన్య రథం): స్త్రీశక్తి ఉచిత బస్సు పథకంతో మహిళల్లో ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి మంత్రి ఎస్ సవిత వ్యాఖ్యానించారు. బుధవారం పండిట్ నెహ్రూ బస్టేషన్‌లో స్త్రీశక్తి ఉచిత బస్సు పథకంపై మహిళల అభిప్రాయాలను మంత్రి ఎస్ సవిత అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మహిళలను గౌరవించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ఆకాశంలో సగం.. అవనిలో సగం అంటూ మహిళలు కూటమి పాలనలో స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించటం ఆనందంగా ఉందన్నారు. బస్ స్టేషన్‌లో అవ్వని, అమ్మనీ, ఎవ్వరిని పలకరించినా ఆనందంతో ముఖ్యమంత్రికి జేజేలు పలుకుతూ హృదయ పూర్వకంగా అభినందనలను అందిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్‌లో ఇప్పటికే ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి ఉచిత బస్సు పథకాలను అమలు చేశామని, అత్యధిక మొత్తంలో పింఛన్లనూ అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రాముఖ్యతనిచ్చిన వ్యక్తి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని గుర్తు చేసుకున్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశ్యంతో ఆస్తి హక్కు కల్పించారన్నారు. తదనంతరం అదే ఒరవడిని కొనసాగిస్తూ వచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు రిజర్వేషన్లు కల్పించారన్నారు.

గత ప్రభుత్వం ధరలను పెంచి పేదవాడిని పలు ఇబ్బందులకు గురిచేసిందన్నారు. మా ప్రభుత్వం పేదవారికి బాసటగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుకుపోవాలనే ఉద్దేశ్యంతో వారికి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. స్త్రీశక్తికి ఎదురులేదని వారు ఆర్థికంగా స్థిరపడే విధంగా అవకాశాలు కల్పిస్తామ న్నారు. మహిళలకు అవకాశాలిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు నెలకు కనీసం రూ.3,000 వరకు ప్రయాణ ఖర్చు ఆదా అవటంతోపాటు.. ఏడాదికి రూ.36,000 ప్రయాణ ఖర్చు కలిసి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తోందన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5 రూపాయలకే భోజనం, టిఫిన్ కూటమి ప్రభుత్వం అందిస్తోందని మంత్రి సవిత గుర్తు చేశారు.

# పటిష్టంగా నూతన చట్టాల అమలు



- ఏపీ దేశానికి రోల్ మోడల్ కావాలి
- ఫోరెన్సిక్ లేబోరేటరీల్లో సౌకర్యాలు
- ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాలి
- హోంశాఖ కార్యదర్శి గోవింద్‌మోహన్
- సీఎస్, డీజీపీలతో వీడియో కాన్ఫరెన్స్

అమరావతి(చైతన్యరథం): నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఢిల్లీ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాలతో వీడియో సమావేశం నిర్వహించారు. మన దేశంలో కొత్త క్రిమినల్ చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధీని యం అమలులోకి వచ్చాయి. ఈ నూతన క్రమినల్ చట్టాలను క్షేత్రస్థాయి లో పటిష్టవంతంగా అమలు చేసేందుకు వివిధ పోలీ సుస్టేషన్లు, కోర్టులు, జైళ్లు, ఫోరెన్సిక్ లేబరేటరీల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోరెన్సిక్ ఎకో సిస్టమ్‌ను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని, ప్రస్తుతం ఉన్న ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలను మరింత పటిష్టం చేసే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వాటిలో వివిధ ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన వారిని కాంట్రాక్టు విధానంలో భర్తీ చేయాలని చెప్పారు. నూతన క్రిమినల్ చట్టాల అమలులో ఏపీ దేశానికి రోల్ మోడల్‌గా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరం జరిగిన ప్రాంతాల్లో అనగా సీన్ ఆఫ్ అఫెన్స్‌లో పూర్తిగా ఆడియో వీడియో చిత్రీకరణ చేయాలని, అన్ని ఎఫ్ఐఆర్‌ల ను ఇ-సాక్ష్యంలో పొందుపర్చాలని డీజీపీకి సూచించారు.నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి కోర్టు రూములు, జైళ్లు, ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు తదితర చోట్ల వీడియో కాన్ఫరెన్స్ విధానం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అలాగే ట్రైనింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్, జీరో ఎఫ్ఐఆర్, ఇ-ఎఫ్ఐఆర్, మానిటరింగ్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్, వివిధ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీల ఆధునికీకరణ, తగిన సిబ్బంది ఏర్పాటు, సిటిజన్ సెంట్రిక్ ప్రొవిజన్స్ అయిన ఎస్ఎంఎస్, ఈ-మెయిల్ సేవలను సీసీటీ ఎన్స్ ఇంటిగ్రేషన్, ఫిర్యాదు దారులకు ఎస్ఎంఎస్ అలెర్టులు పంపించడం వంటి అంశాల్లో ఏపీ పోలీసులు చేపట్టిన ఏపీ పోలీస్ సేవా, సిటిజన్ పోర్టల్, శక్తి యాప్ వంటి వినూత్న చర్యలను ప్రశంసించారు. అంతకుముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ కలెక్టరేట్లు సహా డివిజన్, మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం ఇప్పటికే అందుబాటులో ఉందని చెప్పా రు. డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ సీన్ ఆఫ్ అఫెన్స్ ప్రాంతాల్లో నూరు శాతం ఆడియో, వీడియో చిత్రీకరణకు చర్య లు తీసుకుంటున్నట్టు చెప్పారు. అదేవిధంగా అన్ని ఎఫ్ఐఆర్లను ఈ-సాక్ష్యంలో నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జైళ్ల శాఖ డీజీ అంజనీకుమార్, శాంతి భద్రతల అదనపు డీజీ ఎన్.మధుసూదనరెడ్డి, జైళ్ల శాఖ డీఐజీ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో యువ ఆంధ్ర పోటీలు

- ప్రారంభించిన మంత్రి మండిపల్లి
- టోర్నమెంట్‌లో తలపడనున్న 8 జట్లు

విజయవాడ(చైతన్యరథం): విజయవాడ చెన్నుపాటి రామ కోటయ్య ఇండోర్ స్టేడియంలో యువ ఆంధ్ర ఛాంపియన్‌షిప్-2025 ఘనంగా ప్రారంభమైంది. రవాణా, యువజన, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కబడ్డీ వంటి స్వదేశీ ఆటలకు ప్రోత్సాహం అందించడం, యువ ప్రతిభను వెలికితీయడం ఈ ఛాంపియన్‌షిప్ ప్రధాన ఉద్దేశం. భవిష్యత్తులో తెలుగు కబడ్డీ లీగ్‌కి చేరే క్రీడాకారులకు ఇది ఒక మంచి వేదిక అని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో 8 జట్లు పోటీపడుతున్నాయి.



# స్త్రీ శక్తి పథకం సూపర్ సక్సెస్

- ఉచిత బస్సు భారం కాదు..బాధ్యత
- ఆరు రోజుల్లో 65 లక్షల మంది ప్రయాణం
- లబ్ధిదారులకు స్మార్ట్‌కార్డులపై ఆలోచిస్తున్నాం
- మహిళా ప్రయాణికుల భద్రతకు రాజీ పడం
- తిరుమలకూ ఫ్రీ బస్సుపై ఆలోచన చేస్తున్నాం
- రెండేళ్లలో ఏసీ బస్సులుగా పల్లెవెలుగు బస్సులు
- బస్సుల్లో సీసీ కెమెరాలు, బాడీ కెమెరాలు ఏర్పాటు
- అతి త్వరలో కండక్టర్ పోస్టులు భర్తీ చేస్తాం
- రవాణా మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి



విజయవాడ(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం మహిళామూర్తు లకు సూపర్ సిక్స్ పథకంలో భాగంగా అందించిన మరో కానుక స్త్రీ శక్తి సూపర్ సక్సెస్ అయిందని రవాణా మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. స్త్రీ శక్తి పథకం సక్సెస్ సందర్భంగా పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్టీసీ అధికారులతో మంత్రి బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పక్క రాష్ట్రా ల్లో పథకం అమలు తీరును అధ్యాయనం చేసిన తరువాతనే మన రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు. పథకం అమలు తీరులో చిన్న చిన్న లోటుపాట్లు సహజమని, ఒడిదుడుకులను తట్టుకుని సద్విమర్శలను పరిగణలోకి తీసుకుని పథకాన్ని విజయవంతం చేయడంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి ఎంతో ఉందన్నా రు. స్త్రీ శక్తి పథకం అమలు ప్రభుత్వానికి భారం కాదని, బాధ్యత అని తెలిపారు. సంక్షేమ పథకాలు అన్నింటిలో స్త్రీ శక్తి పథకం టాప్‌లో ఉంటుందన్నారు. ఈ ఆరు రోజుల్లో 65 లక్షల మందికి పైగా మహిళలు ఫ్రీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకున్నారని వివరించారు. ఆర్టీసీకి ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తుందని తెలిపారు. ఫ్రీ బస్సు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందించే యోచనలో ఉన్నామని తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ప్రతి బస్సు లో సీసీ కెమెరాలు, కండెక్టర్లకు బాడీ కెమెరాలు ఏర్పాటు చేయను న్నామని తెలిపారు. ఆర్టీసీకి పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. ఆర్టీసీ స్థలాలను లీజుకు ఇచ్చి ఆదాయం సమకూర్చుకుంటామని, కార్గో సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రయాణికుల రద్దీకి అవసరమైన కొత్త బస్సులను కొనుగోలు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం త్వరలో 750 ఎలక్ట్రికల్ బస్సులు తీసుకురానుందని, మరో నాలుగేళ్లలో 2500 కు పైగా నూతన బస్సులను కొనుగోలు చేయనున్నామని తెలిపా రు. నూతనంగా కొనుగోలు చేసే బస్సులన్నీ ఎలక్ట్రికల్ బస్సులే అని వివరించారు. దాంతో రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా పల్లె వెలుగు బస్సులు సైతం ఏసీ బస్సులే ఉంటాయని చెప్పారు. కొండ (ఘాట్ రోడ్) ప్రాంతాల్లో సైతం ఫ్రీ బస్సు అమలు చేస్తున్నామని, రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నా యని, మరో వారంరోజుల్లో ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తిరుమలకు కూడా ఫ్రీ బస్సు అమలుపై సాధ్యాసాధ్యా లను పరిశీలిస్తున్నామన్నారు. అలాగే సాంకేతిక సమస్యలను పరిష్కరించి అతి త్వరలోనే తిరుమలకు ఫ్రీ బస్సుపై అనుకూల ప్రకటన వస్తుందన్నారు. త్వరలో కండక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఉచిత బస్సు పథకం ఆర్టీసీ సంస్థలోని దాదాపు 75 శాతం బస్సుల్లో వర్తిస్తుందన్నారు. మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవా లని, ఆర్థిక వెసులుబాటును పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలా ల్ దండే, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలంలో గిరిజన మార్కెటింగ్ కేంద్రం



- శంకుస్థాపన చేసిన మంత్రి సంధ్యారాణి
- పూర్తయితే గిరిజనులకు వరం
- ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం

శ్రీశైలం(చైతన్యరథం): స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శ్రీశైలంలో గిరిజన బహుళ ప్రయోజన మార్కెటింగ్ కేంద్రం భవనం నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ భవనం నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.కోటి నిధులను కేటాయించింది. నిర్మాణానికి కావలసిన నిధులు డీఏ-జగ్వే ద్వారా సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బుడ్డా రాజ శేఖరరెడ్డి, జయసూర్య పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ గిరిజన బహుళ ప్రయోజన మార్కెటింగ్ కేంద్రం" గిరిజన సమాజానికి ఒక పెద్ద వరం. ఈ కేంద్రం పూర్తయితే శ్రీశైలం, పరిసర ప్రాంతాల గిరిజన సమాజానికి సామాజిక-ఆర్థిక అభివృద్ధిలో కొత్త దిశ లభిస్తుంది. గిరిజనులు ఉత్పత్తి చేసే వ్యవసాయ పంటలు, వనరులు, వనజన్య ఉత్పత్తులు, హస్తకళలు, చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తులను నేరుగా మార్కెట్‌కు చేరవేసే వేదికగా ఇది పనిచేస్తుందని తెలిపారు. గిరిజనులు మధ్యవర్తుల అవలంబన లేకుండా తగిన ధరకు తమ ఉత్ప త్తులను విక్రయించుకునే అవకాశం కలుగుతుందన్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, గిరిజన యువతకు వ్యాపార అవకాశాలు కూడా లభిస్తాయని వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి కేంద్రాలు మరిన్ని ప్రాంతాల్లో స్థాపించి, గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే మా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

### నన్నారి జ్యూస్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం

శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు గ్రామంలో నన్నారి జ్యూస్ ప్రాసెసింగ్ యూనిట్‌ను మంత్రి సంధ్యారాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, మహిళా సంఘ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడారంగాన్ని అగ్రస్థానంలో నిలబెడతాం




- విశాఖలో ఈనెల 29న నేషనల్ స్పోర్ట్స్ డే
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు
- ఏఎన్‌యూలో జోనల్ క్రీడల ప్రారంభం

గుంటూరు(చైతన్యరథం):ఏపీని క్రీడా రంగంలో అగ్రస్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. ఈనెల 29న విశాఖపట్టణం వేదికగా నేషనల్ స్పోర్ట్స్ డేను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని వివరించారు. గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించి న జోనల్ స్థాయి క్రీడా పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. శాప్ డైరెక్టర్లు ఎ.రమణారావు, ఎస్.సంతోష్ కుమార్, యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యు కేషన్ డైరెక్టర్ పాల్‌కుమార్, యూని వర్సిటీ సీఎస్ఆర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వెంకటరమణ మండూరుతోకలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. నెల్లూరు, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా, ప్రకాశం జిల్లాల నుంచి 2వేల మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యా రు. తొలుత ఇండోర్ స్టేడియంలోని బ్యాడ్మింటన్, బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్ కోర్టులను సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారం భించారు. అనంతరం మాట్లాడుతూ అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్‌ను స్మరించుకుంటూ ఆయన జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామ న్నారు. క్రీడాకారులకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందన్నా రు. దానిలో భాగంగానే జిల్లా, జోనల్, రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన విజేత లకు ఈనెల 29న నిర్వహించే స్పోర్ట్స్ డే వేడుకలో సీఎం చంద్రబాబు చేతులు మీదుగా నగదు ప్రోత్సాహకాలు, పతకా లు అందజేస్తామన్నారు. క్రీడాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి విశే షమైనదన్నారు. స్పోర్ట్స్ ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రతి పాఠశాలకు రూ.30వేలు నిధులను కేటాయించి క్రీడా సామగ్రిని అందజేస్తు న్నారన్నారు.

పాఠశాలల్లో క్రీడా స్థలాల అభివృద్ధికి పంచాయతీరాజ్ ద్వారా 10శాతం నిధు లను కేటాయిస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ హామీ ఇచ్చారని, దానికి అనుగుణంగా కృషి చేస్తున్నారని వివరిం చారు. 2029లో ఏపీలో జాతీయ క్రీడా పోటీలు నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీవోలు నరసింహా రెడ్డి, అజీజ్, ఝాన్సీలక్ష్మి, బి.రాజ రాజేశ్వరి, యతిరాజ్, పాల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతలకు బుద్ధి రాలేదు

- అభివృద్ధిని ఓర్వలేక దుష్ప్రచారం
- అందుకే పులివెందులలో ఓడించారు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ అధికారం కోల్పోయి 11 సీట్లకు పరిమితమైనా ఇంకా బుద్ధిరాలేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ కూటమి ప్రభుత్వంపై నిత్యం బురద జల్లే ప్రయత్నం చేస్తుందని ధ్వజమెత్తారు. అధికారంలో ఉండగా రాష్ట్రంలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదు. అభివృద్ధి సాధించామని చెప్పి ఐదేళ్లూ కాలయాపన చేశారు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లా రు. కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల కాలంలో జరిగిన అభివృద్ధిని చూసి వైసీపీ ఓర్చుకోలేకపోతోంది. ఫేక్ ప్రచారాలతో మనుగడ సాధిస్తూ తమ ఉనికిని కాపాడుకుంటూ వస్తున్నారు. ప్రకాశం బ్యారేజి గేట్లు దిబ్బతిన్నాయని, నీరు వెళ్లడంలేదని ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. ఒకసారి జగన్‌ని, తన బృందాన్ని ప్రకాశం బ్యారేజ్‌పైకి వెళ్లి చూడాల్సిందిగా సూచి స్తున్నాను. ప్రకాశం బ్యారేజికి 70 గేట్లు ఉంటే 69 గేట్లు ఎత్తడంతో బ్రహ్మాండంగా నీరు పోతున్నాయి. పోతున్న నీరంతా సముద్రంలో కలిసి వృధా అవుతున్నాయి. అలా వృధా కాకుండా ఆ నీటిని వినియోగించుకు నేందుకు రాష్ట్రంలో బనకచర్ల ప్రాజెక్టును నిర్మించాలని చంద్రబాబు ఉద్దేశం. అయితే వైసీపీ బనకచర్ల ప్రాజెక్టుపై ఇప్పటికి వారి ఉద్దేశం తెలపలేదు. పక్క రాష్ట్రాలతో చేతులు కలిపి తిట్టించే ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ ఫేక్ ప్రచారాలు చేయడంలో దిట్ట. తీవ్ర వర్షాలతో అమరావతి మునిగిపోతోందని ఫేక్ ప్రచారం మొదలుపెట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం కేంద్ర ప్రభుత్వ సహకా రంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా జరుగుతు న్నాయి. వర్షాలు రావడం సహజం. వరదలు వస్తుంటాయి, వంకలు, వాగుల్లో నీరు రావడం జరుగుతుంటుంది. చిన్నపాటి వరద వచ్చినా అమరావతి మునిగిపోయిందని మాట్లాడుతారు. బుడమేరుకు వరదొచ్చింది, బుడమేరు ద్వారా ఊరంతా మునిగి పోతోందని ఫేక్ ప్రచారం చేస్తున్నారు. పదేళ్లకో, 20 ఏళ్లకో వరదలొస్తుంటాయి. దానికి ప్రత్యామ్నాయంగా ప్రస్తుత ప్రభు త్వం ఏర్పాట్లు చేస్తోంది. బుడమేరు ద్వారా విజయవాడ, అమరా వతి మునిగిపోయాయని ఫేక్ ప్రచారం చేస్తున్నారు. వైసీపీ ఫేక్ ప్రచారాల ద్వారా తన ఉనికిని కాపాడుకోవాలని చూస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక మామిడి, పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించింది. అమరావతిని భ్రమరావతి అని, కమ్మ రాజధాని అని, మునిగిపోతుందని ప్రపంచ బ్యాంక్ అప్పు ఇవ్వదని రక రకాల కట్టుకథలన్నీ చెప్పారు. రాజధాని నిర్మాణం గ్రాఫిక్స్ అన్నారు. ఇవన్నీ ఉనికిని కాపాడుకునేందుకే. వరదలు సహాయక చర్యల కోసం కొవ్వొత్తులు, అగ్గిపెట్టల కోసం 23 లక్షలు ఖర్చుపెడితే 23 కోట్లు



ఖర్చు పెట్టారని వైసీపీ ఒక ఫేక్ ప్రచారం చేస్తోంది. దేశంలో ఏ రాష్ట్రం ఆకర్షించని విధంగా చంద్రబాబు పెట్టుబడులు ఆకర్షిస్తున్నారు. చంద్రబాబు బ్రాండ్ తో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబ డులు వస్తున్నాయి. టీసీఎస్ వంటి సంస్థలకు భూములు కేటా యిస్తే వాటిపై కూడా ఆరోపణలు చేసి కోర్టుల్లో కేసులు వేశారు. తల్లికి వందనం, గ్యాస్ సిలెండర్లు, అన్నదాత సుఖీభవ, సూపర్ సిక్స్‌పై కూడా వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోంది. అబద్ధపు మాటల తో జనాన్ని నమ్మించే ప్రయత్నం చేస్తోంది. తల్లికి వందనం కింద జగన్ ఇంటిలో ఒకరికే ఇచ్చేవారు. మా ప్రభుత్వం వచ్చాక ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చాం. పోలవరం ప్రాజెక్టు పనులు అద్భుతంగా జరుగుతు న్నాయి. అనుకున్న సమయానికి పూర్తి చేయాలనే ఉద్దేశంతో వరదలు వచ్చినప్పటికీ చురుగ్గా పనులు జరుగుతున్నాయి. అమరావతి నిర్మాణం కూడా వేగంగా జరుగుతోంది. రాయల సీమలో హంద్రీ-నీవా లైనింగ్ పనులు పూర్తయి చివరి ఆయక ట్టు వరకు కృష్ణా జలాలను తీసుకుపోతున్న ఘనత చంద్రబాబు ది. జీఎన్ఎస్ఎస్ ప్రాజెక్టుకు కూడా నేడు అడ్మినిస్ట్రేటివ్ మంజూరు చేసి వెయ్యి కోట్లు కేటాయించి కడప వరకు దాన్ని పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశించారు. జగన్ హయాంలో మూడు సార్లు స్టీల్ ఫ్యాక్టరీకి టెంకాయలు కొట్టిపోయారు. ఒక్క అంగుళం పనులు కూడా ముందుకు పడలేదు. నేడు స్టీల్ ఫ్యాక్టరీ పనులు ప్రారంభించాం. జిందాల్ వారితో అద్భుతంగా ఈ ప్రాజెక్టు ముందుకెళుతోంది. దానిపై కూడా ఫేక్ ప్రచారం. చంద్రబాబు పారదర్శక ఎన్నికల విధానాన్ని స్వాగతిస్తారు. పులి వెందుల ప్రజలు రాష్ట్రంలోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు చూసి టీడీపీకి పట్టం కట్టారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ఖాళీ అవుతోంది. అనేకమంది టీడీపీలో చేరుతున్నారు. 20 ఏళ్ల పాటు చంద్రబాబు అధికారంలో ఉంటే రాష్ట్రం ఎంతో ముందు కుపోతుంది. వైసీపీకి అధికారమిచ్చిన పని మళ్లీ చేయకూడదని ప్రజలు స్పష్టమైన అభిప్రాయంతో ఉన్నారని తెలిపారు.

## సుప్రీంకోర్టు కాలపరిమితి వల్లే సీబీఐ దర్యాప్తు ఆగింది

- సడలిస్తే దర్యాప్తు ముందుకుసాగుతుంది
- సునీతకు న్యాయం జరుగుతుంది
- వివేకా హత్యకేసుపై టీడీపీ నేత బీటెక్ రవి
- పులివెందులలో రాజీనామా చేస్తాం
- జగన్‌రెడ్డి మా సవాల్‌ను స్వీకరిస్తారా?

మంగళగిరి(చైతన్యరథం): వివేకా హత్య కేసులో సుప్రీంకోర్టు కాల పరిమితి విధించి నందునే సీబీఐ దర్యాప్తు ఆగిపోయిందని సిద్ధార్థ లూథ్రా చెబుతున్నారు..సుప్రీంకోర్టు కాలపరిమి తిని సడలి స్తే దర్యాప్తు సజావుగా జరిగేందుకు అవకాశముందని టీడీపీ నేత బీటెక్ రవి తెలిపారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాల యంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టులో వివేకా కేసుపై జరిగిన వాద, ప్రతివాదనలు విన్నాక వివేకానందరెడ్డి హత్య కేసు కోల్డ్ స్టోరేజ్‌కు వెళ్లిందా? అనే అను మానం కలుగుతోంది. ఈ కేసుపై ఎలాంటి పురోగతి లేదెందుకని ప్రజాస్వామ్య వాదులు, అహింసావాదులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిర్దాక్షిణ్యంగా వివేకానందరెడ్డిని చంపినప్పటికి ఈ కేసును ఎందుకు తేల్చడంలేదనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి. వివేకా కుమార్తె సునీత ఈ కేసును త్వరగా తేల్చాలని అభ్యర్థిస్తున్నారు. ఈ హత్య కేసులోని నిందితులు బయట స్వేచ్ఛగా తిరుగుతున్నారు. సాక్ష్యులను బెదిరించడం, కేసు విషయంలో ప్రభావితం చేయడం చేస్తున్నారు. అయినా సునీత న్యాయపోరాటం చేస్తున్నారు. నిందితులు బయట తిరగడంతో ఈ కేసు పురోగతికి అడ్డంకిగా మారుతోంది. వివేకా హత్య కేసులో నిందితుల బెయిల్‌ను రద్దు చేయాలని సునీత కోరారు. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం ఈ కేసుకు కాలపరిమితి విధించడంతో సీబీఐ ఈ కేసు దర్యాప్తు అయిపోయిందని మూసివేశారు. ఈ కేసు దర్యాప్తు చేయాల్సిందిగా సుప్రీంకోర్టు సీబీఐకి సూచించాలి. సునీత తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కూడా ఈ విషయాన్నే సూచిస్తున్నారు.



సుప్రీం కోర్టు సీబీఐకి సూచిస్తే తప్ప వారు ఈ కేసును చేపట్టరు. ఇందులో లార్జర్ కాన్స్పిరసీ ఉంది. దానిని బయట పెట్టాల్సి ఉంది. సీబీఐ వారు ఆగారు..మళ్లీ వారు రీఇన్వెస్టిగేషన్ అంటే ఇన్వెస్టిగేషన్ గడువు కొంచెం పెంచండని అడగాలి. అప్పుడు ఎలాబరేటెడ్‌గా ఇన్వెస్టిగేషన్ చేసి దీంట్లో ఉన్న లార్జర్ కాన్స్పరసీ అనేది తప్పకుం డా బయటికి వస్తుందని సిద్ధార్థ లూథ్రా వాదించారు. వివేకా అల్లుడి మీద కృష్ణారెడ్డి అనే ఒకతను తప్పుడు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. తర్వాత సీబీఐలో పనిచేసే రాంసింగ్ మీద కూడా ఫాల్స్ కంప్లైంట్ ఇచ్చి దానిమీద బాగా ఆలస్యం చేసి ఇబ్బంది పెడుతు న్నారు. ఈ విషయాన్ని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకురావడంతో ఆ రెండు కేసులు కూడా ఫాల్స్ కేసుల ని.. వీటిని క్వాష్ చేస్తున్నామని కూడా చెప్పడం జరిగింది. అలాగే రిటన్‌గా రాయడంలో కూడా ఇవి కేవలం దురుద్దేశ పూర్వ కంగా ఈ కేసులు పెట్టడం జరిగిందని కూడా అత్యున్నత న్యాయ స్థానం కామెంట్ చేసింది. దీన్ని బట్టి వైసీపీ అధికారాన్ని ఆ ఏ విధంగా ఉపయోగించుకున్నారో అర్థమవుతోంది. మాస్టర్‌మైండ్ అవినాష్‌రెడ్డే అని కోర్టు కామెంట్ చేసింది. ఇందులో కర్త, కర్మ, క్రియ అంతా అవినాష్‌రెడ్డే. ముద్దాయిలు బయట ఉంటే కేసు సజావుగా జరగదని సునీత చెబుతున్నారు. భవిష్యత్తులో సునీత పోరాటానికి న్యాయం జరుగుతుంది.

### జగన్ సవాల్‌కు సిద్ధమా?

2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి 11 సీట్లు రావడానికి కారణం ఈవీఎంలేనని జగన్ అన్నారు. నిన్న జరిగిన పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్ కూడా దక్క లేదు. డిపాజిట్ రాలేదనే అక్కసుతో రిగ్గింగ్ జరిగిందని మాట్లాడు తున్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీ నీచాతినీజంగా వ్యవహరించింది. స్థానిక ఓటర్లకే కాకుండా ఇతరులకు డబ్బులు ఇచ్చి ఆరోజు నేను ఓటు వేయలేదని మైక్‌ల ముందు చెప్పించారు. చెప్పినవారు ఆ ప్రాంతానికి చెందినవారు కాదు, వారికి అక్కడ ఓట్లు లేవు. సాక్ష్యా ధారాలతో నిరూపించగలం. కుప్పంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెమ్చాలతో మాట్లాడించారు. కేంద్ర బలగాలతో మళ్లీ ఎన్నికలు జరపాలని జగన్ కోరుతున్నారు. ఇందుకు రెడీ అయితే నేను విసిరే సవాల్‌ని జగన్ స్వీకరించాలి. జడ్పీటీసీ ఎన్నికలు 9 నెలలు మాత్రమే ఉన్నప్పటికీ జగన్‌కు రుచి చూపాలని ఈ ఎన్నికల్లో పోటీ చేశాం. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగితే జగన్‌రెడ్డి పరిస్థి తేంటో ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో పులివెందులలో జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేశాం. ప్రజలు మావైపు ఉన్నారో, లేక మీ వైపు ఉన్నారో తేటతెల్లమైంది. మాకు పదవి ముఖ్యం కాదు. మా షరతులకు ఒప్పుకుంటే మీరు చెప్పినట్లే పులివెందుల జడ్పీ టీసీకి రాజీనామా చేస్తాం. పులివెందుల ప్రజలు జగన్‌ను ఎమ్మెల్యే గా గెలిపిస్తే ఇంతవరకు అసెంబ్లీకి రాలేదు. పులివెందుల సమస్య ల గురించి పట్టించుకోలేదు. జగన్ ఎమ్మెల్యే పదవికి అనర్హుడు. పులివెందుల ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగలేదనంటే మీరు కూడా రాజీనామా చేసి రండి. రెండు ఎన్నికలు మీరు అడిగినట్లు గానే కేంద్ర బలగాలతో ప్రజాస్వామ్యబద్ధంగా జరిపిద్దాం. దమ్ముం టే ఈ సవాల్‌ను స్వీకరించాలని చాలెంజ్ చేశారు.

## పెరుగుతన్న గోదావరి

- అధికారులను అప్రమత్తం చేసిన ప్రఖర్ జైన్

అమరావతి (చైతన్య రథం): ఎగువ రాష్ట్రల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నదికి వరద ఉధృతంగా వచ్చి చేరుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. బుధవారం సాయంత్రం 8 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 47.4అడుగులు ఉందని పేర్కొన్నారు. ధవళేశ్వరం వద్ద రాత్రి 8 గంటలకు ఇన్, ఔట్ ఫ్లో 8.28 లక్షల క్యూసెక్కులు ఉందని, రేపటిలోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందన్నారు. ముందస్తుగా ప్రభావితం చూపే అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని మండల అధికారులను అప్రమత్తం చేశామని ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఎప్పటికప్పుడు వరద ప్రవాహాన్ని పర్యవేక్షిస్తూ తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు ఇస్తున్నామన్నారు.

మరోవైపు ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది వరద ప్రవాహం ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 4.67 లక్షల క్యూసెక్కులు ఉందని, మొదటి హెచ్చరిక కొనసాగుతుందని తెలిపారు. సహాయక చర్యలకు ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు జిల్లాల్లో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. గోదావరి, కృష్ణా నదుల వరద ప్రవాహం వివిధ ప్రాజెక్టులలో దిగువకు నీటిని విడుదల చేస్తున్నందున ఆయా నదీపరీవాహక ప్రాంత, లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బోట్లు, మోటర్ బోట్లు, స్టీమర్లలతో నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్ళడం, చేపలు పట్టడం, స్నానాలకు వెళ్ళడంలాంటివి చేయరాదని సూచించారు. వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని ప్రఖర్ జైన్ హెచ్చరించారు.

## అమరావతిలో పది ఎకరాల్లో హడ్కో కన్వెన్షన్ సెంటర్

- భూమి కొనుగోలుకు బోర్డు ఆమోదం

ఢిల్లీ (చైతన్య రథం): అమరావతిలో హడ్కో కన్వెన్షన్ సెంటర్‌కు హడ్కో బోర్డు ఆమోదం తెలిపింది. ఈమేరకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ లేఖ రాశారు. గుంటూరులో సీఆర్డీఏ కేటాయించిన 8 ఎకరాల కొనుగోలుకు బోర్డు ఆమోదం తెలిపింది. మరో రెండెకరాలు కూడా సీఆర్డీఏ కేటాయించాల్సి ఉందని హడ్కో తెలిపింది.

ఒక్కో ఎకరం రూ.4కోట్లకు కొనుగోలుకు బోర్డు ఆమోదించింది. మొత్తం 10 ఎకరాల్లో హడ్కో కన్వెన్షన్ సెంటర్ అభివృద్ధి అనుమతులకు ఆమోదం లభించింది. ఈమేరకు 'ఎక్స్' వేదికగా కేంద్రమంత్రి పెమ్మసాని వివరాలు వెల్లడించారు.




# అమరావతిలో ఆర్టీఐహెచ్‌కు శ్రీకారం

మంగళగిరి (చైతన్య రథం): రతనాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మంగళగిరివద్ద సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ లాంఛనంగా దీనిని ప్రారంభించారు. మంగళగిరిలోని మయూరి టెక్‌పార్క్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. దాదాపు 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుకానుంది. ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణను సిద్ధం చేశారు. అమరావతి కేంద్రంగా ఏర్పాటయ్యే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్.. డీప్‌సీక్, కృత్రిమ మేధ, సుస్థిర, సమ్మిళిత ఆవిష్కరణలకు వేదికగా నిలుస్తుంది. దీనిలో భాగంగా అమరావతిని క్వాంటమ్ వ్యాలీ కేంద్రంగా తీర్చిదిద్దడంతోపాటు ఆవిష్కరణ ఆధారిత ఆర్థిక వ్యవస్థలకు ప్రామాణికంగా రూపొందిస్తారు. ప్రపంచ మేధను ఆకర్షించి.. పెట్టుబడులు, ఇన్నోవేషన్ ఆధారిత విధానాలకు అధిక ప్రాధాన్యమిస్తారు.




# విశాఖలో సికిల్ సెల్

- జన్యు పరీక్షల ప్రయోగశాల
- 3 నెలల్లో కార్యకలాపాలు ప్రారంభం
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ వెల్లడి

అమరావతి (చైతన్య రథం): గిరిజనుల ఆరోగ్య సంరక్షణకు విశాఖ కెజిహెచ్‌లో సెంటర్ ఆఫ్ కాంపెటెన్స్ కేంద్రాన్ని(జన్యు పరీక్షల ప్రయోగశాల) ఏర్పాటు చేసేందుకు కేంద్రం ఆమోదించినట్టు వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇందుకు కేంద్రం రూ.4 కోట్ల నిధులను కేటాయించిందని, కేంద్రంలో పనిచేసే సిబ్బంది వేతనాలకు ఏటా రూ.25 లక్షల వెచ్చించనుందని తెలిపారు. అదనంగా మరో కేంద్రాన్ని మంగళగిరి ఎయిమ్స్ లేదా గుంటూరు జిజిహెచ్‌లో ఏర్పాటుకు కేంద్రం సుముఖంగా ఉందన్నారు. కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రిత్వశాఖ, వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ కేంద్రం పనిచేస్తుందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. మరో 3 నెలల్లో కేంద్రం ద్వారా జన్యుపర నిర్ధారణ పరీక్షలు ప్రారంభమవుతాయని ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా గిరిజన తెగల్లో సికిల్ సెల్ వ్యాధి ఎక్కువగా ఉందన్నారు. మరో 25 ఏళ్లలో సికిల్ సెల్ వ్యాధిని అంతమొందించేందుకు కేంద్రం జాతీయ సికిల్ సెల్ నిర్మూలనను ప్రారంభించిందన్నారు. సికిల్ సెల్ ప్రబలంగా ఉన్న ఏపీతోపాటు మొత్తం 17 రాష్ట్రాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటవుతున్నట్టు మంత్రి వివరించారు. సికిల్ సెల్ వ్యాధి కలిగిన వారిలో రక్త సరఫరాకు ఆటంకం ఏర్పడుతోందని, సికిల్ సెల్ వ్యాధి ముప్పు అధికంగా ఉన్న వారికి ముందస్తు పరీక్షలు (స్క్రీనింగ్) చేసినట్లయితే తర్వాతి తరాలకు వ్యాధి సంక్రమించకుండా నిరోధించవచ్చన్నారు. గిరిజనుల్లో ఈ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను మంత్రి



ఆదేశించారు. సికిల్ సెల్ వ్యాధి భవిష్యత్ తరాలకు సంక్రమించకుండా నివారించేందుకు సెంటర్ ఆఫ్ కాంపెటెన్స్ కేంద్రం ప్రధానంగా దృష్టి సారిస్తోందని, అలాగే వైద్య పరిశోధనలకు ఎంతగానో ఉపయుక్తమని మంత్రి పేర్కొన్నారు. విశాఖ కెజిహెచ్‌లో ఏర్పాటైన సెంటర్ ఆఫ్ కాంపెటెన్స్ ప్రయోగశాలకు అవసరమైన పరికరాలను టెండర్ ద్వారా ఎపిఎంఎస్‌ఐడిసి కొనుగోలు చేసే ప్రక్రియ మొదలైందని మంత్రి వెల్లడించారు.

**కేంద్రం ద్వారా అందే సేవలు**

సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిగ్రస్తులకు సెంటర్ ఆఫ్ కాంపెటెన్స్(సిఓసి) జన్యు పరీక్ష ల్యాబ్‌లో ఉచితంగా వైద్య చికిత్సలు అందిస్తారు. భవిష్యత్తు తరాలకు వ్యాధి సంక్రమించకుండా ఉండేందుకు సీవోసీలో వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించడంతో పాటు కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. నవజాత శిశువుల స్క్రీనింగ్, గర్భిణిలకు ప్రసవానికి ముందు స్క్రీనింగ్ చేయడం, జన్యుపరమైన సలహాలివ్వడం, కౌన్సిలింగ్ చేయడంతోపాటు టెలికన్సల్టేషన్ సదుపాయం సైతం ఉంది. వ్యాధి నిర్ధారణకు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 5 కేంద్రాలు పనిచేస్తున్నాయి.

# అమరావతి సైంధవులపై అప్రమత్తత అవసరం!

అబద్ధం చెబితే అన్నం పుట్టదేమో కానీ ఓట్లు మాత్రం పడి తీరతాయనే ఆధర్మ సూత్రాన్ని జగన్‌రెడ్డి ముఠా బాగా తలకెక్కించు కుంది. అధికారం కోసం ఎటువంటి గడ్డి తినడానికైనా సిద్ధమైంది. తమ చావు తెలివితేటలతో జనాన్ని ఏమార్చడానికి అమరావతిపై నీతి లేని రోత మీడియా పదే, పదే విషపు రాతలు రాస్తూనే ఉంది. అమరావతిపై పదే, పదే మహా కుట్రల సిద్ధాంతాన్ని ప్రయోగిస్తు న్నారు. రాజధాని నిర్మాణం జరగకూడదని కొందరు ప్రభుద్దులు ఉద్దేశ పూర్వకంగా పనిగట్టుకొని విషప్రచారం చేస్తున్నారు. కావా లని అమరావతిపై వైసీపీ విషపురుగులు హద్దు దాటి విషప్రచారం చేస్తున్నారు. ఇటువంటి విష పురుగులు పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోవడం వల్ల వారి విష ప్రచారానికి హద్దు లేకుండా పోయింది. మొదటి నుంచి జగన్ ముఠాకి అమరావతి అంటే అసూయ, కడుపుమంటే. అందుకే అమరావతిపై వివిధ రూపాల్లో నిరంతరం విషం కక్కుతూనే ఉన్నారు. జనం ఛీకొట్టినా వారి రోత బుద్ధులు మారలేదు. జగన్‌రెడ్డి ఒక రాజకీయ పిశాచి.. అధికారం కోసం ఏమైనా చేసే ఔరంగజేబు ఆయనలో దాగి ఉన్నాడు. పర్యావరణ అనుమతులు రాకుండా కొందరు జాతీయ హరిత ట్రైబ్యునల్‌లో కేసులు వేశారు. రాజధాని నిర్మాణానికి ఎంపిక చేసిన ప్రాంతం సరైనది కాదని, పర్యావరణానికి హాని అని, వరద లొస్తే కట్టబోయే నగరం మొత్తం మునిగి పోతుందని, పంట పొలాలు తరిగిపోయి ఆహార కొరత ఏర్పడుతుందని, రాజధాని ఒక సామాజికవర్గానికే ప్రయోజనం అని, ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని ఇలా అనేక ఆరోపణలు చేశారు. అబద్ధాలు చెప్పారు.. అబాండాలు వేశారు. నిర్మాణానికి రుణం రాకుండా ఆపేందుకు ప్రపంచ బ్యాంకుకు ఆకాశ రామన్న పేరుతో ఉత్తరాలు రాశారు. కానీ జగన్ అండ్ కో ఆరోపణల్లో ఎలాంటి పసలేదని అన్ని అంశాలు పరిశీలించిన జాతీయ హరిత ట్రైబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టులు విస్పష్ట తీర్పులు ఇచ్చాయి. ప్రతి అంశాన్ని పరిశీ లించి దాఖలైన కేసులను కొట్టి వేస్తూ జస్టిస్ స్వతంత్రకుమార్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం 2017 నవంబర్ 17న 145 పేజీల సుదీర్ఘ తీర్పు వెల్లడించింది. పిటీషనర్లు వ్యక్తం చేసిన అనుమానాలన్నింటిని పరిశీలించి జాతీయ హరిత ట్రైబ్యున ల్, నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ తన తీర్పులో పాత చరిత్రను బట్టి చూసినా ఈ ప్రాంతం మునిగిపోయే అంత వరదలు ఎప్పుడు రాలేదని, 1853లో చరిత్రలో కృష్ణానదికి ఎప్పుడు రానంత భారీ వరదలు వచ్చినా రాజధాని ప్రాంతం మునిగిన దాఖలాలు లేవని తీర్పు ఇచ్చింది. ఈ ప్రాంతం వరద ముంపునకు గురయ్యే అవకా శం లేదని తోసిపుచ్చినది. వెయ్యేళ్లకొకసారి వచ్చే వరదలను దృష్టిలో ఉంచుకునే రాజధాని మాస్టర్ ప్లాన్ రూపొందించారని, అనుకోని రీతిలో వచ్చిన వరదల వల్ల ఎలాంటి ముంపు లేదని తీర్పులో వెల్లడించింది.

అయినా జగన్ ముఠా అమరావతిపై విషం కక్కడమే ఏకైక ఎజెండాగా పెట్టుకున్నారు. ఈ మధ్య కురిసిన వర్షాలకు అమరావ తి మునిగిపోయిందంటూ జగన్ రోత మీడియా, కూలి మీడియా లో కావాలని ఉద్దేశపూర్వకంగా విషం చిమ్మారు. వీళ్లేకాదు కొందరు మరుగుజ్జులు, ప్రభుత్వ ఉద్యోగులూ సర్వీసు రూల్స్‌కి విరుద్ధంగా అమరావతిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అమరావ తిలో వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా ఇష్టానుసారం సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు అంటే వారికి ప్రభుత్వం అంటే భయం లేకపోవడమేనని అర్థం అవుతుంది. మంచి ప్రభు త్వం మనల్ని ఏమీ చెయ్యదు అన్న భావన వారిలో ఉండబట్టే వారి భావ స్వాతంత్ర్యం హద్దులు దాటుతుంది. వర్షంపడి అమరావతిలో నీళ్ల గుంట కనపడితే చాలు అమరావతి మునిగిపోయింది అంటూ నీలి మీడియా, కూలి మీడియా విష ప్రచారం చేస్తున్నాయి. ఒకే ఒక్క వర్షం, అమరావతి జలమయం, అన్న హెడ్డింగ్‌తో ఇదే మన డ్రోన్ క్యాపిటల్..ఇదే మన క్వాంటం వ్యాలీ.. వెనకబడిన ప్రాంత నిధులతో నిర్మించిన నగరం..అతి పెద్ద విమానాశ్రయం కట్టే రాజ ధాని అని వెటకారంతో మరో ప్రాంత ప్రజలను విద్వేషంతో రెచ్చ గొట్టే విధంగా పోస్టులు పెడతారా? కడుపుకి తినేది అన్నమా? అశుద్ధమా? అర్థం కావడం లేదు. రాక్షసులు తప్ప మనిషి అన్న వాడు ఇటువంటి నీచ నికృష్ట పోస్టులు పెట్టరు. అమరావతిలో ఐకానిక్ టవర్స్ నిర్మాణానికి తవ్విన పునాదులలోకి అడ్డుకట్ట వేయ కపోవడం వల్ల నీరు చేరినట్లు సమాచారం. ఆ పునాదుల్లోకి చేరిన నీళ్లను ఫొటోలు తీసి ఆ నీటిని చూపించి అమరావతి మునిగి పోయిందంటూ జగన్ రెడ్డి రోత మీడియా కథనాలు రాసింది. జనం చేతిలో చావు దెబ్బతిన్న తరువాత కూడా జగన్‌లో మార్పు రావడం లేదు. ప్రతిపక్ష హోదా కూడా దక్కనంతగా ప్రజలు తిరస్కరించినా తన బుద్ధి మార్చుకోవడం లేదు.

రాజకీయ ప్రయో జనాల కోసం మీడియా వ్యవస్థను ఏర్పాటు చేసి రాష్ట్ర రాజధాని అమరావతిపై విషం కక్కడానికి ఇంగితం ఉండాలి. చేతిలో రోత పేపర్ ఉందని నిజా,నిజాలతో నిమిత్తం లేకుండా పత్రికా విలువల కు తిలోదకాలు ఇచ్చి అరాచకపు రాతలు రాయడానికి సిగ్గుపడాలి. దురుద్దేశపూర్వకంగా అవాస్తవాలతో, వక్రీకరణలతో కథనాలు రాసేందుకు సొంత మీడియాను ఒక పావుగా ఉపయోగించు కోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు పెనుప్రమాదం

రాష్ట్ర ద్రోహులు రాజధాని అమరావతిపై కుట్రతోనే పదే,పదే విషప్రచారం చేస్తున్నారు. జగన్ రోత పత్రికలో ఎక్కడో పొలాల్లోకి చేరిన నీటికి సంబంధించిన ఫొటోలు వేసి అమరావతి మునిగిందంటూ రోత రాతలు రాసి రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది. ఎక్కడైనా భారీ వర్షాలు కురిసినప్పుడు పల్లపు ప్రాంతం లో నీళ్లు నిలవడం సహజం. దానికి అమరావతి మునిగి పోయిందని, ముంపు ప్రాంతమని జగన్ రోత మీడియా, కూలి మీడియా విష ప్రచారం చేయడం సమంజసమా? చిన్నపాటి వర్షం పడితేనే హైదరాబాద్ రోడ్లు జలమయం అవుతున్నాయి.. అనేక కాలనీలు నీట మునుగుతున్నాయి.. జన జీవనం అస్తవ్యస్తం అవు తుంది. నిన్నా, మొన్నా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు, వరదలకు ఆర్థిక రాజధాని ముంబై జలమయం అయి జనజీవనం అతలాకుతలం అయింది. రైల్వే, విమాన సేవలు ఆగిపోయి ప్రజా రవాణా నిలిచి పోయింది. మరి హైదరాబాద్, ముంబై రాజధానుల పై ఎవరు కూడా ఇటువంటి రోత రాతలు రాయలేదు. విషం కక్కలేదు. దేశంలో ఎవరూ చేయని వికృత రాజకీయం చేస్తున్నది జగన్ ముఠానే. అమరావతిలో చిన్న నీళ్ల కుంట కనపడితే చాలు అమరావతి మునిగింది అంటూ జగన్ ముఠా వాళ్ల నోళ్ల ద్వారా మల విసర్జన చేస్తున్నారు. గాలి కబుర్లు, అభాండాలనే నిజాలు గా చూపడం, ఇష్టానుసారం విషపు రాతలు రాస్తున్నారు. కూటమి ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే అజెండాగా జగన్ మీడియా పనిచేస్తున్నది. ఇటువంటి అసత్య ప్రచారానికి మీడి యా పాల్పడటం మంచి పద్ధతి కాదు. ఇటువంటి దుష్ట సంప్ర దాయాలు, అబద్ధాలు అనర్ధదాయకంగా పరిణమించాయి ఆంధ్రప్రదేశ్‌కి అధికారమే ఏకైక లక్ష్యంగా రాష్ట్ర ప్రయోజనాలు పణంగా పెట్టడానికి ఎంతటి ఘాతుకానికైనా తెగపడటం దారు ణం. వెనకబడిన ప్రాంత నిధులతో నిర్మిస్తున్న నగరం అంటూ ఆ ప్రాంత ప్రజలను రెచ్చగొట్టే విధంగా విద్వేష పోస్టులు పెట్టిన వారిపై కేసులు పెట్టాలి. మీడియా ముసుగులో అమరావతిపై ఉద్దేశపూర్వకంగా విషప్రచారం చేస్తున్న వైసీపీ ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా కటకటాల్లోకి నెట్టాలి. విద్వేష విషాన్ని విరజిమ్మే క్రూర మృగాలను పట్టి బోనులో పెట్టకపోతే అమరావతిపై ఇంకా బరితెగించి వ్యవహరిస్తారు. అయిదు కోట్ల ఆంధ్రుల భవిత కోసం అమరావతి. ఆంధ్రప్రదేశ్ ఆయువు అమరావతే, ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా ఉజ్వలమైన, సమ్మిళితమైన, అధునాతనమైన నగరం రాజధాని ఉడాలన్న ప్రణాళికతో చేపట్టిన అమరావతి భారతదేశ ముఖద్వారం కానుంది. ఏది ఏమైనా అమరావతి సైంధవులు పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి.

- నీరుకొండ ప్రసాద్

# మంత్రి ఫరూక్‌తో అజీజ్ భేటీ



- వక్ఫ్ బోర్డ్, ముస్లిం సంక్షేమంపై చర్చ
- స్కిల్ డెవలప్‌మెట్ సెంటర్‌ల ఏర్పాటుపై విస్తృత చర్చ.

తాడేపల్లి(చైతన్యరథం): మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్‌ను బుధవారం వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తాడేపల్లిలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురూ వక్ఫ్ బోర్డ్ అభివృద్ధి, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, ముస్లింలకు సంక్షేమ కార్యక్రమాలపై సవివరంగా చర్చించారు. వక్ఫ్ ఆస్తులు ముస్లింల సమాజభవిష్యత్తుకు మూల స్తంభాలని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజ ప్రయోజనానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముస్లిం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటు ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మహిళలకు వృత్తి ఆధారిత శిక్షణ ఇవ్వడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ముస్లిం విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, నూతన విద్య పథకాన్ని తీసుకువచ్చి వారిలో సమర్థతను పెంచాలని సూచించారు. అన్నింటికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఫరూక్ వక్ఫ్ బోర్డ్ అభివృద్ధి కోసం, ముస్లింల సంక్షేమం కోసం అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు. వక్ఫ్ బోర్డ్ భవిష్య త్తు, మైనారిటీలకు విద్యా ఉపాధి రంగాల్లో అవకాశాలు సృష్టించే దిశగా ముందుకు సాగుదామని భరోసా కల్పించారు.

# అంబటి బాగోతం బయటపెడతాం

- దోచుకున్న డబ్బు మొత్తం కక్కిస్తాం
- అవినీతి చేసి నీతి సూత్రాలు వల్లిస్తారా
- రాజధానిపై దుష్ప్రచారం సిగ్గుచేటు
- గుంటూరు ఛానల్‌కు ఒక్కపైసా పనిచేశారా?
- ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల, తెనాలి శ్రావణ్‌కుమార్





గుంటూరు(చైతన్యరథం): రాజధాని మునిగిపోయిందంటూ వైసీపీ నేత అంబటి రాంబాబు, వైసీపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారంపై టీడీపీ ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, తెనాలి శ్రావణ్‌కుమార్ ధ్వజమెత్తారు. వైసీపీ పార్టీ రాజధాని నేతలు అమరావతి రాజధాని వరదతో మునిగిపోయాయి అని గగ్గోలు పెడుతున్నారు.. నీటిని ఎలా కొలుస్తారో తెలియని అంబటి రాంబాబుకు రాజధాని వరదలతో మునిగిపోయిందని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. వైసీపీ పీకల లోతు అవినీతిలో మునిగిపోయారు.. అందువల్లే అమరావతి పై బురద చల్లడమే ధ్యేయంగా పని చేస్తున్నారు.. జగన్‌రెడ్డి, అంబటి సోదరులకు 2024లో ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారలేదని ధ్వజమెత్తారు. అంబటి సోదరులు గుంటూరు ఛానల్ పై ఇప్పుడు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు.. వారు అధికారం లో ఉన్నప్పుడు గుంటూరు ఛానల్‌కి ఒక్క పైసా పనిచేశారా అని ప్రశ్నించారు. అమరావతి కొండవీటి వాగు నీళ్లు పొన్నూరు నియోజకవర్గంలోకి వాడారని అంటున్న అంబటి సోదరులకు తెలియని విషయాలు చాలా ఉన్నాయి. కొండవీటి వాగు నుంచి లిఫ్ట్ ఇరిగేష న్ ద్వారా కృష్ణా నదికి పంపిన సంగతి చూడలేదేమో అని ఎద్దేవా చేశారు. అంబటి సోదరులు ఈ మధ్యన ఎమ్ అనే అక్షరం తెగ మాట్లాడుతున్నారు. ఎం అంటే వారి పేటెంట్ దేనికంటే మర్డర్లు, మనిలు, మోసాలు చేయడం అంబటి సోదరులకు అల వాటు. నంబూరు గ్రామం వరదలతో మునిగిపోయిందని గగ్గోలు పెడుతు న్నారు..అందుకు కారణం గ్రామంలో మీ మాజీ వైసీపీ ఎమ్మెల్యే రోశయ్య వేసిన వెంచర్ మూలంగా మునిగిపోయింది. వందలాది మంది వినియోగదారుల మోసం చేసి అపార్ట్‌మెంట్స్ కట్టి అమ్ముకుంటున్న సంగతి తెలియదా అని ప్రశ్నించారు. రాజకీయాల కోసం మేము బతకడం లేదు.. ప్రజా సేవకు మాత్రమే రాజకీయా లు చేస్తున్నామని తెలిపారు. తెనాలి శ్రావణ్‌కుమార్ ఎస్సీ ఎమ్మెల్యే పైనే అట్రాసిటీ కేసు పెట్టిన ఘనత వైసీపీ అధినేతకే దక్కింది. రాబోయే రోజుల్లో అంబటి సోదరులు, వైకాపా నాయకులు దోచు కున్న డబ్బులు మొత్తం బయటకు లాగుతామని హెచ్చరించారు. టీడీపీ పార్టీపై బురదజల్లడమే ధ్యేయంగా పనిచేస్తున్న మీరు కూడా నీతి మాటలు చెబుతున్నారా? అని మండిపడ్డారు. అంబటి సోదరులపై రాబోయేరోజుల్లో సాక్షాధారాలతో వారి బాగో తాలు సీరియల్‌గా బయటపెడతానని హెచ్చరించారు.

# నా ఆస్తిని లాక్కున్నారు!

- చిలకలూరిపేటలో స్థల వివాదంపై బాధితుడి ఆవేదన
- మాజీ మంత్రి విడదల రజిని మామపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- కౌలు పేరుతో మోసం.. బంధువులే భూకబ్జా చేశారని ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్న నేతలు



మంగళగిరి (చైతన్య రథం): అధికార బలంతో తన ఆస్తిని లాక్కుని తన కుటుంబానికి అన్యాయం చేశారంటూ పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణవాసి బూరుగపల్లి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణలో నేతలకు అర్జీ సమర్పించి న్యాయం చేయాలని కోరాడు. చిలకలూరిపేట పట్టణ పరిధిలోని 15వ బ్లాకులో 578.66 గజాల స్థలాన్ని 2012లో తాను కొనుగోలు చేసిన భూమిని.. 2014లో బైరా శేషయ్య, మెట్టు శేషగిరిబాబు, గట్టా పూర్ణచంద్రరావుల వద్ద తనఖా పెట్టి అప్పు తీసుకున్నట్టు అర్జీలో వివరించారు. అప్పు చెల్లిస్తున్నపుడు అధిక వడ్డీ అడిగారని, ఆ వివాదం మాజీ మంత్రి విడదల రజిని మామ విడదల లక్ష్మీనారాయణ, గ్రంధి ఆంజనేయులు, తోట బ్రహ్మస్వాముల వద్దకు వెళ్లిందన్నారు. అధికార బలంతో తోట వెంకటరత్నం నాయుడి పేరిట 2016లో బలవంతంగా జనరల్ పవర్ అఫ్ అటార్నీ రాయించారని, దీనికి సంబంధించి తనకు ఎటువంటి చెల్లింపూ జరగలేదని పేర్కొన్నాడు. పైగా పూర్ణచంద్రరావుకు ఇవ్వాలని చెప్పి తనవద్ద రూ.8 లక్షలు తీసుకున్నారని, ఇప్పటి వరకు తన ఆస్తి హక్కులు తిరిగి దక్కలేదని ఆందోళన వ్యక్తం చేశాడు. తనకు అన్యాయం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఏపీ గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ కిడారి శ్రావణ్, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావులకు అర్జీ సమర్పించాడు.

కృష్ణా జిల్లా గూడూరు మండలం లేళ్లగరువుకు చెందిన పుప్పాల వెంకటేశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇస్తూ.. వడ్లమన్నాడు పంచాయతీలో 34 సెంట్ల భూమిని బంధువులైన పుప్పాల నాగభూషణం, కుమారుడు హరికిరణ్‌లకు కౌలుకు ఇచ్చామన్నాడు. అధికారులతో కుమ్మక్కై భూమిని ఆన్‌లైన్‌లో ఇతరుల పేరిట మార్చి మాస పద్మావతి పేరుతో విక్రయించారని ఆందోళన వ్యక్తం చేశాడు. సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు లేవని.. భూమోసానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోని సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించాడు. చిత్తూరు జిల్లా సదుం మండలం బూరగమందాకు చెందిన ఎం ఈశ్వరయ్య గ్రీవెన్స్‌లో ఫిర్యాదునిస్తూ.. వైసీపీ బూత్ ఏజెంట్‌గా పనిచేసిన నాగరాజు భూకబ్జాకు పాల్పడ్డాడని, సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకుండా తమనే అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. తగు చర్యలు తీసుకోవాలని అర్జీలో కోరాడు. తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం నెలటూరు గ్రామానికి చెందిన ఈదర సావిత్రి గ్రీవెన్స్‌లో అర్జీ నిస్తూ.. 'తాళ్ళూరి శ్రీనివాస్ చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి నా సంరక్షణలో జీవిస్తున్నాడు. నెలటూరులో అతనికి 110చ.గ. ఆస్తి ఉంది. తమ ఇంటి సమీపంలోనే ఉంటున్న తాళ్ళూరి రమేష్, సమంతలు.. ఆ ఆస్తిని వాళ్లకు అమ్మాలని వేధిస్తున్నారు. లేకుంటే తన మనవడిని చంపేస్తామని బెదిరిస్తున్నారు. ప్రాణభయంతో ఇల్లు వదిలి.. చాగల్లులో నివాసం ఉంటున్నాం. వారిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలి' అని అర్జీలో కోరారు. వివిధ సమస్యలపై పరిష్కారం కోరుతూ తమకు అందిన అర్జీలను పరిశీలించి.. సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని ఏపీ గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ కిడారి శ్రావణ్, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావులు ఫిర్యాదుదారులకు హామీనిచ్చారు.





## పై వంతెన నిర్మాణానికి నిర్వాసితులు సహకరించాలి



● ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వాసితులకు పట్టాలు, పరిహారం ఇవ్వకుండా అడ్డుపడ్డారని, కూటమి ప్రభుత్వంలో వంతెన నిర్మాణానికి నిర్వాసితులు సహకారం అందించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. కాశీబుగ్గ రైల్వే గేటుపై వంతెన నిర్మాణంలో భాగంగా నష్టపోయిన నిర్వాసితులకు పలాస తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "గత ప్రభుత్వంలో వంతెన నిర్మాణ గుత్తేదారులకు బిల్లులు చెల్లించలేదు. నిర్వాసితులకు పరిహారం, పట్టాలు అందజేయలేదు. వంతెన నిర్మాణంలో వైకాపా నాయకులు తామే చేశామంటూ గొప్పలు చెప్పుకొంటున్నారు. వైసీపీ హయాంలోనే పనులు పూర్తి చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక గుత్తేదారులకు బిల్లులు, నిర్వాసితులకు పరిహారం, ఇళ్ల పట్టాలు ఎందుకు ఇవ్వాల్సి వస్తుంది? పట్టాలు, పరిహారం అందించనందున పైవంతెన నిర్మాణానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు నిర్వాసితులంతా సహకరించాలి" అని కోరారు.

## మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సభ్యులు కృషి చేయాలి

● పాతపట్నం నూతన వ్యవసాయ మార్కెట్ పాలకమండలి సభ్యులకు సూచించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం (చైతన్యరథం): నూతన వ్యవసాయ మార్కెట్ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే ఎంజీఆర్ పాల్గొన్నారు. నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చిన్నింటి గౌరమ్మ, వైస్ చైర్మన్‌గా మద్దు రామారావు, పాలకమండలి సభ్యుల చేత ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు. అనంతరం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ... నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం కృషి చేయాలని రైతులు పండించిన చింత, వేరుశనగ, వక్క, మిర్చి పంటలకు స్థానికంగానే మార్కెటింగ్ సౌలభ్యం కల్పించి మార్కెట్ యార్డ్‌ని అభివృద్ధి చేందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

● పార్వతీపురంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శంకుస్థాపన



పార్వతిపురం (చైతన్యరథం): పట్టణంలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. బైపాస్ రోడ్‌లో సాయిబాబా గుడి వద్ద సి సి కాలువ నిర్మాణానికి ఎమ్మెల్యే బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డులలోను మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పురపాలక సంఘంలో అన్ని వార్డుల్లోనూ మౌలిక సౌకర్యాలను కల్పిస్తామని అన్నారు. ప్రజల విన్నవిస్తున్న సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధికి బాటలు వేస్తూ, సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. షిరిడి సాయిబాబా మందిరంలోకి ఇటీవల వర్షం నీరు చేరిందని, ఈ విషయాన్ని తనకు తెలియడంతో వెంటనే ఈ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. వర్షపు నీరు వరహాల గడ్డలోకి వెళ్లే విధంగా కాలువ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలో నిల్వ ఉన్న వర్షపు నీరు బయటకు పోయేందుకు తగు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. అనంతరం సాయిబాబా ఆలయాన్ని సందర్శించి సాయిబాబాను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్స్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరంతరం రైతులకు అందుబాటులో ఉండండి : తోయక



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, గరుగుబిల్లి మండలంలో బుధవారం నాడు గరుగుబిల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో పిఏసిఎస్ అధికారులు చైర్మన్, డైరెక్టర్‌లతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి రైతులకు ప్రభుత్వానికి వారధిగా వ్యవసాయ పరపతి సంఘం పనిచేయాలని కోరారు. అలాగే సీజనల్ వారిగా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులుతో పాటు ప్రధానంగా పెట్టుబడి రుణాలు అందించి ఆదుకోవాలని సూచించారు. గరుగుబిల్లి పిఏసిఎస్ చైర్ పర్సన్‌గా పెద్దింటి పూర్ణచంద్రరావు, డైరెక్టర్లుగా బంకపల్లి రామారావు, కలమటి అరుణ్ కుమార్ ప్రమాణం చేశారు. ఎమ్మెల్యే చైర్ పర్సన్, డైరెక్టర్స్‌కి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువ కప్పి సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్, కొప్పల వెలమ రాష్ట్ర డైరెక్టర్ అక్కేన మధుసూదన రావు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు మరడన తవిటినాయుడు, మర్రాపు పురుషోత్తం నాయుడు, రాష్ట్ర డైరెక్టర్ గొట్టాపు వెంకట్ నాయుడు, నాయకులు ద్వారపురెడ్డి సత్యనారాయణ, అంబటి రాంబాబు, నారాయణస్వామి నాయుడు, జనసేన నాయకులు శివ నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారికి పీఎం రిలీఫ్ ఫండ్ : ఎంపీ పెమ్మసాని






అమరావతి (చైతన్యరథం): తలసేమియా మెజర్ వ్యాధితో బాధపడుతున్న గుంటూరు నియోజకవర్గానికి చెందిన చిన్నారి చికిత్స కోసం ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ.3,00,000/- (మూడు లక్షల రూపాయలు) ఆర్థిక సాయం మంజూరు చేయించగలిగినందుకు ఆనందంగా ఉంది. సహకరించిన ప్రధానమంత్రి మోదీకి కార్యాలయ సిబ్బందికి ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మేరకు ప్రధాని కార్యాలయం నుంచి అధికారిక ఆమోద పత్రం విడుదలైంది. బెంగళూరులోని భగవాన్ మహవీర్ జైన్ ఆసుపత్రిలో రోగి చికిత్స ఖర్చులలో కొంత భాగాన్ని తీర్చేందుకు ఈ ఆర్థిక సాయం వినియోగించబడనుంది. ప్రధాని మానవతా దృక్పథంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి ఇది గొప్ప ఊరట కలిగిస్తుందని, చిన్నారి ఆరోగ్యంగా కోలుకోవడానికి ఈ సహాయం ఎంతో తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ ప్రధాని నరేంద్ర మోదీకి ఈ ఆర్థిక సాయం మంజూరు చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## రోడ్ల మరమ్మత్తులు చేపట్టండి : ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సూచన



వేమూరు (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్లపై కనీసం తట్టడు మట్టి కూడా వేయలేదని, దీంతో వాహనదారులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కూటమి పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మరమ్మత్తులు చేపట్టిందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. బుధవారం గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఆర్అండ్ బీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని రోడ్లు, పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ప్రారంభమైన పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. టెండర్ దశలో ఉన్న పనులకు సంబంధించి టెండర్లను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని పనులు వేగవంతంగా చేపట్టాలన్నారు. రోడ్లపై చిన్న గుంతలు సైతం లేకుండా చూడాలన్నారు. వేమూరు నియోజకవర్గం ప్రధాన పనులను గుర్తించాలని వాటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన నిధులను సాధిస్తానని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. ఈ సమావేశంలో వేమూరు నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం 38వ డివిజన్ కృష్ణానగర్, నల్లచెరువులోని అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌లను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి.హెచ్.సీకి ప్రతిరోజు ఎంతమంది రోగులు వస్తున్నారు, వారికి అందిస్తున్న వైద్య సేవల పరిస్థితి ఏంటి, ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయన్న అంశాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి, వైద్యులను అడిగి సమగ్రంగా తెలుసుకున్నారు. హెల్త్ సెంటర్‌లో మందుల సరఫరా, శానిటేషన్ పరిస్థితులు, వైద్య పరికరాల లభ్యత వంటి అంశాలను ఎమ్మెల్యే ప్రత్యక్షంగా పరిశీలించారు. రోగులకు అవసరమైన కొన్ని మందులు లేవన్న సమాచారం రావడంతో వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని సంప్రదించి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. మలేరియా దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి వారు నిర్వహించిన కార్యక్రమాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, దోమల నివారణ కోసం వాడే ఆయిల్ బాల్స్ అందుబాటులో లేవని గమనించి మున్సిపల్ శాఖతో సమన్వయం చేసుకొని తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగులు ప్రజల కోసం తమ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించాలని, అలసత్వం కనబరిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు. పి.హెచ్.సీ.లకు వచ్చిన ప్రజలు, రోగులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గర్భిణీలు, బాలింతలు, శిశువులకు అవసరమైన అన్ని రకాల వ్యాక్సిన్లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా, అన్ని రకాల రోగ నిర్ధారణ పరీక్షలకు ల్యాబ్ సౌకర్యాలు కల్పించబడినందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం మా ప్రాధాన్యం.నా నియోజకవర్గంలో నిర్లక్ష్యానికి తావు ఉండదు" అని గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

# పూటకో కట్టుకథ.. రోజుకో తప్పుడు కథనం... ఇదే జగన్ దినచర్య : ప్రత్తిపాటి

- మర్చిపోలేని విధంగా బుద్ధిచెప్పినా.. జగన్‌లోని దుష్ప్రచార.. పరనింద స్వభావం పోలేదు
- గత ఎన్నికల్లో ప్రజలు జగన్‌ను... వైసీపీని వార్నింగ్ బెల్‌తో హెచ్చరించారు



చిలకలూరిపేట (చైతన్యరథం): “కూటమిప్రభుత్వ రాకడ.. చంద్రబాబు పాలనా నిలకడతో జగన్.. వైసీపీనేతలు నిత్యక్షోభతో అల్లాడిపోతున్నారు. తమలోని అక్కసు... అసూయ... అహంకారాన్ని బహిరంగపరిచే క్రమంలో ప్రభుత్వాన్ని.. చంద్రబాబుని ఎలా బదనాం చేయాలన్న ఆలోచనలతో తమలో తామే రగిలిపోతున్నారు. ఆ క్రమంలోనే పూటకో కట్టుకథ... రోజుకో తప్పుడు కథనంతో తమ అనుబంధ మరియు అవినీతి మీడియాలో విషప్రచారం చేయిస్తున్నారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ అరాచకపాలనతో విసిగివేసారిన ప్రజలు గత ఎన్నికల్లో చావుదెబ్బకొట్టినా జగన్ అతని అనుమాయుల్లో మార్పురాలేదు. వారి ఆలోచనా విధానం చూస్తుంటే ఇక ఎప్పటికీ రాదనే అనుకోవాలి. గత ఎన్నికల్లో ప్రజలు ఒక వార్నింగ్ బెల్‌తో హెచ్చరించారు.. అయినా పంథా మార్చుకోకుంటే వైసీపీకి.. జగన్‌కు శాశ్వతంగా డెత్ బెల్ మోగిస్తారు. చింతచచ్చినా పులుపు చావదన్నట్టు.. ప్రజలు మర్చిపోలేని పరాభవంతో బుద్ధిచెప్పినా.. పరనింద, దుష్ప్రచారం చేసే బుద్ధిమాత్రం జగన్ నుంచి పోలేదు.

**అమరావతి నిర్మాణ పురోగతిని జగన్ భరించలేకపోతున్నాడు**

అసత్యాలు.. అబద్ధాల్లో నుంచి పుట్టిన వైసీపీ నుంచి నిజాలు వస్తాయనుకోవడం అత్యాశే అవుతుంది. కూటమిప్రభుత్వంలో చంద్రబాబు మార్గనిర్దేశకత్వంలో మరలా అమరావతి పనులు ఊపందుకోవడం.. రాజధానిలో రేయింబవళ్లు విరామం లేకుండా నిర్మాణపనులు కొనసాగడాన్ని జగన్.. ఆయన అనుబంధ.. అవినీతి మీడియా భరించలేకపోతోంది. ప్రజలు సంతోషంగా ఉండటాన్నే భరించలేని జగన్.. పదికాలాలపాటు నిలిచే రాజధాని నిర్మాణమవడాన్ని హర్షిస్తాడా? అందుకే నిత్యం కళ్లలో నిప్పులు పోసుకుంటూ.. తన పేటీఎమ్ బ్యాచ్ తో సోషల్ మీడియాలో.. తన అవినీతి నాయకులతో అవినీతిమీడియాలో అమరావతిపై విషప్రచారం ప్రారంభించాడు. దేశంలో ఎక్కడ నీరు నిలబడినా.. అది అమరావతిలోనే అన్నట్టు.. ఎక్కడ వరద వచ్చినా అది విజయవాడ చుట్టుపక్కలే వచ్చినట్టు.. కట్టుకథలు అల్లుతున్నాడు. మొన్నటికి మొన్న పులివెందులలో టీడీపీ రిగ్గింగ్ చేసిందంటూ, ఎక్కడో పశ్చిమ బెంగాల్‌లో జరిగిన పోలింగ్ వీడియోతో దుష్ప్రచారం చేశారు.

**సెట్లు ...సెట్టింగ్‌లు వేసుకునే వారికి నిజమైన అభివృద్ధి మింగుడుపడదు**

జగన్ ఎంతగా కొట్టుకులాడి... చేతిలో అవినీతిపత్రిక.. టీవీ ఉన్నాయని బరితెగించి పరనిందలతో దుష్ప్రచారానికి పాల్పడితే మరోసారి ప్రజాగ్రహం చవిచూడక తప్పదు. గుడికి వెళ్లలేక ఇంట్లో వేంకటేశ్వరస్వామి గుడి సెట్టు... ప్రాజెక్టులు కట్టలేక హంద్రీనీవా కాలువలో నీళ్ల సెట్టింగులు వేసిన వారికి ప్రజలు మెచ్చే అభివృద్ధి ఎప్పటికీ మింగుడుపడదు. అమరావతి మునిగిందని, పోలవరం పనుల్లో నాణ్యతలేదని.. రాజధాని నిర్మాణంలో అవినీతని.. హామీలు అమలుకాలేదని.. మహిళలకు బస్సులు లేవని.. పనిగట్టుకొని చేసే నిరాధార ఆరోపణలు, విద్వేషంతో కూడిన విషప్రచారం ఎప్పటికైనా తనకే ప్రమాదమని జగన్ గ్రహిస్తే మంచిది.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో సూచించారు.

# విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించండి : ఎమ్మెల్యే నసీర్

- నాలుగు ప్రాంతాల్లో విద్యుత్ సమస్య తీవ్రం
- 40 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఫేజ్-1 ను ఫేజ్-3కి మార్చాలి
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటిని కోరిన ఎమ్మెల్యే



గుంటూరు తూర్పు (చైతన్యరథం): నియోజకవర్గంలో ప్రతి సమస్యకూ శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే నసీర్ తీవ్ర కృషి చేస్తున్నారు. దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలను వేధిస్తోన్న మురుగు, విద్యుత్ వంటి సమస్యల పరిష్కారానికి ముందడుగు వేశారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే నసీర్ బుధవారం వెలగపూడి సచివాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ప్రత్యేకంగా కలిశారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల గురించి వినతిపత్రం అందజేశారు. స్థానిక పొత్తూరివారితోట, మణిపురం బ్రిడ్జి వద్ద, రాజీవ్ గృహకల్ప, శారదా కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. 40 ఏళ్ల క్రితం ఆర్ డీఎస్ఎస్ పథకం కింద ఫేజ్-1 విద్యుత్ లైన్లు నిర్మించారని, ప్రస్తుతం ఇవన్నీ శిథిలావస్థకు చేరాయని తెలిపారు. అప్పటికీ ఇప్పటికీ జనాభా పెరగడంతో విద్యుత్ వినియోగం పెరిగిందని చెప్పారు. ఈ కారణంగా తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ పొత్తూరివారితోట, మణిపురం బ్రిడ్జి వద్ద, రాజీవ్ గృహకల్ప, శారదా కాలనీ ప్రాంతాల్లో ఫేజ్-3 నూతన సబ్ స్టేషన్లు నిర్మించాలని కోరారు. తద్వారా విద్యుత్ అంతరాన్ని నివారించవచ్చని మంత్రి గొట్టిపాటి రవి దృష్టికి తీసుకొచ్చారు.

# రైతన్నల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం కృషి

- నందిగామలో ఎరువుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): రైతుల యోగక్షేమం కోసం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ (డీసీఎంఎస్) ఆధ్వర్యంలో నందిగామలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులు, రైతు నేతలు, స్థానిక నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... “రైతన్న బాగుంటేనే సమాజం బాగుంటుంది. పట్టెడన్నం పెట్టే రైతన్న శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం. రైతుల సంక్షేమం కోసం ఆధునిక, సేంద్రియ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోంది,” అని అన్నారు. ఈ ఎరువుల విక్రయ కేంద్రం రైతులకు నాణ్యమైన ఎరువులను సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకొచ్చి, వారి ఉత్పాదకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ... “ఈ విక్రయ కేంద్రం ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, సరైన ధరలకు అందేలా చర్యలు తీసుకుంటాం. రైతులకు సాంకేతిక సలహాలు, నీటి మరియు నేల పరీక్షలను ఉచితంగా అందించడం ద్వారా సమతుల వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తాం,” అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రైతులకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తూ, సూక్ష్మసేద్యం, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక సాగు పద్ధతులను ప్రోత్సహిస్తోందని సౌమ్య వివరించారు. “మునుపటి ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసింది. కానీ, కూటమి ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలుస్తూ, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తోంది,” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ఎరువుల విక్రయ కేంద్రం ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులతో పాటు, సాంకేతిక సహాయం, శిక్షణ కార్యక్రమాలు అందించడం ద్వారా నందిగామ ప్రాంతంలో వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ఈ కేంద్రం దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం రైతులకు కొత్త ఆశలను రేకెత్తించింది, మరియు కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చేస్తున్న కృషిని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రైతన్నలు, స్థానిక రైతులు, రైతు నేతలు, కూటమి నాయకులు, సహకార సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని, ఈ కేంద్రం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.

# పోలవరం ప్రాజెక్టు వద్ద పెరిగిన నీటిమట్టం

పోలవరం (చైతన్యరథం): ఏలూరు జిల్లా పోలవరం మండలం పోలవరం ప్రాజెక్టు వద్ద బుధవారం మధ్యాహ్నానికి నీటిమట్టం 32 మీటర్లు పెరిగింది. 48 గేట్ల ద్వారా 8.30 లక్షల క్యూసెక్కులు వెళ్తుంది. నదీ పరివాహక ప్రాంతాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు ఉపనదులు పొంగిపొర్లుతున్నాయి. ఎగువ భాగం నుంచి వస్తున్న నీరంతా ప్రాజెక్ట్ స్పిల్వే ద్వారా తిరిగి గోదావరిలోకి వెళుతుంది. పోలవరం వద్ద స్వార్థ నీటిమట్టం పెరగడంతో కడమ్మ ఔట్ఫాల్ సల్యూస్ తలుపులు నీట మునిగాయి. దాంతో కొండవాగుల ప్రవాహానికి అడ్డు కట్ట పడటంతో పొలాలు నీట మునుగుతున్నాయి.



# దివ్యాంగుల పింఛన్‌పై వైసీపీ బురద చల్లుతోంది

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో దివ్యాంగుల పింఛన్‌పై వైసీపీ బురద చల్లుతోందని విభిన్న ప్రతిభావంతుల సంస్థ చైర్మన్ నారాయణ స్వామి అన్నారు. బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సదరం పత్రం ఉన్నా గత ప్రభుత్వంలో పింఛన్ అందలేదని ఆరోపించారు. అనేక మంది అనర్హులు పింఛన్ పొందుతున్నారని, వారిని తొలగించాలని సదరం పత్రాల పరిశీలన చేస్తున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పింఛన్ పెంచామన్నారు. వైసీపీ చేస్తున్న కల్లబొల్లి ఆరోపణలను ప్రజలు నమ్మరన్నారు. వికలాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# పేదల ఆరోగ్య సంరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- గుడివాడ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): పేదలకు కనీస ఆరోగ్య సేవలు అందించకుండా ఆరోగ్య శ్రీ పథకాన్ని తుంగలో తొక్కిన ప్రభుత్వం వైకాపా అయితే... పేదల ఆరోగ్యం మెరుగు పరచడానికి నిరంతరం శ్రమిస్తున్నది కూటమి ప్రభుత్వం అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో లబ్దిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 37 మందికి రూ.20,42,048 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే రాము బాధిత కుటుంబాలకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలోని పేద వర్గాల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. గుడివాడ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి కుమార్, నందివాడ మండలం టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడివాడ నియోజకవర్గం పలు గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తుల సంరక్షణకు చర్యలు



నెల్లూరు, (చైతన్యరథం): రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి నశ్యం మొహమ్మద్ ఫరూక్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తాడేపల్లిలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరూ వక్ఫ్ బోర్డ్ అభివృద్ధి, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, ముస్లిం లకు సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. వక్ఫ్ ఆస్తులు ముస్లింల సమాజ భవిష్యత్తుకు

## మంత్రి ఫరూక్‌తో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ భేటీ

మూలస్తంభాలని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజ ప్రయోజనానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముస్లిం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటు ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మహిళలకు వృత్తి ఆధారిత శిక్షణ ఇవ్వడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అబ్దుల్ అజీజ్ తెలిపారు. ముస్లిం విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, నూతన విద్య పథకాన్ని తీసుకువచ్చి వారిలో సమర్థతను పెంచాలని సూచించారు. అన్నిటికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఫరూక్ వక్ఫ్ బోర్డ్ అభివృద్ధి కోసం, ముస్లింల సంక్షేమం కోసం అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు. వక్ఫ్ బోర్డ్ భవిష్యత్తు, మైనారిటీలకు విద్యా ఉపాధి రంగాల్లో అవకాశాలు సృష్టించే దిశగా ముందుకు సాగుదామని భరోసా కల్పించారు.

# రూ. వందల కోట్ల ఆస్తుల పరిరక్షణకు కోటంరెడ్డి కంకణం

నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని, 30వ డివిజన్‌లో 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పోలీస్ కాలనీ పార్క్ ప్రహరీని టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వ రిజర్వు, పార్కు స్థలాలు అన్యాక్రాంతం కాకుండా మంత్రి నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చొరవతో ప్రహరీ గోడలు నిర్మించి, వందల కోట్లు విలువచేసే ప్రజల ఆస్థిని కాపాడటం శు భపరిణామమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏడాదిలోనే 30వ డివిజన్ లో 6 కోట్ల 53 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి మీ ఆశీస్సులు



ఉండాలన్నారు. అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్రమంత్రి నారా లోకేష్, రాష్ట్రమంత్రి పొంగూరు నారాయణకు నెల్లూరు రూరల్ ప్రజలపక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. క్లస్టర్ ఇంచార్జి మన్నేపల్లి రఘు, కో క్లస్టర్ ఇంచార్జ్ పల్నాటి మస్తాన్ నాయుడు, 30వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు అత్తివరపు యానాదయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు పఠాన్ ఆషిక్ అలీ ఖాన్, దొమ్మరాజు ఓబుల్ రాజు, మన్నెమాల శ్రీనివాసుల రెడ్డి, తురక సూరి బాబు, కొప్పాల విగ్నేశ్వరావు, తురక ఆనందరావు, బంకాపూరి రాజేష్, బంగారు రవణయ్య, షేక్ ఖాజా, రామిశెట్టి నాగేశ్వరావు, హఫీజ్, హుస్సేన్, అట్ల విజయ్ రెడ్డి, కొండూరు మహేష్, రాకేష్, రాముడు, లక్ష్మణ్, ఢిల్లీ బాబు, అయ్యప్ప, నక్క మనోహర్, షాహుల్, పెంచల్ ప్రసాద్, దుర్గ ప్రసాద్, సిద్దాని విక్రమ్, పఠాన్ ఖాదర్ ఖాన్, నజీర్ బాషా, జిలాని, అహ్మద్, ఖాదర్ బాషా, కామేశ్వరావు, పెంచలయ్య, శేషయ్య, తురక కృష్ణ, నవీన్ రెడ్డి, ఓరుపల్లి శ్రీనివాసుల రెడ్డి, వంశీ, ప్రశాంత్ రెడ్డి, గోపాల కృష్ణయ్య, పద్మయ్య, పద్మనాభ రెడ్డి, నరసింహ రాజు, మస్తాన్ బాషా, అల్లా బక్షు, సయ్యద్ రియాజ్, ఎమ్. రావణయ్య, కే.వీ. రావణయ్య, గడిపర్తి ప్రసాద్, గంగాధర్, అంకబాబు, సురేష్, నాని, భరత్, రాహుల్, రుక్మిణి, జనసేన నాయకులు కరీం, కృష్ణవేణి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# రైతుల బాగుకోరే ప్రభుత్వం మాది

## ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్ధనరావు

ఒంగోలు, (చైతన్యరథం): అన్నదాతల బాగు కోరుకునే ప్రభుత్వం తమదని, రైతుల పక్షపాతి సీఎం చంద్రబాబు అని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు స్పష్టంచేశారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ మొదట విడత నిధులు జమ సందర్భంగా సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఒంగోలు శాసనసభ్యుడు జనార్దన్ రావు ఆధ్వర్యంలో రైతులు 250 పైగా ట్రాక్టర్లతో భారీ ర్యాలీ చేపట్టారు. ఒంగోలు నగర పరిధిలోని కొప్పోలు నుంచి కొత్తపట్నం వరకు పది కిలో మీటర్ల మేర సాగిన ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో రైతులు, రైతు కూలీలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కొత్తపట్నం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రైతు పచ్చగా ఉంటేనే దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనేది సీఎం చంద్రబాబు ప్రగాఢ విశ్వాసమన్నారు. సమాజానికి అన్నం పెట్టే రైతన్న పెట్టుబడి కోసం ఎవ్వరినీ చేయి చాపకూడదనే అన్నదాత సుఖీభవ పథకానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగా ఏడాదికి రైతుకు రూ.20 వేల ఆర్థిక సాయాన్నిఅందజేసేలా చర్యలు తీసుకున్నారన్నారు. తొలి విడతగా రూ.7 వేలను రైతుల ఖాతాల జమ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.5 వేలు, కేంద్రం వాటా రూ.2 వేలు అని తెలిపారు. 46,85,838 మంది రైతులకు వారి ఖాతాల్లో మొదటి విడతగా 2,342. 92 కోట్లు జమచేశామన్నారు. రెండో విడతగా రూ.7 వేలు, మూడో విడతగా రూ.4 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులకు నాణ్యమైన విద్యుత్‌తో పాటు విత్తనాలు, ఎరువులు అందజేస్తున్నామన్నారు. రైతులకు సబ్సిడీపై డ్రోన్లు అందజేస్తున్నామన్నారు. వంద శాతం సబ్సిడీపై స్ప్రింకర్లు అందజేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని సీఎం చంద్రబాబు నెరవేర్చుతున్నారన్నారని జనార్దన్ తెలిపారు. ఈ కార్యక్రమం జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ సీతారామయ్య, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ /గ్రామ కమిటీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతికి బాటలు పోర్టు ఆధారిత పరిశ్రమలు

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కలెక్టర్ ఓ ఆనంద్ వెల్లడి



చేవూరు, (చైతన్యరథం): పోర్టు ఆధారిత పరిశ్రమల రాకతో రామాయపట్నం పరిసర ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, అందులో భాగంగానే భూములిచ్చిన రైతుల కుటుంబాలకు అండగా ఉంటూ, స్థానిక యువత ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు. బుధవారం ఉదయం గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో ఇండోసోల్ సోలార్ పరిశ్రమలో భూములు కోల్పోయిన కుటుంబాలకు , స్థానిక యువతకు 73 మందికి ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ హిమవంశి, ఇండోసోల్ సీఈవో బాలచందర్ కృష్ణన్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమలకు భూములిచ్చిన రైతు కుటుంబాల్లోని యువతీ యువకులకు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించి వారికి తోడుగా ఉన్నామని చెప్పడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా చెప్పారు. గ్రామాల్లోని నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఇండోసోల్, బీపీసీఎల్ కంపెనీల ఏర్పాటుతో పెద్దఎత్తున స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రస్తుతం ఇండోసోల్ కంపెనీలో స్థానికులకు 73 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారని, ప్రతినెలా కూడా యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేలా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడినట్లు చెప్పారు. కేవలం భూములు తీసుకున్న కుటుంబాల వారే కాకుండా ఇతరులకు కూడా వారి అర్హత మేరకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఉద్యోగాలు పొందిన వారందరూ కూడా తమ గ్రామాల్లోని మిగిలిన యువతకు అవగాహన కల్పించి వారంతా కూడా శిక్షణ పొంది ఉద్యోగాలకు వచ్చేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. రామాయపట్నం పోర్టు ఆధారంగా అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, దీంతో ఈ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి సాధిస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భూములు ఇచ్చిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఎప్పుడూ తామంతా అండగా నిలుస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ 2047 స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకుసాగుతున్నారన్నారు. సీఎం అపార అనుభవం, దూరదృష్టితో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులతో పరిశ్రమలు ఏర్పాటుకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. లోకేష్‌బాబు పాదయాత్ర సమయంలో ఇక్కడి ప్రజలు పనులు లేక దూరప్రాంతాలకు వలసలు వెళ్లిపోతున్న విషయాన్ని, ఈ ప్రాంత ప్రజల కష్టాలు స్వయంగా గమనించి ప్రకాశం జిల్లాను పారిశ్రామిక హబ్‌గా మారుస్తామని ఆనాడే హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు సారథ్యంలో ఈ ప్రాంత రూపురేఖలు సమూలంగా మారి కాకినాడ, విశాఖపట్టణం పోర్టుల తరహాలో రామాయపట్నం పోర్టు ప్రాంతం అభివృద్ధి చెందనున్నట్లు చెప్పారు. త్వరలోనే కందుకూరును ప్రకాశం జిల్లాలో చేర్చేందుకు సీఎం హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. వేల కోట్ల రూపాయలతో చేవూరులో ఇండోసోల్ కంపెనీ పెట్టిన ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కంపెనీ ఏర్పాటుకు భూములిచ్చిన రైతులకు ఈ నియోజకవర్గ ప్రజలు జీవితాంతం రుణపడి వుంటారన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఆధ్వర్యంలో యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు పెద్దఎత్తున ఈ కంపెనీలో కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి మాట్లాడుతూ ఏ దేశంలో చూసినా పోర్టు ఆధారిత పరిశ్రమలు ఉన్నచోటే అభివృద్ధి జరిగిందని చెప్పారు. మనదేశంలో కూడా ముంబయి, చెన్నై వంటి మహానగరాల అభివృద్ధికి ప్రధాన కారణం అక్కడ ఉన్న పోర్టులేనని చెప్పారు.



స్థానిక యువతీ యువకులు ఉద్యోగాల కోసం తమ దరఖాస్తులను కంపెనీ కార్యాలయంలో గానీ, కంపెనీ ఈమెయిల్‌కు గానీ పంపాలని కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు సూచించారు. అభ్యర్థుల అర్హతల మేరకు కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని వారు ఈ సందర్భంగా చెప్పారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. ప్రతిరోజు కూడా నాలుగు గంటలు వృత్తి నైపుణ్యం పై శిక్షణ ఇస్తామని తెలిపారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా చేవూరు, రావూరు, కరేడు, ఏలూరుపాడు గ్రామాల చెందిన 73 మందికి ఉద్యోగ నియామాక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఇండోసోల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె బాలచందర్ కృష్ణన్, బైరెడ్డి రంగారెడ్డి, జిల్లా స్కిల్ డెవలప్‌మెంటు అధికారి అబ్దుల్ ఖయ్యూం, కంపెనీ వివిధ భాగాల ప్రతినిధులు, మండలస్థాయి అధికారులు, స్థానిక గ్రామాల యువతీయువకులు, రైతులు పాల్గొన్నారు.

# తాగు, సాగునీటి సమస్యలు తలెత్తకూడదు



### ఇరిగేషన్ అధికారులకు ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే రాజు పిలుపు

మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గ చెరువులకు మొదటగా నిరందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని హంద్రీ-నీవా అధికారులకు హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి, మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎమ్మెస్ రాజు పిలుపునిచ్చారు. అనంతపురంలో ఆర్అండ్బీ గెస్ట్ హౌస్‌లో హంద్రీ-నీవా అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఇరిగేషన్ అధికారులు హాజరయ్యారు. మడకశిర నియోజకవర్గ నీటి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు అధికారులతో మాట్లాడుతూ ప్రతి ఏటా కృష్ణా జలాలు గొల్లపల్లి రిజర్వాయర్ నుండి హంద్రీనీవా కాలువల ద్వారా చిట్ట చివరన ఉన్న మడకశిర నియోజకవర్గానికి చేరుకోలేక నియోజకవర్గంలోని రైతులు, ప్రజలు సాగు, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ఏడాది మొదటగా చిట్ట చివర ఉన్న మడకశిర వైపు నుండి కృష్ణా జలాలను చెరువులకు చేరవేయడానికి తగిన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మడకశిర నియోజకవర్గంలోని కే గుండుమల గ్రామానికి విచ్చేసినప్పుడు హంద్రీనీవా బైపాస్ కాలువ నిర్మాణం చేపడతామని, రోళ్ల మండలం రత్నగిరి వద్ద, గుడిబండ మండలం రాళ్లపల్లి వద్ద రిజర్వాయర్లను నిర్మిస్తామని, అంతేకాకుండా మడకశిర నుంచి రొళ్ల, అగళి, గుడిబండ, అమరాపురం మండలాలకు నిర్మించిన కాలువలను వెడల్పు చేసి త్వరితగతిన ప్రతి చెరువుకి నీరు చేరేలా చర్యలు చేపడతామని వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇప్పటికే సంబంధిత అధికారులతో అంచనాలను సిద్ధం చేసి ముఖ్యమంత్రి కార్యాలయంలో ఇచ్చామన్నారు. వాటిని త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పనులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తాం. ఈ సందర్భంగా కలెక్టర్‌తో మాట్లాడి త్వరలోనే హంద్రీనీవా జలాలు విడుదల చేసి, చెరువులకు అందించే అంశాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకునేందుకు త్వరలోనే ఐఏబీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో హంద్రీనీవా సూపరింటెండెంట్ ఇంజినీరు స్వరూప్, 56,57,58 ప్యాకేజీలకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డీఈలు, ఏఇలు, కుంచిటిగ, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గురుమూర్తి, ఐదు మండలాల సింగిల్ విండో అధ్యక్షులు, జడ్పీటీసీలు, పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం

అనంతపురం, (చైతన్యరథం): యువతలోని వినూత్న ఆలోచనలకు మెరుగు పెట్టి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ బుధవారం ప్రారంభమయింది. ఈ సందర్భంగా అనంతపురం జేఎన్‌టీయూలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ వినోద్ కుమార్, ఇతర అధికారులు, పారిశ్రామిక వేత్తలతో కలసి వర్చువల్‌గా పాల్గొన్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వర్చువల్‌గా పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం

### ఏడీసీసీబీ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

అనంతపురం, (చైతన్యరథం): ఉమ్మడి అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(ఏడీసీసీబీ) ద్వారా రైతులకు మెరుగైన రీతిలో సహాయ సహకారాలు అందించాలని ఏడీసీబీ అధికారులను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎమ్మెస్ రాజు ఆదేశించారు. ఏడీసీబీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన రివ్యూ మీటింగులో



పాల్గొన్న ఎమ్మెల్యే రాజు అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార బ్యాంకులు సేవలందించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, ఈ దిశగా సహకార బ్యాంకు అధికారులు కూడా పనిచేయాలని తెలిపారు. రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు, బ్యాంకు లోన్లు వగైరా అన్ని విషయాల్లోనూ అధికారులు తోడ్పాటునందించాలని సూచించారు. రైతులు ఎవరూ సహకార బ్యాంకుల సహకారం లభించడం లేదనే మాట చెప్పకుండా చూసుకోవాలని తెలిపారు. మడకశిర నియోజకవర్గంలో రైతులు సహకార బ్యాంకుల వల్ల అభివృద్ధిలోకి రావాలని, రైతుల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం సింగిల్ విండో చైర్మన్లు, సహకార బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత బస్సు ప్రయాణం చాలా బాగుంది

### మహిళల కళ్లలో సంతోషం చూశానన్న ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం, (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల కోసం ప్రారంభించిన ఉచిత బస్సు ప్రయాణం స్త్రీ శక్తి పథకం గురించి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మహిళలను అడిగి వారి సంతోషాన్ని పంచుకున్నారు. అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం గొంచిరెడ్డిపల్లి గ్రామంలో ఆర్టీసీ బస్సు బస్సు ఎక్కి ఉచిత ప్రయాణం ఎలా ఉంది అంటూ మహిళలను అడిగారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలు కూటమి ప్రభుత్వం చాలా బాగా పనిచేస్తోందని, చెప్పిన విధంగా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసిందని సంతోషం వక్తం చేశారని ఎమ్మెల్యే తెలిపారు.

# వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై సమీక్ష

ఆదోని, (చైతన్యరథం): వివిధ విభాగాల అధికారులతో కమిషనర్ కృష్ణ బుధవారం సమీక్ష చేశారు. ప్రధానంగా తాగునీరు, విద్యుత్తు సరఫరా పక్కాగా ఉండాలన్నారు. మండపాల నిర్వాహకులకు తగిన సూచనలు చేసి పరిశుభ్రత పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అదనపు సిబ్బంది, అదనపు వాహనాల ద్వారా ఎప్పటికప్పుడు చెత్త తొలగింపు పనులు, అన్నదాన కార్యక్రమాల ప్రాంతాల్లో తాగునీటి వసతి వంటివి ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్లు మహమ్మద్ గౌస్, నర్సింలు, రెవెన్యూ అధికారి నాసిర్ హుస్సేన్, డిప్యూటీ ఇంజినీర్లు రామ్మూర్తి, గోపీనాథ్, వెంకట చలపతి, వైద్యాధికారి సందీప్, వార్డ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే ఆదర్శంగా ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్

### కందుకూరు ఎంఐజీ లేఔట్‌లో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత, కార్యక్రమంలో పాల్గొన్న అహుడా చైర్మన్ టీసీ అరుణ్, పండమేరు వాగుకు కొత్త హంగుల దిశగా అడుగులు





అనంతపురం, (చైతన్యరథం): రూరల్ మండలం కందుకూరు వద్ద రాప్తాడు జాతీయ రహదారికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చూస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం కందుకూరు, రాప్తాడు జాతీయ రహదారికి మధ్యలో ఏర్పాటు చేసిన ఎంఐజీ లేఔట్‌లో మౌలిక వసతుల నిర్మాణాలకు బుధవారం ఆమె అహుడా చైర్మన్ టీసీ వరుణ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఆహుడా, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 40కోట్ల రూపాయల అంచనాతో ఇక్కడ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అహుడా, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇక్కడ మొత్తం 80ఎకరాలతో ఏర్పాటు చేసిన ఎంఐజీ లేఔట్ లో 3, 4, 5సెంట్లతో సుమారు 9వందల వరకు ప్లాట్లు ఏర్పాటు చేశారు. గతంలోనే 8వందలకు పైగా ప్లాట్లు ఆన్‌లైన్‌లో ఒక సెంటు 2 నుంచి 3 లక్షల వరకు విక్రయాలు జరిగాయి. ఇంకా కొన్ని కమర్శియల్ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. 80 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ప్రతి ప్లాట్‌కు విద్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు నిర్మాణం చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇక్కడ నిర్మిస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ రాష్ట్రంలోనే ఒక మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. ఇక్కడ ప్లాట్లు కొన్న ప్రతి ఒక్కరికీ అద్భుతమైన సౌకర్యాలు ఉంటాయన్నారు. మధ్య తరగతి వర్గాలకు అధునాతన సౌకర్యాలతో కూడిన ఇళ్ళు నిర్మించుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇక్కడ అన్ని ప్రభుత్వ అనుమతులతో నిర్మాణాలు ఉంటాయన్నారు. భవిష్యత్‌లో వీటికి మంచి ధరలు కూడా ఉంటాయన్నారు. అంతే కాకుండా చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో స్థలాలకు మంచి ధరలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అహుడా ఆధ్వర్యంలో నిర్మాణాలు వేగంగా సాగుతాయని టీసీ వరుణ్ అన్నారు.

### పండమేరు వాగుకు కొత్త హంగులు

రాప్తాడు మండలం పండమేరు వాగుకు కొత్త హంగులు తెచ్చే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇందులో వాగుకు ఇరువైపులా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆహుడా ఛైర్మెన్ టి.సి.వరుణ్ తో ఎమ్మెల్యే పరిటాల సునీత చర్చించారు. ముందుగా వాగు ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ ఎలాంటి కార్యక్రమాలు చేయవచ్చన్న దానిపై చర్చించారు. పండమేరు వాగుపై ముందుగా బ్రిడ్జి నిర్మాణంతో పాటు కట్ట నిర్మాణం, పార్కు, అందులో పిల్లల కోసం ప్రత్యేక పరికరాలు, బోటింగ్, ఫెన్సింగ్, అలంకార మొక్కలు, ఫ్లోరింగ్, గ్రాస్, డ్రిప్, స్ప్రింక్లర్లు, బోరు, మోటార్ పంపు సెట్, వాటర్ ఫౌంటెన్, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు, వాకింగ్ ట్రాక్ వంటి ప్రతిపాదనల గురించి మాట్లాడారు. పండమేరు నది మీద రోడ్డుకు, చెక్ డ్యాం నిర్మాణానికి 2018-19 మధ్య కాలంలో రూ.4.79 కోట్లు మంజూరైన విషయాన్ని ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు. పండమేరు వంక మీదుగా రాప్తాడు నుంచి అనంతపురం నగరానికి వయా చిన్మయనగర్ మీదుగా వెళ్లేందుకులో లెవల్ కాజ్ వే బ్రిడ్జి కోసం రూ.1.80 కోట్లు, పండమేరు వెంకటరమణ స్వామి దేవాలయం దగ్గర టూరిజం పార్క్ కోసం రూ.1.40 కోట్లు అవసరం ఉంటుందన్నారు. అహుడా పరిధిలో ఉన్న నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఎమ్మెల్యే సునీత కోరారు. ఇది పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తే రాప్తాడు చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి, అనంతపురం నగర ప్రజలకు, జాతీయ రహదారి మీదుగా వెళ్లే ప్రతి ఒక్కరికీ ఒక పిక్నిక్ స్పాట్‌గా మారుతుందన్నారు.

## ఆన్‌లైన్ గేమింగ్ నిషేధ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**డబ్బులతో ముడిపడిన ఆన్లైన్ గేమింగ్ నిర్వహణను నిషేధించే కీలక**

బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. 'ది ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు–2025' పేరిట తీసుకొచ్చిన ఈ బిల్లును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం లోక్ సభలో ప్రవేశపెట్టారు.



మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు కొంతమంది బానిస కావడం, మనీలాండరింగ్, ఆర్థిక మోసాల వంటివి ఇటీవల కాలంలో పెరిగిపోయిన నేపథ్యంలో కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఆన్లైన్ గేమ్స్, ఈ–స్పోర్ట్స్ మధ్య విభజన చూపించేలా బిల్లును రూపొందించారు. నిబంధనల్ని ఉల్లంఘించి ఆన్‌లైన్ గేమ్స్ అందిస్తున్న వారికి మూడేళ్ల వరకు జైలుశిక్ష లేదా రూ.కోటి వరకు జరిమానా, లేదా ఆ రెండూ విధించాలని ప్రతిపాదించారు. సంబంధిత అడ్వర్టైజ్ మెంట్లలో భాగం పంచుకున్నవారికి గరిష్టంగా రెండేళ్ల జైలుశిక్ష, రూ.50 లక్షల వరకు జరిమానా విధిస్తారు. వీటి ఆర్థిక లావాదేవీల్లో ప్రమేయం ఉన్నవారికీ గరిష్టంగా మూడేళ్ల శిక్ష రూ.కోటి వరకు జరిమానా వేస్తారు. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడేవారిని నేరస్థులుగా కాకుండా, బాధితులుగా ఈ బిల్లులో పేర్కొన్నారు. మరోవైపు ఈ బిల్లు కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రి అమిత్‌కు లేఖ రాసింది. గేమింగ్‌పై నిషేధం విధించే కంటే.. నియంత్రణ ఉంచాలని సూచించింది.

## 30 రోజులు జైల్లో ఉంటే పదవి హుళక్కే

**- ప్రధాని, సీఎం, మంత్రులకు వర్తింపు**
**- లోక్‌సభ ముందుకు కీలకబిల్లులు**
**- బిల్లు ప్రతులను విసిరి కొట్టిన విపక్షాలు**

తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధాని, ముఖ్య మంత్రులు, మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే మూడు బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బుధవారం లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. ఈసందర్భంగా ప్రతిపక్షాల నుంచి పెద్దఎత్తున నిరసన వ్యక్తమయింది.



ప్రతిపాదిత బిల్లులు రాజ్యాంగం, సమాఖ్య వాదానికి వ్యతిరేకంగా ఉన్నట్లు ఆరోపించాయి. ఈ బిల్లులను హడావుడిగా తీసుకొచ్చారనే విమర్శలను అమిత్ షా తోసిపుచ్చారు. వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపనున్నట్లు ప్రకటించారు. బిల్లులను ప్రవేశ పెట్టిన సందర్భంలో లోక్‌సభలో అధికార, విపక్షాల మధ్యవాగ్వాదం చోటుచేసుకుంది. కొంతమంది ప్రతిపక్ష ఎంపీలు బిల్లు ప్రతులను చించి విసిరేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హోంమంత్రిగా ఉన్న సమయంలో అమిత్ షా అరెస్టయిన అంశాన్ని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ లేవనెత్తారు. దీన్ని అమిత్ షా ఖండిస్తూ.. అరెస్టుకు ముందే నైతిక కారణాలతో తాను రాజీనామా చేశానని, కోర్టు నిర్దోషిగా ప్రకటించాకే ప్రభుత్వంలో చేరానని అన్నారు. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ రాజ్యాంగ పదవుల్లో కొనసాగడం తగదన్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష నిరసనల నడుమ సభ వాయిదా పడింది. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని, పదవి నుంచి తొలగించేందుకూ అనుమతిస్తుందని అధికార వర్గాలు వెల్లడించాయి. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెలరోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# భారత్, చైనా సరిహద్దుల గుర్తింపు

**◆ ద్వైపాక్షిక బంధాలు మరింత మెరుగు**
**◆ మోదీ, దోవల్‌తో చైనా విదేశాంగ మంత్రి చర్చల ఫలితం**



వేగంగా మారుతున్న భౌగోళిక రాజకీయాల్లో భాగంగా భారత్–చైనాల మధ్య సరిహద్దు నిర్ధారణ ప్రక్రియ త్వరలో ప్రారంభం కానున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఇరుదేశాల మధ్య తక్కువ వివాదాలు ఉన్న ప్రదేశాల్లో కచ్చితమైన శాశ్వత సరిహద్దును గుర్తించే ప్రక్రియను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. చైనా ప్రత్యేక ప్రతినిధి వాంగ్యీ, భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్ అంగీకారం తెలిపినట్లు సమాచారం. అయితే, ఈ భేటీ ఫలితాలపై ఇరువర్గాలు గుంభనంగా వ్యవహరిస్తున్నాయి. ఇప్పటికే సరిహద్దుల్లోని మూడు సెక్టార్లలో దోబాల్, వ్యాంగ్యీ కలిసి స్వల్ప వివాదాలు ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు తెలుస్తోంది. చర్చల్లో భాగంగా మొదటి మెట్టుగా భారత్–చైనాల మధ్య సరిహద్దు అంశాలపై సంప్రదింపులు, సమన్వయం కోసం కార్యనిర్వాహక వ్యవస్థను ఏర్పాటుచేయనున్నారు. దీనికి విదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి అధ్యక్షత వహించనున్నారు. ఇక రెండో మెట్టుగా, ఇరువైపుల నుంచి స్వల్ప అభ్యంతరాలు ఉన్న భూభాగాలను గుర్తించనున్నారు. మూడోదశలో భాగంగా ఈ ప్రదేశాలను స్పష్టంగా పునర్విభజించనున్నారు. ఇక చివరి దశలో భాగంగా గుర్తులు, అంతర్జాతీయ సరిహద్దులను సూచించే పిల్లర్లను పాతనున్నారు. ఇరుపక్షాలు సైనిక దళాలను వెనక్కి తీసుకొన్న తర్వాత అవసరమైన చర్యల దిశగా వాంగ్యీ, అజిత్ డోబాల్ ఇప్పటికే అడుగులు వేశారు. వివాదాస్పద ప్రదేశాల్లో బఫర్ జోన్ల ఏర్పాటు అంశం ఇంకా పరిష్కారం కావాల్సి ఉంది. ఇక ఇరుపక్షాలు సరిహద్దుల్లో శాంతిని కొనసాగించడానికి అంగీకరించాయి. ఏప్రిల్ 2020 ఘర్షణ తర్వాత పరిస్థితుల నుంచి భారత్– చైనా వేగంగా సంబంధాలను సాధారణ స్థితికి తీసుకొస్తున్నాయి. 23 అక్టోబర్ 2024న జిన్పింగ్, మోదీ స్వల్ప సమయ భేటీ తర్వాత పరిస్థితులు వేగంగా మారాయి. వీరిద్దరూ, మరోసారి ఎస్సీవో సదస్సులో సమావేశం కావడానికి రంగం సిద్ధమవుతోంది.

రెండు రోజుల భారత పర్యటనకు వచ్చిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ, మంగళవారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. సరిహద్దులో శాంతిని ఉమ్మడిగా కాపాడుకోవడం, వాణిజ్యానికి సరిహద్దుల్ని మళ్లీ తెరవడం, వివిధ రకాల వీసాలకు వెసులుబాటు కల్పించడం, పెట్టుబడుల వెల్లువను ప్రోత్సహించడం. నేరుగా విమాన సర్వీసులను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించడం, నదీ జలాల పంపకంలో సహకరించుకోవడంపై ఉభయపక్షాలు సుముఖత వ్యక్తం చేశాయి. భారత్‌పై వాణిజ్య సుంకాలను అమెరికా ఎడాపెడా పెంచేస్తున్న తరుణంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్, చైనా సంబంధాలు స్థిరంగా పురోగతి సాధిస్తున్నాయని ఈ సమావేశానంతరం మోదీ వ్యాఖ్యానించారు. షాంఘై సహకార సదస్సు (ఎస్‌సీవో)లో చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్‌ను కలిసేందుకు తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పారు. సరిహద్దులో శాంతి నెలకొనడం కీలకమని వాంగ్ యీతో భేటీలో మోదీ స్పష్టం చేసినట్లు పీఎంవో ఓ ప్రకటనలో తెలిపింది. ఇక ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చల్లో భాగంగా వాంగ్ యీ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అంతకుముందు సమావేశమయ్యారు.

# ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి

**- నిందితుడు రాజ్‌కోట్ వాసిగా గుర్తింపు**
**- ఖండించి రాజకీయ పక్షాలు**

దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై దాడి జరిగింది. ఈ సంఘటన కలకలం రేపింది. సివిల్ లైన్స్‌లోని సీఎం అధికారిక నివాసంలో 'జన్ సున్వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. 35 ఏళ్ల వయసున్న ఓ వ్యక్తి ఈ దాడికి పాల్పడినట్లు తెలిపాయి. తొలుత అతడు కొన్ని పేపర్లను సీఎంకు అందించిన తర్వాత ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను భాజపా దిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సర్దేవ్ ఖండించారు. పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఢిల్లీ సీఎం రేఖా గుప్తా తన అధికారిక నివాసంలో ప్రతివారం 'జన్ సున్వాయ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ యువకుడు కొన్ని పేపర్లను ముఖ్యమంత్రికి అందించాడు. అంతలోనే గట్టిగా అరుస్తూ సీఎంపై దాడి చేశాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన వ్యక్తిగత భద్రతా సిబ్బంది నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని రాజ్‌కోట్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు సమాచారం. ఊహించని పరిణామంతో ముఖ్యమంత్రి షాక్‌కు గురైనట్లు తెలుస్తోంది. ఆమెను వెంటనే వైద్య పరీక్షల కోసం




ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రిపై దాడిని రాజకీయ పక్షాలు ఖండించాయి. ఢిల్లీ మంత్రి మంజీందర్ సింగ్ సిస్తా మాట్లాడుతూ ఢిల్లీ ప్రజల కోసం తీవ్రంగా శ్రమిస్తోన్న ముఖ్యమంత్రిపై దాడి చేయడం దారుణమన్నారు. ఇది ప్రత్యర్థుల కుట్ర కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. దీనిలో ఏదైనా రాజకీయ పార్టీ ఉందా? అన్న కోణంలోనూ దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత అతిశీ కూడా ఈ ఘటనను ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు లేదన్నారు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి క్షేమంగా ఉన్నారని భావిస్తున్నామన్నారు. ఢిల్లీ కాంగ్రెస్ ఈ దాడిని ఖండించింది. దురదృష్టకరమైన ఘటన అని పేర్కొంది. ముఖ్యమంత్రికే రక్షణ లేకుంటే సాధారణ మహిళల పరిస్థితి ఏంటని ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు.

# భర్త, బిడ్డల కోసం మొసళ్లతో పోరాటం

## ఉత్తర ప్రదేశ్‌లో ధీర వనితల వీరగాథ

భర్త, బిడ్డలను కాపాడుకునేందుకు ప్రాణాలకు తెగించి మొసళ్లతో పోరాడిన ఇద్దరు ధీర మహిళల వీరగాథ ఇది. ఉత్తర్ ప్రదేశ్‌లోని బహరాయిచ్ జిల్లాలో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. తొలి ఘటన ఖైరీ ఘాట్‌లోని ధాకియా గ్రామంలో వెలుగు చూసింది. స్థానికంగా ఘాఘ్రా నదికి అనుసంధానమై ఉన్న ఓ కాలువలోకి మొసలి ప్రవేశించింది. అక్కడే ఉన్న ఓ ఐదేళ్ల బాలుడిని నోటకరచుకుని లాక్కెళ్లింది. అతడి కేకలువిన్న తల్లి వెంటనే అక్కడికి చేరుకుంది. "కుమారుడిని కాపాడుకునేందుకు క్షణం ఆలోచించకుండా కాలువలోకి దూకేసింది. మొసలి లాక్కెళ్లకుండా శక్తినంతా కూడదీసి నా బిడ్డను పట్టుకున్నాను. అతడిని విడిచిపెట్టేవరకు నా దగ్గర ఉన్న ఇనుప రాడ్డుతో మొసలిని కొట్టాను" అని ఆమె జరిగిందంతా వివరించింది. అటవీశాఖ అధికారులు ఈ ఘటనను ధ్రువీకరించారు. బాలుడికి గాయాలైనప్పటికీ.. ప్రాణాపాయం లేదన్నారు. ఆ మొసలిని పట్టుకునేందుకు వలలు ఏర్పాటు చేశామని, గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

మరో ఘటనలో.. సైపు అనే వ్యక్తి తన భార్య, మరో మహిళతో కలిసి మాధవపుర్‌లోని ఓ కెనాల్‌ను దాటుతుండగా మొసలి దాడి చేసింది. అతడి కాలిని పట్టుకోవడంతో.. సాయం కోసం కేకలేశాడు. సైపును కాపాడుకునేందుకు అతడి



భార్య తన చీరను నీటిలోకి విసిరింది. అతడు దాన్ని పట్టుకున్నాడు. సకాలంలో గ్రామస్థులు అక్కడికి చేరుకుని.. మొసలిని కర్రలతో కొట్టడంతో అది విడిచిపెట్టింది. బాధితుడికి తొలుత స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందించి, అనంతరం బహరాయిచ్ వైద్యకళాశాలకు తరలించారు.

# మిత్రులు.. ఆంక్షలు పెట్టరు!

- అమెరికాను దెప్పిపొడిచిన రష్యా
- భారత్‌పట్ల వైఖరి అన్యాయమని వ్యాఖ్య
- ఢిల్లీ-మాస్కో మైత్రి బలమైనదని స్పష్టం



తమ దేశం నుంచి చమురు కొనుగోలు అంశంలో భారత్‌పై అమెరికా వైఖరి అన్యాయంగా ఉందని రష్యా ఆరోపించింది. ఈమేరకు ఆ దేశ దౌత్యవేత్త రోమన్ బబుష్కిన్ పేర్కొన్నారు. భారత్-రష్యా మధ్య ఇంధన సహకారం భవిష్యత్తులోనూ కొనసాగుతుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుతం న్యూఢిల్లీ సవాళ్లతో కూడిన పరిస్థితిని ఎదుర్కొంటోందన్నారు. భారత్‌తో సంబంధాలపై పూర్తి విశ్వాసం ఉందని పేర్కొన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థలను ఆయుధంలా వాడుతోందని విమర్శించారు. వాస్తవానికి మిత్రులు ఎప్పుడూ ఆంక్షలు విధించరని వాషింగ్టన్‌ను దెప్పిపొడిచారు. రష్యా భవిష్యత్తులోనూ భారత్ అలాంటి చర్యలు తీసుకోదన్నారు.

భారత్‌కు ఎటువంటి ఇబ్బందిలేకుండా చమురు సరఫరాకు మాస్కో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ప్రస్తుతం సగటున 5శాతం డిస్కౌంట్‌తో భారత్ అవసరాల్లో 40శాతం సరఫరా చేస్తున్నామన్నారు. అమెరికా మార్కెట్లకు ఎగుమతి చేసేందుకు భారత్ ఇబ్బంది పడుతుంటే.. రష్యా మార్కెట్లు స్వాగతం పలుకుతాయని చెప్పారు.

భారత్ ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారంలో అండగా ఉండటానికి తమ దేశం కట్టుబడి ఉందని రోమన్ వెల్లడించారు. చిన్న, మాడ్యులర్ అణు రియాక్టర్లపై చర్చలు పురోగతిలో ఉన్నట్టు చెప్పారు. భారత్‌లో ఉత్పత్తులు చేయడానికి న్యూఢిల్లీకి సరైన భాగస్వామి రష్యానే అని పేర్కొన్నారు. గతంలో బ్రహ్మోస్ క్షిపణుల తయారీని గుర్తుచేశారు. శక్తిమంతమైన జెట్ ఇంజిన్ల తయారీపైనా పనిచేస్తున్నట్టు చెప్పారు. భారత్ తమకు చాలా ముఖ్యమైన దేశమని.. అందుకే అధ్యక్షుడు పుతిన్ స్వల్ప వ్యవధిలోనే రెండుసార్లు ప్రధాని మోదీతో మాట్లాడారన్నారు. సమస్యల పరిష్కారంపై బీజింగ్-న్యూఢిల్లీ కలిసి పనిచేయడాన్ని స్వాగతించారు. చైనా మంత్రి వాంగ్ పర్యటన విజయవంతమైందన్నారు.

ఇక రష్యాను శిక్షించేందుకు ఆంక్షలు విధించినవారే ఇప్పుడు ఆ ఫలితాలను అనుభవిస్తున్నారని రోమన్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ప్రపంచ రాజకీయాల్లో కుదుపులు నెలకొన్న నేపథ్యంలో వాటిని స్థిరీకరించే శక్తిగా బ్రిక్స్ ఉంటుందని రోమన్ వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాలను రెట్టింపు చేసి 50శాతానికి చేర్చిన నేపథ్యంలో రష్యానుంచి స్పందన వెలువడటం గమనార్హం. మరికొన్ని రోజుల్లో అవి పూర్తిస్థాయిలో అమల్లోకి రానున్నాయి.

### చమురు కొనుగోళ్ల పునరుద్ధరణ..

రష్యా ఉత్పత్తి చేసే ఉరల్స్ చమురు కొనుగోళ్లను భారత్ రిఫైనరీలు పునరుద్ధరించాయి. ఐవోసీ, బీపీసీఎల్ తాజాగా సెప్టెంబర్, అక్టోబర్ నెలలో డెలివరీలకు ఆర్డర్లు పెట్టాయి. తాజాగా మాస్కో డిస్కౌంట్లను పెంచడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. న్యూఢిల్లీ నుంచి కొనుగోళ్లు పెరగడంతో.. చైనాకు సరఫరాలు తగ్గనున్నాయి. జులైలో డిస్కౌంట్లు తగ్గడంతో.. భారత సంస్థలు కొనుగోళ్లు నిలిపాయి. కానీ ఆ తర్వాత పరిణామాల్లో రాయితీ 3 డాలర్లకు పెరిగింది. తాజాగా ఆర్డర్లు పెట్టినట్లు తెలుస్తోంది.

# అలస్కావాసికి పుతిన్ గిఫ్ట్

## రూ.19లక్షల యూరల్ బైక్ బహుమానం

రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇటీవల అలాస్కాలో ట్రంప్‌తో భేటీ అయిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. అలాస్కాకు చెందిన ఓ వ్యక్తికి రూ.19 లక్షల విలువైన బైక్‌ను పుతిన్ బహుమతిగా ఇచ్చారు. రష్యాలో తయారైన యూరల్ బైక్‌ను అతడు వాడుతుండటమే అందుకు కారణం. ఈ ఊహించని పరిణామానికి అలాస్కా వ్యక్తి ఆనందంతో మునిగిపోయాడు. అలాస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీ జరిగింది. అంతకు ఓవారం ముందే యాంకరేజ్‌కు చేరుకున్న రష్యన్ మీడియా ప్రతినిధులు స్థానికులతో ముచ్చటించే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో యూరల్ కంపెనీకి చెందిన ఓ పాత బైక్ వాడుతున్న మార్క్ వారెన్ అనే రిటైర్డ్ ఫైర్ ఇన్‌స్పెక్టర్ రష్యా జర్నలిస్టుల కంటపడ్డాడు. ఈ బైక్ అంటే చాలా ఇష్టమని చెప్పిన వారెన్.. యుద్ధం నేపథ్యంలో ఆ



బైక్ విడిభాగాలు దొరకట్లేదని, నిర్వహణ కష్టంగా మారిందని వాపోయాడు. ట్రంప్-పుతిన్ భేటీవల్ల ఈ యుద్ధానికి ముగింపు లభిస్తే ప్రయోజనం ఉంటుందా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు అవునంటూ సమాధానమిచ్చాడు. ఇందుకు సంబంధించిన న్యూస్ రష్యాలో వైరల్‌గా మారింది. క్రెమ్లిన్ దృష్టికీ వెళ్లింది. దీంతో స్పందించిన రష్యా అధికారులు వారెన్‌కు ఫోన్ చేసి బైక్ గురించి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. పుతిన్ వచ్చిన విమానంలోనే ఆ బైక్‌ను తీసుకొచ్చిన అధికారులు.. అమెరికా అధికారుల సాయంతో స్థానిక ఎంబసీకి తరలించారు. భేటీ మరుసటి రోజు దీనిని వారెన్‌కు అప్పగించే ఏర్పాట్లు చేశారు. సతీమణితో రష్యా ఎంబసీకి వెళ్లిన వారెన్‌కు, రష్యా అధ్యక్షుడు మీకు ఇచ్చిన బహుమానం ఇదేనని బైక్‌ను చూపించడంతో ఆనందంలో మునిగిపోయాడు. పాత బైక్ అంటే ఇష్టం అయినప్పటికీ కొత్తది చాలా అద్భుతంగా ఉంది. మాటలు రావడం లేదు" అని వారెన్ పేర్కొన్నాడు. రష్యాలో తెలిసినవాళ్లు ఎవరూ లేరని, అయినప్పటికీ దీన్ని తనకు బహుమానంగా ఇవ్వడం సంతోషంగా ఉందన్నాడు. రష్యా దౌత్య అధికారులతో కలిసి కొద్దిసేపు బైక్‌పై సరదాగా తిరిగిన ఆయన.. ధన్యవాదాలు తెలుపుతూ పుతిన్‌కు త్వరలోనే లేఖ రాస్తానని చెప్పాడు. ఇదిలాఉంటే, పుతిన్ కూడా గతంలో ఇటువంటి వాహనాన్ని స్వయంగా నడిపినట్టు సమాచారం.



# గాజాపై మరో యుద్ధ ప్రణాళిక

## రంగంలోకి 50వేల మంది రిజర్వు బలగాలు

గాజాపై పూర్తిస్థాయి పట్టుసాధించే దిశగా అడుగు లేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం.. మరో దశ సమరానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రణాళికకు అత్యున్నతస్థాయి సైనికాధికారులు ఆమోదం తెలిపినట్టు సైనిక వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం రానున్న రోజుల్లో దాదాపు 50వేల మంది రిజర్వు బలగాలను రంగంలోకి దించనున్నట్టు పేర్కొన్నాయి. గాజా నగరంలోని పలు ప్రాంతాల్లో హమాస్ ఇంకా చురుకుగా ఉన్నట్లు ఇజ్రాయెల్ సైన్యం భావిస్తోంది. తమ సైన్యం కార్యకలాపాలు లేని అటువంటి ప్రాంతా లపై దృష్టిపెట్టామని.. త్వరలోనే అక్కడ సైన్యాన్ని మోహ రించే ప్రయత్నాలు చేస్తున్నామని ఓ అధికారి వెల్లడిం చారు. ఇందుకు సంబంధించిన ప్రణాళిక ఆమోదం తుదిదశలో ఉందన్నారు.అయితే, ఈ ఆపరేషన్ ఎప్పుడు మొదలవుతుందనే విషయంపై స్పష్టత లేదు. రానున్న నెలల్లో 50వేల మంది రిజర్విస్టులను రంగంలోకి దించ నున్నట్టు ఆ అధికారి వెల్లడించారు. దీంతో క్రియాశీల రిజర్విస్టుల సంఖ్య 1.2 లక్షలకు చేరుకుంటుందన్నారు.

మరోవైపు గాజాను స్వాధీనం చేసుకోవాలనే ప్రతిపాదనకు సెక్యూరిటీ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్టు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం ఇటీవల ప్రకటించింది. ఐడీఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడానికి సిద్ధమవుతున్నాయని, యుద్ధభూమికి వెలుపల ఉన్న ప్రజలకు మానవతా సాయం అందించనున్నట్టు పేర్కొంది. ఈ చర్య హమాస్ దగ్గర బందీలుగా ఉన్నవారిని వెనక్కి తీసుకొచ్చే ప్రణాళికలలో భాగమని వివరించింది. అయితే, ప్రధాని నెతన్యాహు మాత్రం గాజాను స్వాధీనం చేసుకోవడం తమ ప్రణాళిక కాదన్నారు. హమాస్‌ను నాశనం చేసి బందీలను వెనక్కి తీసుకున్న తర్వాత, ఆ ప్రాంతాన్ని తాత్కాలిక ప్రభుత్వానికి అప్పగించడమే తమ లక్ష్యమన్నారు.

# ఈ శాంతి సాధనతో స్వర్గానికే!

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ముగింపు పలికేందుకు ప్రయత్నాలు చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ శాంతి ఒప్పందం తనను స్వర్గానికి తీసుకెళ్లే అవకాశాలను పెంచుతుందని అభిప్రాయపడ్డారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆ అవకాశాలు తక్కువగా ఉన్నాయంటూ చమత్కరించారు. గతంలో యుద్ధం ముగింపుపై పలుమార్లు మాట్లాడిన ట్రంప్.. నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకునే ప్రయత్నంలో భాగంగానే ఇవి చేస్తున్నారని చెప్పిన విషయం తెలిసిందే. మాస్కో-కీవ్ మధ్య శాంతిచర్చల ప్రయత్నాలు ముమ్మరం చేసిన ట్రంప్.. ఆ రెండు దేశాధ్యక్షులతోపాటు యూరోపియన్ దేశాల నేతలతోనూ ఇటీవల చర్చలు జరిపారు. ఈ క్రమంలో తన ప్రయత్నాలు కేవలం జీవితానికి సంబంధించినవి కావంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "వీటిని ప్రయత్నించి.. వీలైతే స్వర్గానికి వెళ్లాలనుకుంటున్నా. నేను బాగా పనిచేయడం లేదని విన్నాను. కానీ, ఒకవేళ నేను స్వర్గానికి వెళ్తే అందుకు దోహదం చేసే అంశాల్లో ఇది కూడా ఒకటిగా ఉంటుంది" అని శాంతి ఒప్పందం ప్రయత్నాలను ఉద్దేశిస్తూ ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ పేర్కొన్నారు.

కొన్నేళ్లుగా అనేక విమర్శలు, అభియోగాలు, కోర్టు కేసులను ఎదుర్కొంటున్న ట్రంప్.. గతేడాది హత్యాయత్నం నుంచి బయటపడిన తర్వాత తన ఆలోచనలో మార్పు వచ్చినట్టు కనిపిస్తోంది. ముఖ్యంగా పలు సందర్భాల్లో దైవభక్తి ప్రదర్శిస్తున్న ఆయన.. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టే సమయంలోనూ అమెరికాను మళ్లీ గొప్పగా నిలబెట్టేందుకు 'ఆ భగవంతుడే నన్ను కాపాడాడు' అని వ్యాఖ్యానించారు. అంతేకాదు వైట్ హౌస్‌లోనూ ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ పెరిగినట్టు సమాచారం. ఇందుకోసం ఓ ఆధ్యాత్మిక గురువును సలహాదారుగా నియమించుకోవడం విశేషం. డొనాల్డ్ ట్రంప్ తాజా ఇంటర్వ్యూలో



మాట్లాడిన విషయాన్ని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మీడియా సమావేశంలో ప్రస్తావిస్తూ.. ఆ వ్యాఖ్యలపై అధ్యక్షుడు సీరియస్‌గానే ఉన్నారని చెప్పారు. స్వర్గానికి వెళ్లాలని అధ్యక్షుడు కోరుకుంటున్నారని, ఇక్కడ ఉన్నవారంతా అదే కోరుకుంటారని ఆశిస్తున్నానని చెప్పడం గమనార్హం.

# రోహిత్, కోహ్లీ స్థానాలు గల్లంతు

◆ షాకిస్తున్న ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్

టీమిండియా దిగ్గజ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇప్పటికే అంతర్జాతీయ టీ-20, టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. టీమిండియా తరపున వన్డేలు మాత్రమే ఆడుతున్నారు. వన్డే ఫార్మాట్‌లో అద్భుత ప్రదర్శ న చేస్తున్నారు. ఐసీసీ వారంరోజుల క్రితం ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్ శర్మ ఏకంగా రెండో స్థానం దక్కించుకోగా, విరాట్ కోహ్లీ నాలుగో స్థానంలో నిలిచాడు. అయితే వారంరోజులు తిరిగే సరికి సీన్ మారిపో యింది. ఐసీసీ తాజాగా ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో మాత్రం వీరిద్దరికీ స్థానం దక్కలేదు. ఐసీసీ తాజాగా ప్రకటించిన వన్డే బ్యాటర్ల లిస్ట్‌లో గత వారం మాదిరిగానే తాజాగా కూడా శుభ్‌మన్ గిల్ (784 పాయింట్లు) తొలి స్థానంలో ఉన్నాడు. గత వారం రోహిత్ శర్మ 756 పాయింట్లతో వన్డే ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో ఉన్నట్టు ఐసీసీ ప్రకటించింది. అయితే తాజాగా రోహిత్ శర్మ పేరును పూర్తిగా తొలగించి గత వారం మూడో స్థానంలో ఉన్న పాక్ బ్యాటర్ బాబర్ ఆజామ్‌ను తాజాగా రెండో స్థానానికి ప్రమోట్ చేసిం ది. ఇక, గత వారం 736 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్న కోహ్లీ పేరు కూడా తాజాగా గల్లంతైంది. తాజాగా ఐసీసీ ప్రకటించిన వన్డే బ్యాటర్ల లిస్ట్‌లో శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ మాత్రమే టాప్ టెన్‌లో ఉన్నారు. ఇలా హఠాత్తుగా కోహ్లీ, రోహిత్ పేర్లు మిస్ అవడం చాలామందికి అంతుపట్టడం లేదు. ఏదైనా సాంకేతిక లోపం కారణంగా ఇలా జరిగి ఉండవచ్చని చాలా మంది భావిస్తున్నారు. టెస్ట్‌లకు, టీ-20లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ, రోహిత్.. వన్డేల నుంచి కూడా వైదొలి గారని ఐసీసీ భావిస్తోందేమో అని కొందరు కామెంట్లు చేశారు.



## ప్రపంచకప్ జట్టులో శ్రీచరణి

ముంబై: ఇంగ్లండ్ టూర్‌లో ఆకట్టుకున్న కడప జిల్లాకు చెందిన తెలుగమ్మాయి శ్రీచరణికి జాక్‌పాట్ తగిలింది. మంగళవారం ప్రకటించిన మహిళల వన్డే వరల్డ్ కప్ జట్టులో ఆమెకు చోటుదక్కింది. ఫిట్‌నెస్ సాధించిన పేసర్ రేణుక సింగ్ జట్టులోకి పునరాగమనం చేసింది. టాపార్డర్‌లో ప్రతికా రావల్‌కు చాన్స్ దక్కగా.. షఫాలీకి సెలెక్టర్లు మొండిచేయి చూపారు. కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్‌గా స్మృతి మంధాన వ్యవహరించనున్నారు. భారత్, శ్రీలంకల్లో వచ్చే నెల 30 నుంచి వరల్డ్‌కప్ జరగనుంది.





## వినోద్‌కాంబ్లీ ఇబ్బంది పడుతున్నాడు

టీమిండియా మాజీ ఆటగాడు వినోద్ కాంబ్లీ పలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నాడు. ఇప్పుడిప్పుడే అతడు కోలుకుంటున్నాడు. అయితే ఇప్పటికీ మాట్లాడటానికి ఇబ్బంది పడుతు న్నాడని అతడి సోదరుడు వీరేంద్ర కాంబ్లీ ఓ పాడ్‌కాస్ట్‌లో వివరించాడు. 'ప్రస్తుతం వినోద్ కాంబ్లీ బాంద్రాలోని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. వైద్యచికిత్స కొనసాగుతోంది. అతడి ఆరోగ్యం నిలకడగానే ఉంది. పూర్తిగా కోలుకోవడానికి మాత్రం మరికొంత సమయం పడుతుంది. అతడో ఛాంపియన్. కచ్చితంగా కోలుకుంటాడన్న నమ్మకం నాకు ఉంది. తిరిగి నడుస్తాడు, రన్నింగ్ కూడా చేస్తాడనే విశ్వాసం ఉంది. వినోద్ త్వరలోనే మనందరికీ మైదానంలో కనిపిస్తాడు' అని వీరేంద్ర ఆశాభావం వ్యక్తం చేశాడు. అలాగే వినోద్‌కాంబ్లీకి గతంలో అందిన వైద్య చికిత్స గురించి కూడా అతడి సోదరుడు వివరించాడు. 'యూరిన్ టెస్ట్, బ్రెయిన్ స్కాన్తో సహా.. అతడికి పూర్తి బాడీ చెకప్ చేయించాం. చాలా వరకు అంతా బాగుంది. పెద్ద పెద్ద సమస్యలేం లేవు. కానీ ఇప్పటికీ అతడు నడవలేకపోతున్నాడు. ఫిజియోథెరపీ నడుస్తోంది. అతడి మాటలు ఇప్పటికీ తడబడుతున్నాయి. కానీ ఆరోగ్య పరిస్థితి అప్పటితో పోల్చుకుంటే మెరుగైంది. నేను ప్రజలందరినీ అతడి కోసం దేవుణ్ని వేడుకోమని కోరుతున్నా. అతడికి మీ ప్రేమ, మద్దతు అవసరం' అని వీరేంద్ర కాంబ్లీ అన్నాడు. ఆరోగ్య సమస్యలతో పాటు, ఆర్థికంగానూ వినోద్ కాంబ్లీ గడ్డు పరిస్థితుల్లో ఉన్నాడు. అందుకే తాను అతడితో విడాకుల నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నానని, వినోద్ కాంబ్లీ భార్య ఆండ్రియా గతంలో ఓ పాడ్‌కాస్ట్‌తో వెల్లడించారు. 'అతణ్ని.. నేను ఈ పరిస్థితుల్లో వదిలేస్తే నిస్సహాయుడై పోతాడు. ప్రస్తుతం వినోద్ చిన్నపిల్లాడితో సమానం. అందుకే ఇలాంటి స్థితిలో అతడితో విడిపోవడానికి మనసొప్పలేదు. అతడు నాకు స్నేహితుడి కంటే ఎక్కువ. నేను విడాకులు ఇవ్వాలనుకోవడానికి చాలా కారణాలే ఉన్నాయి. కానీ ఇప్పుడు అలా చేయడం సమంజసం కాదు. ప్రస్తుతం అతడి బాగోగులు చూసుకుంటున్నాను' అని ఆమె వాపోయారు.

# ప్లేయర్లను ఎవరూ ఏమనొద్దు

### ఆసియా కప్‌లో పాక్‌తో మ్యాచ్‌పై గవాస్కర్

ఆసియా కప్ కోసం టీమిండియా తన స్క్వాడ్‌ను ప్రకటించింది. పాకిస్థాన్ కూడా ఇప్పటికే జట్టును వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే, భారత్- పాక్ మ్యాచ్ జరుగుతుందా? లేదా? అనేది ఇప్పటికీ అభిమానులకు అనుమానంగానే ఉంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌తో క్రికెట్ సంబంధాలనూ తెంచుకోవాలనే డిమాండ్లు వచ్చాయి. వరల్డ్ ఛాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్ పాక్తో భారత ఛాంపియన్స్ ఆడలేదు. ఇప్పుడు ఆసియా కప్లో లో ఏ నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. ఇందులో ఏ సంశయం వద్దని.. కేంద్ర ప్రభుత్వం ఏం చెబితే దానిని బీసీసీఐ, టీమ్ండియా ఫాలో అవుతుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ సూచించాడు. ఇలాంటప్పుడు ప్లేయర్లపై ఎవరూ విమర్శలు చేయొద్దని వ్యాఖ్యానించాడు.



"పాకిస్థాన్తో మ్యాస్పై భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే. దానిని అందరూ అనుసరించాలి. ఇందులో ఆటగాళ్లను విమర్శించకూడదు. వెంటనే కొందరు ప్లేయర్లపై కామెంట్లు చేయడానికి సిద్ధమై పోతారు. కానీ, ఇక్కడ ఓ విషయం గుర్తు పెట్టుకోవాలి. ఆటగాళ్లు బీసీసీఐతో సెంట్రల్ కాంట్రాక్ట్ కలిగిఉంటారు. బీసీసీఐ మాత్రం ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తుంది. కాబట్టి, ఇదంతా కేంద్రంపై ఆధారపడి ఉంది. ఈ విషయంలో ఆటగాళ్లు నిస్సహాయులు. ఇప్పుడు ఆసియా కప్ కోసం జట్టు ప్రకటన జరిగింది. 'మీరు వెళ్లి ఆడండి' అని కేంద్రం చెబితే ఆడాల్సిందే. అలాకాకుండా 'వద్దు. మీరు ఆడేందుకు అనుమతి ఇవ్వం' అని చెబితే అందుకు తగినట్టుగానే బీసీసీఐ వ్యవహరించాలి. అందుకే, భారత ప్రభుత్వం నిర్ణయం మేరకే బీసీసీఐ ముందుకు వెళ్లాల్సి ఉంటుంది" అని గావస్కర్ స్పష్టంచేశాడు. ఆసియా కప్ కోసం ప్రకటించిన జట్టు చాలా బాగుంది. లోతైన బ్యాటింగ్ను చూస్తే కుడి - ఎడమ కాంబినేషన్‌తో వైవిధ్యంగా ఉంది. ఇక సమతూకంతో ఎంపిక చేసిన బౌలింగ్ యూనిట్ కూడా సూపర్. ఇక శుభమన్ గిల్‌కు వైస్ కెప్టెన్ ఇవ్వడం మంచి నిర్ణయం. మంచి ఫామ్‌లో ఉన్న క్రికెటర్ను వదులుకోలేం. ఇప్పుడు ఉప సారథిగా నియమించడం వెనక పెద్ద ప్రణాళికే ఉంది. భవిష్యత్తులో టీ20 సారథి గా ఎంపిక చేసే అవకాశం. లేకపోలేదు" అని గావస్కర్ వ్యాఖ్యానించాడు.



## ఆసియా కప్ హాకీ...పాక్ స్థానంలో బంగ్లా

న్యూఢిల్లీ: భారత్‌లో జరిగే ఆసియాకప్ హాకీ టోర్నమెంట్‌లో పాకిస్థాన్, ఒమన్ జట్ల స్థానాల్లో బంగ్లాదేశ్, కజకిస్థాన్ బరిలోకి దిగనున్నాయి. ఈనెల 29 నుంచి సెప్టెంబరు 7 వరకు బిహార్‌లోని రాజ్‌గిర్‌లో టోర్నీ జరగనుంది. పాక్ ఆటగాళ్లకు వీసాలు మంజూరు చేస్తామని చెప్పినా.. ఆ జట్టు భద్రతా కారణాల సాకుతో టోర్నీ నుంచి వైదొలగింది. దీంతో ఆ జట్టు బదులు బంగ్లాకు చోటు కల్పించినట్టు నిర్వా హకులు మంగళవారం ప్రకటించారు. అలాగే, ఒమన్ కూడా టోర్నీకి దూరమవడంతో కజకిస్థాన్‌కు ఆడే అవకాశం దక్కింది. మొత్తం 8 జట్లు పోటీపడే టోర్నీలో పూల్-ఎ నుంచి ఆతిథ్య భారత్, చైనా, జపాన్, కజకిస్థాన్.. పూల్-బి తరపున డిఫెండింగ్ చాంప్ కొరియా, మలేసియా, తైపీ, బంగ్లాదేశ్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి మ్యాచ్‌లో చైనాతో భారత్ తలపడనుంది.

# మరి అయ్యర్ పరిస్థితి!





ముంబై: ఏడాది తర్వాత శుభ్‌మన్ గిల్ భారత టీ20 జట్టులో చోటు దక్కించుకున్నాడు. వచ్చే నెల 9 నుంచి యూఏఈలో జరిగే ఆసియాకప్ టోర్నీ కోసం మంగళవారం సెలెక్టర్లు 15 మందితో కూడిన జట్టును ప్రకటించిన విషయం తెలిసింది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో భారత్ బరిలోకి దిగనుండగా.. అతడికి డిప్యూటీగానూ గిల్ వ్యవహరించనున్నాడు. గతంలో అక్షర్ ఈ బాధ్యతలు నిర్వర్తించాడు. స్టార్ పేసర్ బుమ్రా సైతం జట్టులోకి రావడంతో పేస్ బలం రెట్టింపు కానుంది. అయితే ఐపీఎల్‌తో పాటు ఏడాది కాలంగా ఈ ఫార్మాట్‌లో విశేషంగా రాణిస్తున్న శ్రేయాస్ అయ్యర్‌కు సెలెక్టర్లు మొండిచేయి చూపారు. ఐపీఎల్‌లో వరుసగా రెండుసార్లు సారథిగా తన జట్ల (కోల్‌కతా, పంజాబ్)ను ఫైనల్‌కు చేర్చడంతో పాటు బ్యాటింగ్‌లోనూ శ్రేయాస్ అయ్యర్ ఆకట్టుకున్నాడు. అయినా టీ20 జట్టులో శ్రేయాసకు చోటు దక్కక పోవడంతో సెలెక్టర్లపై ఫ్యాన్స్ గుర్రుగా ఉన్నారు. కనీసం స్టాండ్‌బై ఆటగాడిగానూ పనికిరాడా? అని విమర్శిస్తున్నారు. అయితే వీటికి సమాధానంగా అన్నట్టు అజిత్ అగార్కర్ స్పందించాడు. 'ఆసియాకప్‌నకు శ్రేయాస్ ఎంపిక కాకపోవడం దురదృష్టకరం. ఇందులో అతడి తప్పూ లేదు.. మా తప్పూ లేదు. ఎందుకంటే శ్రేయాస్‌ను ఎవరి స్థానంలో తీసుకోవాలో చెప్పండి? జట్టులో అత్యంత పోటీ వాతావరణం ఉంది. అందుకే తను మరికొంత కాలం వేచిచూడాల్సిందే' అని అగార్కర్ తేల్చాడు.


### జట్టులోకి పేసర్ బుమ్రా

బుమ్రా రాకతో..: ఆసియాకప్ తర్వాత విండీసతో టెస్టు సిరీస్ ఉండడంతో స్టార్ పేసర్ బుమ్రా ప్రాతినిధ్యంపై సందేహాలు నెలకొన్నాయి. ఎందుకంటే సెప్టెంబరు 28న ఫైనల్ జరుగనుండగా.. అక్టోబరు 2 నుంచే టెస్టు ఆరంభమవుతుంది. అయితే పెద్ద టోర్నీల్లో బుమ్రా ఆడితేనే బావుంటుందనే ఆలోచనతో సెలెక్టర్లు అతడిని ఎంపిక చేశారు. దీంతో టీ20 ప్రపంచకప్ తర్వాత బుమ్రా ఈ ఫార్మాట్‌లో ఆడబోతున్నాడు. ఏదిఏమైనా బుమ్రా రాకతో భారత బౌలింగ్ మరింత పటిష్టం కానుంది. అతడికి జతగా పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగనున్నారు. హర్షిత్ రాణా రిజర్వ్ పేసర్‌గా ఉండనున్నాడు. అంచనా వేసినట్టుగానే స్పిన్ త్రయం కుల్దీప్, అక్షర్, వరుణ్ చక్రవర్తిలకు చోటు దక్కింది. కోచ్ గంభీర్ ఆల్‌రౌండర్లకు ప్రాముఖ్యం ఇస్తుండడంతో వాషింగ్టన్ సుందర్‌ను కూడా తీసుకుంటారనే కథనాలు వెలువడ్డాయి. కానీ అతడిని స్టాండ్‌బైగానే పరిగణించారు.

### సూర్యకు చెక్ పెట్టేందుకేనా?

భారత టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను ఇప్పుడు టీ20 జట్టు వైస్‌కెప్టెన్‌గానూ ఎంపిక చేశారు. ఏడాది క్రితం కూడా అతను ఈ బాధ్యతలు నిర్వర్తించినా అప్పట్లో ఈ అంశం చర్చనీయాంశం కాలేదు. కానీ తాజా పరిణామాలు మాత్రం ప్రస్తుత కెప్టెన్ సూర్యకు మార్కు ఓ హెచ్చరికగానే పరిశీలకులు భావిస్తున్నారు. ఐపీఎల్‌లో సూర్య మెరుగ్గానే రాణించినా గతేడాది అంతర్జాతీయ స్థాయిలో మాత్రం 26.81 సగటుతో నిరాశపరిచాడు. ఇంగ్లండ్‌తో జరిగిన చివరి టీ20 సిరీస్‌లో సూర్య ఐదు మ్యాచ్‌ల్లో చేసింది 28 పరుగులే. ఇందులో రెండు డకౌట్లు కూడా ఉన్నాయి. కెప్టెన్‌గా సూర్య విజయాలశాతం ఎక్కువగానే ఉన్నా ఆసియా కప్‌లో బ్యాటర్‌గా ఖచ్చితంగా నిరూపించుకోవాల్సి ఉంది. లేనిపక్షంలో గిల్‌కు పగ్గాలు అప్పగించేందుకు సెలెక్టర్లు ఏమాత్రం సంకోచించరు. గిల్ ఇప్పటికే ఇంగ్లండ్ పర్యటనలో సారథిగా, బ్యాటర్‌గా శభాష్ అనిపించుకున్నాడు కూడా.

# సవాళ్లనే ఇష్టపడతా..



నోరా ఫతేహి కోలీవుడ్ ఎంట్రీపై క్లారిటీ వచ్చేసింది. 'కాంచన 4' నటిస్తున్నట్టు ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. "ఈ సినిమా ఆఫర్ వచ్చిన సమయంలో.. కోలీవుడ్‌కు పరిచయం కావడానికి ఇదే సరైన ప్రాజెక్టు అనుకున్నా. స్క్రిప్టు నచ్చింది. పైగా 'కాంచన' ఫ్రాంచైజీకి ప్రేక్షకుల్లో గొప్ప ఆదరణ ఉంది. 'మడ్‌గావ్ ఎక్స్‌ప్రెస్' తర్వాత అలాంటి జానర్ మూవీ చేయాలనుకున్నప్పుడు 'కాంచన 4' దక్కింది. కొత్త భాషలో నటించడం సవాలే కానీ, వాటినే ఇష్టపడతా. హిందీ, తెలుగు, మలయాళంలాగే తమిళం నేర్చుకునే ప్రయత్నం చేస్తున్నా. దాని కోసం కొన్ని గంటలు అధికంగా కష్టపడుతున్నా. భాష నేర్పించడంలో చిత్ర బృందం సాయం చేస్తోంది" అని నోరా తెలిపింది. "ఒక్కో చిత్ర పరిశ్రమది ఒక్కో స్టయిల్. తమవైన కథలను చెప్పేందుకు కోలీవుడ్ ఆసక్తి చూపిస్తుంటుంది. భారీ తరహా కథలను తెరకెక్కించేందుకు బాలీవుడ్ మొగ్గు చూపుతుంటుంది. ఈ రెండు ఇండస్ట్రీల నుంచి నేను కొత్త విషయాలు నేర్చుకున్నా" అని పేర్కొంది. రాఘవ లారెన్స్ స్వీయ దర్శకత్వంలో హీరోగా నటిస్తున్న చిత్రమే 'కాంచన 4'. ఈ సినిమాలో మరో హీరోయిన్ పూజా హెగ్డే బధిర యువతిగా నటిస్తున్నట్టు సమాచారం.

# ఎంట్రీకి మోక్షజ్ఞ రెడీ..



నందమూరి ఫ్యాన్సే కాదు, సినిమా అభిమానులు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా మోక్షజ్ఞ లుక్ ఒకటి సోషల్ మీడియాలో వైరలైన విషయం తెలిసిందే. దీనిపై నటుడు నారా రోహిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇండస్ట్రీకి వచ్చేందుకు నందమూరి వారసుడు ఆసక్తిగా ఉన్నాడన్నారు. "ఇటీవల మోక్షజ్ఞతో మాట్లాడినప్పుడు స్క్రిప్ట్ కోసం చూస్తున్నట్టు చెప్పాడు. ఈ ఏడాది చివర్లో, లేదంటే వచ్చే ఏడాది ప్రారంభంలో అతని ఎంట్రీ ఉండే అవకాశం ఉంది. ఇండస్ట్రీకి రావడం కోసం అతడు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. సినిమాల కోసమే లుక్ మార్చుకున్నాడు. గతంలో లుక్‌కంటే ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. ఫీల్ గుడ్ లవ్ స్టోరీ కోసం వెతుకుతున్నట్టు ఈ మధ్య కలిసినప్పుడు చెప్పాడు. అలాంటి కథ ఉంటే ఈ ఏడాదిలోనే ఎంట్రీ ఉండే అవకాశం ఉంది" అని రోహిత్ తెలిపారు. బాలకృష్ణతో తన మల్టీ స్టారర్‌పై రోహిత్ స్పందించారు. గతంలో స్క్రిప్ట్ రెడీ చేసినట్లు చెప్పారు. "కథ రెడీ చేశారు. మా ఇద్దరికీ లుక్ టెస్ట్ కూడా జరిగింది. కథ నచ్చింది కానీ, ఆ సమయంలో ఆయనకు వరుస సినిమాలు, ఎలక్షన్స్ ఉండడంతో పట్టాలెక్కలేదు. బాలయ్య నటించిన మరో సినిమాలోనూ నేను అతిథి పాత్రలో చేయాల్సిఉంది. కానీ, అది కూడా కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. ఆ సినిమా స్థానంలోనే ఆయన 'లెజెండ్' చేశారు. భవిష్యత్తులో బాలయ్యతో కలిసి నటించే అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆ రోజు కోసమే ఎదురుచూస్తున్నా" అని నారా రోహిత్ చెప్పారు.

## గ్యాంగ్‌స్టర్ కథతో
# చిరు ప్రాజెక్టు



మెగాస్టార్ చిరంజీవి వేగంగా సినిమాలు పూర్తి చేస్తున్నాడు. ప్రస్తుతం చేతిలోవున్న పలు సినిమాలు రిలీజ్ దగ్గరకు వస్తుంటే.. తరువాతి ప్రాజెక్టులనూ చిరు లైన్‌లో పెడుతున్నట్టే కనిపిస్తోంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో ఓ ప్రాజెక్ట్, వాల్తేరు వీరయ్య దర్శకుడు బాబీతో మరో ప్రాజెక్టు లైన్‌లో ఉంది. ఈసారి మాత్రం చిరు కోసం బాబీ ప్లాన్‌మార్చాడన్న టాక్ వినిపిస్తోంది. వాల్తేరు వీరయ్య తరహాలో ఎంటర్టైనర్ కాకుండా, చిరు ఏజ్‌కి తగ్గట్టుగా ప్రాపర్ యాక్షన్ అండ్ ఎలివేషన్స్‌తో కూడిన గ్యాంగ్‌స్టర్ సినిమా చేయనున్నాడని తెలుస్తోంది. ఆల్రెడీ డాకు మహారాజ్‌తో మంచి మార్కులు అందుకున్నాడు.సో తనఅభిమాన హీరో కోసం అంతకుమించే బాబీ ప్లాన్ చేస్తాడని అంటున్నారు. ఈ క్రేజీ కాంబోపై మరిన్ని డీటెయిల్స్ రావాల్సి ఉంది.

# మాస్‌జాతర..
# సెప్టెంబరు 12కే



టాలీవుడ్ మాస్ హీరో రవితేజ, శ్రీలీల కాంబోలో దర్శకుడు బాను భోగవరపు తెరకెక్కించిన యాక్షన్ చిత్రమే 'మాస్‌జాతర'. మొదటి నుంచి మంచి బజ్‌ని సొంతం చేసుకున్న సినిమా ఎప్పుడో మేలోనే విడుదల కావాల్సి ఉంది. కానీ కాలేదు. అక్కడనుంచి ఆగస్ట్ 27కి వాయిదా వేశారు. కానీ ఇప్పుడు అందుకు వారమేగ్యాప్ ఉంది కాబట్టి ఇప్పుడు విడుదల కాదని అందరికీ తెలిసిందే. ఇక కొత్త డేట్ ఏంటి? ఎప్పుడు? అనేది ఇపుడు తెలుస్తుంది. దీని ప్రకారం సెప్టెంబర్ 12గా మాస్ జాతర డేట్ లాక్ అయినట్టుగా టాక్ మొదలైంది. దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి భీమ్స్ సంగీతం అందిస్తుండగా, సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ నిర్మించారు.

# ఖైదీ-2 డౌటే.. ఎందుకంటే?



కోలీవుడ్ టాలెంటెడ్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ నుంచి లేటెస్ట్‌గా వచ్చిన చిత్రమే "కూలీ". స్క్రిప్ట్‌పరంగా ఆడియెన్స్‌ని డిజప్పాయింట్ చేసిన సినిమా.. టాక్‌తో భారీ వసూళ్లే రాబట్టింది. ఈ సినిమా తర్వాత లోకేష్‌నుంచి ఖైదీ-2 ఖాయమనుకుంటే.. దీని ప్లేస్ లో రజినీకాంత్, కమల్ హాసన్‌ల భారీ మల్టీస్టారర్ ప్లాన్ చేస్తున్నట్టు టాక్ వైరల్‌గా మారింది. దీంతో ఖైదీ-2 మళ్లీ వాయిదా పడిందని తెలిసింది. కానీ ఇందుకు మరో కారణం ఉందని తెలుస్తుంది. ఖైదీ-2కి భారీ హైప్ ఉంది. మరి ఆ హైప్‌ని లోకేష్ క్యాష్ చేసుకోవాలి అనుకున్నాడు. కూలీ సినిమాకి 50 కోట్ల పారితోషికం అందుకున్నట్టు తానే చెప్పాడు. మరి అంతకుమించి హైప్ ఉన్న ఖైదీ-2 చేయాలంటే 75 కోట్ల మొత్తం అడిగాడట. అక్కడ హీరోకి కూడా అంత లేకపోవడం ఆశ్చర్యకరం. అందుకే ఈ సినిమా వెనక్కి వెళ్లినట్టు కొత్త పుకారు మొదలైంది. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉంది అనేది తెలియాల్సి ఉంది.

# ఆ రోల్స్ చేయాలంటే గట్స్ కావాలి



సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్ పట్టించుకోవడం మానేసినట్టు అనుపమ పరమేశ్వరన్ తెలిపారు.ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్ పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా చేశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్టుకు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి" అన్నారు. "టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఓకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికరమైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయాను' అని తెలిపారు.

# ప్రభాస్ లుక్ లీక్‌పై గుస్సా..

హను రాఘవపూడి, ప్రభాస్ కాంబోలో తెరకెక్కుతోన్న సినిమాకు 'ఫౌజీ' టైటిల్ ప్రచారంలో ఉంది. తాజాగా ఈ సినిమానుంచి ప్రభాస్ లుక్ లీకైందట. అందులో ఈ హీరో వింటేజ్ లుక్ కనిపించడంతో అది క్షణాల్లో వైరలైంది. నెటిజన్లు దాన్ని తెగ షేర్ చేశారు. తాజాగా దీనిపై నిర్మాణ సంస్థ స్పందించింది. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. "సినిమా కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారని తెలుసు. చిత్రీకరణ సమయంలో సెట్స్‌నుంచి ఓ ఫొటో బయటకు వచ్చిన విషయం మా దృష్టికి వచ్చింది. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని ఇచ్చేందుకు మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఇలాంటి లీక్‌లు మా టీమ్ నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ఈ సినిమా ఫొటోలు షేర్ చేస్తే వారి ఖాతాలను తొలగించడమే కాకుండా సైబర్ నేరంగా పరిగణిస్తాం. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని నిర్మాణ సంస్థ హెచ్చరించింది. 'ఫౌజీ'.. ఓ పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ప్రభాస్‌కు జోడీగా సోషల్మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. 1940వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీ రానుంది. వాస్తవ సంఘటనలకు కొంత ఫిక్షన్ జోడించి హను రాఘవపూడి కథను సిద్ధం చేశారు.